CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 46 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ ఆదివారం 28 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 46 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD SUN 28 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ‘పుష్ప 2‘ తొక్కిసలాట కేసులో

# ఛార్జ్‌షీట్ దాఖలు

### ఏ11గా అల్లు అర్జున్, ఏ1గా థియేటర్ యాజమాన్యం

- ‘పుష్ప 2‘ తొక్కిసలాట కేసు... అల్లు అర్జున్‌తో సహా 23 మందిపై ఛార్జ్‌షీట్
- మొత్తం 23 మందిని నిందితులుగా చేర్చిన పోలీసులు
- థియేటర్ నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణమని నిర్ధారణ




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ‘పుష్ప 2‘ సినిమా ప్రదర్శన సందర్భంగా జరిగిన తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ ఘటనకు సంబంధించి హీరో అల్లు అర్జున్‌తో సహా మొత్తం 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని పోలీసులు తమ నివేదికలో నిర్ధారించారు. ఛార్జ్‌షీట్‌లో సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1గా, హీరో అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చారు. వీరితో పాటు ముగ్గురు మేనేజర్లు, ఎనిమిది మంది బౌన్సర్ల పేర్లను కూడా నిందితుల జాబితాలో పొందుపరిచారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను కూడా ఛార్జ్‌షీట్‌లో చేర్చారు.

గతేడాది డిసెంబర్ 3న ‘పుష్ప 2‘ ప్రీమియర్ షో సందర్భంగా ఈ తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రదర్శన చూడటానికి వెళ్లిన రేవతి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసుకు సంబంధించి గతంలో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ప్రమాదం జరిగి ఏడాది కావొస్తున్నా శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా మెరుగుపడలేదు. అతను ఇప్పటికీ నడవలేని, మాట్లాడలేని స్థితిలోనే ఉన్నాడని తండ్రి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, శ్రీతేజ్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గతంలో అల్లు అర్జున్, అల్లు అరవింద్ రూ. 75 లక్షలు అందించారు. అల్లు అర్జున్, అల్లు అరవింద్... బాధితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు వారి బ్యాంకు ఖాతాలో రూ. 2 కోట్లు డిపాజిట్ చేసినట్లు నిర్మాత దిల్ రాజు తెలిపారు.

## ఖర్గే సొంత రాష్ట్రం కర్ణాటకలో పంచాయితీ చూసుకోవాలి

- అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో చూసుకోవాలన్న మెదక్ ఎంపీ
- 150 పథకాల్లో రెండు మూడింటికి మాత్రమే గాంధీ పేరు పెట్టారన్న రఘునందన్
- గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదన్న ఎంపీ



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముందుగా సొంత రాష్ట్రం కర్ణాటకలో పంచాయితీని చక్కదిద్దుకోవాలని, అక్కడ ఎన్నికలు వస్తే పరిస్థితి

వివరాలు 2లో..

## “నేను ఏం తప్పు చేసానని నా మీద ఇంత కోపం”.. ఒక్కమాటలో తేల్చేసిన శివాజీ




**హైదరాబాద్ పెన్ పవర్:** నటుడు శివాజీ .. మహిళా కమీషన్ విచారణ అనంతరం కీలక విషయాలు వెల్లడించారు. డిసెంబర్ 27, 2025న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఎదుట శివాజీ విచారణకు హాజరయ్యి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. అయితే, శివాజీ వాఖ్యల వల్ల భాధపడ్డవారి తరుపున కమిషన్ ప్రశ్నలు వేసి, ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసుకుంది. ఈ క్రమంలో మహిళా కమిషన్ విచారణ అనంతరం, నటుడు శివాజీ తనపై జరుగుతున్న విమర్శలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలను తప్పుగా

వివరాలు 2లో..

## కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి

- కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారన్న కేటీఆర్
- 72 ఏళ్ల వయస్సున్న నాయకుడిని పట్టుకుని శాపనార్థాలు పెట్టడం దారుణమని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డికి ఒక్క భాష మాత్రమే వచ్చని, నాకు మూడు భాషలు వచ్చాయన్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:** పార్టీ అధినేత కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బయటకు వస్తే కొంతమంది ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. రెండుసార్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసిన, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన 72 ఏళ్ల నాయకుడిని వ్యక్తిగతంగా దూషించడం బాధాకరమని అన్నారు. ఒకసారి కాలు విరిగినందుకు సంతోషిస్తారు... మరోసారి, మరణించాలని శాపనార్థాలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ఒక భాష మాత్రమే వచ్చని, తనకు మూడు భాషలు వచ్చని, తాను తలుచుకుంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడగలనని అన్నారు. అయితే, తన తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ముఖ్యమంత్రి పదవికి ఉన్న గౌరవం కారణంగా తాను విమర్శించదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని అన్నారు.

మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల

వివరాలు 2లో..

## ప్రభుత్వం మారినా ఇంకా సర్వేలే జరుగుతున్నాయి

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కవిత విమర్శలు
- అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలన్న కవిత
- సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా డిండి ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా సర్వేలే జరుగుతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నాగర్ కర్నూలు జిల్లాలో ‘జనం బాట‘ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని ఆరోపించారు. మెడికల్ కళాశాల కోసం 40 ఎకరాల భూమిని దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఆమె అన్నారు. దుందుభి నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటీపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి ఫలాలు

వివరాలు 2లో..



## రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...

### రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా

**పెన్ పవర్ డెస్క్:** రవాణా టెక్నాలజీలో చైనా మరోసారి ప్రపం చాన్ని నివ్వెరపరిచింది. అత్యంత వేగవం తమైన మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లెవ్) రైళ్ల ప్రయోగాల్లో సరికొత్త ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. కేవలం రెండు సెకన్ల వ్యవధి లోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని ఒక రికార్డు సృష్టించగా, మరో ప్రయోగంలో గంటకు

వివరాలు 2లో..

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి... 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?



- నూతన సంవత్సరం, పండుగ సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్న
- డ్రగ్స్ నిర్మూలనకు అకుల్ సబర్వాల్ వంటి అధికారి అవసరమన్న బండి సంజయ్
- 2017 కేసు నాటి ఆధారాలను సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:** డ్రగ్స్ కేసుల నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ కేసుపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ‘ఎక్స్‘ వేదికగా ఆయన డ్రగ్స్ కేసులపై స్పందించారు. 2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా

వివరాలు 2లో..

## ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

- ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని వ్యాఖ్య




**పెన్ పవర్ డెస్క్:** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆరోపించారు.

వివరాలు 2లో..

## జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?

- జగన్, కేసీఆర్ ఒకరింటికి మరొకరు వెళ్లి విందు భోజనాలు తిన్నారన్న జగ్గారెడ్డి
- ఇరు రాష్ట్రాల సమస్యలపై ఏనాడైనా చర్చలు జరిపారా అని ప్రశ్న
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై జగన్ ఎందుకు మాట్లాడటం లేదన్న జగ్గారెడ్డి



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కళాశాలలు, పరీక్షలు ఉన్నా... ఉన్నత విద్యాభ్యసనం ఎక్కడ..!

తెలంగాణలో ఉన్నత విద్యా వ్యవస్థ మౌనంగా క్షీణిస్తోంది. బయటకు కళాశాలలు నడుస్తున్నట్టే కనిపిస్తున్నా, లోపల విద్య అనే ఆత్మ నెమ్మదిగా నశిస్తోంది. తరగతులు ఉన్నా బోధన లేదు, అరకొర అధ్యాపకులు ఉన్నా మార్గనిర్దేశం లేదు, విద్యార్థులు ఉన్నా నిజమైన అభ్యసనం కనిపించడం లేదు. 'పుస్తకాలు' ఉండాల్సిన చేతుల్లో 'సెల్‌ఫోన్లు' కనిపిస్తున్నా, కళాశాలలకు వెళ్లకపోయినా తల్లిదండ్రుల నుంచి వ్యవస్థ వరకు ఎవరికీ పట్టడం లేదు. తరగతులు జరగకపోయినా వ్యవస్థ స్పందించకపోవడం ఈ మౌన నిర్లక్ష్యాన్ని మరింత పెంచుతోంది. ఫలితంగా విద్యాసంవత్సరం మొత్తం సమర్థవంతమైన అభ్యసనం లేకుండానే విద్యార్థులు పరీక్షలకు నామమాత్రంగా హాజరవుతున్నారు. సరైన ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో చూచిరాతలు, మాస్ కాపీయింగ్, ఇతర అక్రమ మార్గాల వైపు తోసుకుపోతున్నారు. తరగతులు, అధ్యాపకులు, ప్రయోగశాలలు,జ్ఞానం, క్రమశిక్షణ, మేధో వికాసం వంటి మూల స్తంభాలు కూలిపోతూ ఉన్నత విద్య కేవలం 'పట్టా పొందే యాంత్రిక ప్రక్రియ'గా మారుతోంది. విద్య అనే ఆయుధం ఇవ్వాల్సిన వ్యవస్థ, ఖాళీ చేతులతోనే విద్యార్థులను పోటీ ప్రపంచంలోకి తోసేస్తోంది. ఈ దిగజారుదల ఒక్క కళాశాలకో విభాగానికో పరిమితం కాకుండా, ఇంజనీరింగ్ నుంచి డిగ్రీ, నర్సింగ్ నుంచి లా వరకు మొత్తం వ్యవస్థనే నిర్వీర్యం చేస్తోంది. ఎవ్వరూ ప్రత్యక్షంగా బాధ్యత వహించని ఈ వ్యవస్థే పరోక్షంగా భ్రష్టుపడుతున్న తతంగం. ఇది విద్యా సమస్య మాత్రమే కాదు, ఒక తరం భవిష్యత్తును ప్రశ్నార్థకంగా నిలబెట్టే ప్రమాదకర సంకేతం. ఇంజనీరింగ్ నుంచి డిగ్రీ, పీజీ, నర్సింగ్, ఫార్మసీ, వృత్తివిద్య, లా కళాశాలల వరకు రాష్ట్రంలో విద్యా దుస్థితి విస్తరించింది. అనేక ప్రైవేట్ కళాశాలలు ఖ+జ, ూ×జుజు, ్రాజ×, దీజ×, ×చీజ వంటి నియంత్రణ సంస్థల నిబంధనలను తూతూ మంత్రంగా పాటిస్తూ, పూర్తి స్థాయి అధ్యాపకుల నియామకాన్ని తప్పించుకుంటున్నాయి. విద్యార్థులు తరగతులకు రాకపోవడమే మంచిదన్న మౌన అంగీకారంతో, ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కళాశాలల నిర్వహణ సాగుతోంది. తరగతులు లేకున్నా కళాశాలలు నడుస్తున్నాయి. అధ్యాపకులు లేకున్నా గుర్తింపులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ, విశ్వవిద్యాలయాల పర్యవేక్షణ లోపమే దీనికి ప్రధాన కారణం. అనుమతుల విషయంలో చూపే చురుకుదనం, క్షేత్రస్థాయి తనిఖీల్లో మాత్రం కనిపించడం లేదు. విద్యాసంవత్సరం మొత్తం తరగతులు జరుగుతున్నాయా, అధ్యాపకులు హాజరవుతున్నారా, విద్యార్థులు తరగతులకు వస్తున్నారా అన్న ప్రాథమిక అంశాలపైనా పర్యవేక్షణ లేదు.

క్షేత్రస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. విద్యా సంవత్సరం మొత్తం పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరగతులకు హాజరు కావడం లేదు. థియరీ పాఠాలు, ప్రయోగశాల అనుభవం లేకుండానే విద్యా సంవత్సరాలు గడుస్తున్నాయి. ఫలితంగా జ్ఞానం, వ్యక్తిత్వం, నైపుణ్యాలు అభివృద్ధి చెందడం లేదు. దిశానిర్దేశం లేని చదువు పరీక్షలను చూచిరాతల వైపు నడిపిస్తూ, సెమిస్టర్, వార్షిక పరీక్షలకు తరగతుల్లో నేర్చుకున్న పరిజ్ఞానం లేకుండానే నామమాత్రంగా హాజరవుతున్నారు. ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో చూచిరాతలు, మాస్ కాపీయింగ్, అక్రమ మార్గాలు సాధారణమవుతున్నాయి. ఇది విద్యార్థుల తప్పు మాత్రమే కాదు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, కొందరు అధ్యాపకులు కూడా ఈ అక్రమాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రోత్సహించడం ఆందోళన కలిగించే విషయం. "పట్టా వస్తే చాలు" అంటున్న తల్లిదండ్రులు, సమాజం మౌన ధోరణి ఈ దిగజారుదలకి బలం ఇస్తోంది. ఫలితంగా నైపుణ్యాలు, పరిశోధనా పరిజ్ఞానం లేని పట్టభద్రులు తయారవుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. తరగతులకు వెళ్లకుండానే నేరుగా పరీక్షలకు హాజరయ్యే వారి సంఖ్య పెరగడంతో, జ్ఞానాన్ని పరీక్షించాల్సిన పరీక్షలే 'జవాబులు చూసి రాయగలిగితే చాలు' అనే స్థాయికి దిగజారాయి. ఇందులో ఏమి కోల్పోతున్నామో విద్యార్థులు, కళాశాలలు, సమాజం మొత్తం గ్రహించలేని స్థితి నెలకొంది. నేటి రోజుల్లో విద్యార్థులు పుస్తకాలతో అనుబంధాన్ని కోల్పోయి, చదవాల్సిన చేతుల్లో గంటల తరబడి సెల్‌ఫోన్‌లే కనిపిస్తున్నాయి. విద్యకు ద్వారంగా మారాల్సిన సాంకేతికత, నేడు విద్యార్థులను విపరీత ధోరణుల వైపు నడిపించే సాధనంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. అవసరం లేని కంటెంట్‌లో విలువైన సమయాన్ని వృథా చేయడం వల్ల చదువుపై ఆసక్తి తగ్గి, రెగ్యులర్‌గా కళాశాలలకు వెళ్లి తరగతులు వినాలన్న ఉత్సాహం క్రమంగా క్షీణిస్తోంది. ఫలితంగా ప్రత్యక్ష అభ్యసనం, అధ్యాపకుల మార్గనిర్దేశం ద్వారా పొందాల్సిన జ్ఞానం విద్యార్థుల జీవితాల నుంచి దూరమవుతోంది. ఈ నిర్లక్ష్యం కొందరిని మత్తు పదార్థాలు, డ్రగ్స్ వైపు నెట్టేస్తూ, చదువుకే కాదు జీవితానికే దారి తప్పే ప్రమాదాన్ని పెంచుతోంది. ఇది వ్యక్తిగత సమస్య కాదు, రాబోయే తరానికి సంబంధించిన సామాజిక సంక్షోభం. విద్యార్థులనే నిందించడం సరికాదు. ((తల్లిదండ్రులు, కళాశాలలు, ప్రభుత్వం, సమాజం కలిసి సెల్‌ఫోన్ వినియోగంపై నియంత్రణతో పాటు ప్రత్యక్ష విద్యకు ప్రాధాన్యం, క్రమశిక్షణతో కూడిన అకడమిక్ వాతావరణాన్ని తక్షణమే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.) స్కాలర్‌షిప్ ద్వారా ఫీజు రీయంబర్స్మెంట్‌ను ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆలస్యం చేయడం మరో కీలక సమస్య. దీని వల్ల నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. అదే సమయంలో, ఈ ఆలస్యాలను సాకుగా చూపుతూ కళాశాలలు బోధన నాణ్యతను తగ్గించడం మరింత ఆందోళనకరం. ప్రభుత్వ నిర్లక్ష్యం, కళాశాలల బాధ్యతాహీనత మధ్య విద్యార్థుల భవిష్యత్తే నలిగిపోతోంది. కనీసం 75 శాతం హాజరు లేకుండా వార్షిక పరీక్షలకు మినహాయింపులు ఇవ్వకుండా, నిబంధనలను పరీక్ష ఫీజు, స్కాలర్‌షిప్‌ల కింద మెస్ ఛార్జీలు, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదలతో అనుసంధానం చేయాలి. అదే సమయంలో ప్రభుత్వం విద్యార్థి సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని ఆర్థిక ప్రోత్సాహకాలను నిర్దిష్ట కాలపరిమితిలో విడుదల చేయాల్సిన బాధ్యతను వహించాలి. లేకపోతే ఫీజు భారం నేరుగా తల్లిదండ్రులపై పడుతూ, నిరుపేద కుటుంబాలను కఠిన నిర్ణయాలకు నెట్టే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ కోణాన్ని విద్యా విధానాల్లో విస్మరించకూడదు.

# డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి... 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?

- మొదటి పేజి తరువాయి

ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు. నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్‌ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు.ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్‌మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ఖర్గే సొంత రాష్ట్రం కర్ణాటకలో పంచాయితీ చూసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

ఏమవుతుందో చూసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.150 పథకాల్లో కాంగ్రెస్ హయాంలో మహాత్మా గాంధీ పేరు పెట్టింది రెండు, మూడు పథకాలకు మాత్రమేనని రఘునందన్ రావు అన్నారు. దేశంలో నకిలీ గాంధీల మాటలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేయడంపై ఆయన స్పందించారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు.మహాత్మా గాంధీపై సోనియా గాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశపెట్టిన పథకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. రాహుల్ గాంధీ తన తండ్రి ప్రవేశపెట్టిన ఈవీఎంలను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్లు, బీజేపీ గెలిస్తే ఈవీఎంలు పనిచేయనట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

రాహుల్ గాంధీకి తన తండ్రి అంటే ఏమాత్రం గౌరవం, విశ్వాసం లేదని ఆరోపించారు.

కాంగ్రెస్ ఎన్నో ముక్కలైందని, ఇప్పుడు దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూపాయి కూడా అందడం లేదని మండిపడ్డారు.కేటీఆర్, హరీశ్ రావులతో ఏమీ కావడం లేదని కేసీఆర్ బయటకు వచ్చారని, కానీ ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాల్లో ఏమాత్రం ఉండదని రఘునందన్ రావు అన్నారు. ఇంట్లో పంచాయితీతో బీఆర్ఎస్ ఉనికి ప్రమాదంలో పడిందని, అందుకే కేసీఆర్‌ను బయటకు తీసుకువచ్చారని అన్నారు.

# "నేను ఏం తప్పు చేసానని నా మీద ఇంత కోపం".. ఒక్కమాటలో తేల్చేసిన శివాజీ

- మొదటి పేజి తరువాయి

అర్థం చేసుకున్నారని, మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. "నేను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదు. సంస్కృతి గురించి చెప్పాలన్న ఉద్దేశం మాత్రమే ఉంది. కానీ నా మాటలు వక్రీకరించబడ్డాయి" అని శివాజీ తెలిపారు. తన వ్యాఖ్యల వల్ల ఎవరికైనా బాధ కలిగితే క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని అన్నారు. అలాగే, "నేను ఏం తప్పు చేసానని నా మీద ఇంత కోపం చూపిస్తున్నారు" అంటూ తన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పినందుకు ఇంత పెద్ద వివాదం చేయడం బాధాకరమని అన్నారు.

అయితే, భారతీయ మహిళల సంప్రదాయం, సంస్కృతి ప్రపంచానికి దేశాన్ని గుర్తింపజేస్తుందని తన ఉద్దేశం అని తెలిపాడు. ఎందుకంటే, "180 దేశాలు నిలబెట్టిడ సారి కట్టుకున్న వారిని చూసి 'ఇది భారత దేశం' అని ప్రపంచం గుర్తిస్తుంది" అని శివాజీ వ్యాఖ్యానించాడు. అయితే, ఈ ఉద్దేశ్యంతో పలికిన నా మాటలు వ్యక్తిగత ఎంపికలను తప్పుగా తాకినట్లుగా అనిపించాయని అంగీకరించాడు. అదే వివాదానికి కారణమైందని చెప్పాడు. అయినా నేను ఏం తప్పు చేసానని నా మీద ఇంత కోపం చూపిస్తున్నారు? మీ అమ్మ నాన్న మీ ఇంట్లో మీకు జాగ్రత్తలు చెప్పరా.. ఎవరి బట్టలు ఎలా వేసుకుంటే నా కేంటి? ఎవరి బట్టలు వారి ఇష్టం. ఇంతకు ముందు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయలేదా? వారి మీద ఇలానే మాట్లాడారా..? అని కూడా ప్రశ్నించారు శివాజీ. ఇదే సమయంలో తనపై బ్యాక్ గ్రౌండ్‌ఎలో జరుగుతున్న మరికొన్ని కీలక విషయాలు పంచుకున్నారు శివాజీ. తనపై కావాలనే సినీ ఇండస్ట్రీలో ఓ వర్గం కుట్ర పన్నుతుందని, నా వాఖ్యల తర్వాత నన్ను ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ సైతం పెట్టుకుని చర్చిస్తున్నట్లుగా చెప్పుకొచ్చారు. కానీ, తాను ఎవరికీ భయపడనని, ఇక్కడ కాకపోతే మరోచోటుకి వెళ్లి వ్యవసాయం చేసుకొని బతుకుతానని అన్నారు."సినిమాలే తన జీవితం కాదని, విలువలు, ఆత్మగౌరవం తనకు ముఖ్యమని" శివాజీ స్పష్టంగా వెల్లడించారు. మొత్తానికి తాను అన్నమాటల్లో తప్పుడు ఉద్దేశ్యం లేదని, మహిళా కమిషన్ ముందు హాజరై వచ్చిన తర్వాత శివాజీ మాట్లాడిన మాటలు బట్టి అర్థం అవుతుంది.

# రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...

- మొదటి పేజి తరువాయి

800 కిలోమీటర్ల వేగాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఈ విజయాలతో హై-స్పీడ్ రవాణా రంగంలో చైనా తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది.చైనా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (చీఖఘ) పరిశోధకులు ఈ అద్భుత విజయాన్ని సాధించారు. సుమారు ఒక టన్ను బరువున్న సూపర్ కండక్టింగ్ ఎలక్ట్రిక్ మాగ్లెవ్ టెస్ట్ వాహనాన్ని 400 మీటర్ల పొడవైన ట్రాక్‌పై పరీక్షించారు. ఈ ప్రయోగంలో వాహనం కేవలం రెండు సెకన్లలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకొని, అంతే సురక్షితంగా ఆగింది. అతివేగవంతమైన ఎలక్ట్రోమాగ్నెటిక్ ప్రొపల్షన్, సస్పెన్షన్ గైడెన్స్, హై-ఫీల్డ్ సూపర్ కండక్టింగ్ మాగ్నెట్స్ వంటి కీలక సాంకేతిక సవాళ్లను అధిగమించినట్లు చైనా అధికారిక మీడియా సంస్థ సీసీటీవీ తన కథనంలో పేర్కొంది.ఇదిలా ఉండగా, వుహాన్‌లోని ఈస్ట్ లేక్ లేబొరేటరీ కూడా మరో ప్రపంచ రికార్డును ప్రకటించింది. గత నవంబర్ 24న నిర్వహించిన ఈ పరీక్ష వివరాలను తాజాగా వెల్లడించింది. ఈ ప్రయోగంలో 1,110 కిలోల బరువున్న హై-స్పీడ్ రైల్ మోడల్‌ను 5.3 సెకన్లలో గంటకు 800 కిలోమీటర్ల వేగానికి చేర్చినట్లు తెలిపింది. భవిష్యత్ హై-స్పీడ్ రవాణా వ్యవస్థలకు భద్రతా ప్రమాణాలను నిర్ధారించడంలో ఈ ప్రయోగం పునాదిగా నిలుస్తుందని ల్యాబ్ ఒక ప్రకటనలో తెలిపింది.

**జపాన్ రికార్డు బద్దలు**

చైనా ఈ కొత్త రికార్డులతో.... 2015లో జపాన్ నెలకొల్పిన రికార్డును అధిగమించినట్లయింది. అప్పట్లో జపాన్‌కు చెందిన ఎల్0 సిరీస్ మాగ్లెవ్ రైలు సిబ్బందితో కలిసి గంటకు 603 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తాజా ప్రయోగాలు సిబ్బంది లేకుండా జరిపినప్పటికీ, వేగం విషయంలో జపాన్‌ను చైనా అధిగమించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (జూూ×జ) తమ 'టి-ఫ్లైట్' ట్రైన్‌ను వాక్యూమ్ ట్యూబ్‌లో గంటకు 623 కిలోమీటర్ల వేగంతో పరీక్షించడం గమనార్హం.

**భవిష్యత్ లక్ష్యాలు**

ఈ ప్రయోగాలు కేవలం రైళ్ల వేగానికి మాత్రమే పరిమితం కాదని నిపుణులు భావిస్తున్నారు. వాక్యూమ్-పైప్‌లైన్ రవాణా (హైపర్‌లూప్) వ్యవస్థల అభివృద్ధికి, అలాగే ఏరోస్పేస్ రంగంలో ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించే అవకాశాలను చైనా అన్వేషిస్తోంది. జూూ×జ చేపట్టిన టి-ఫ్లైట్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం ఉన్న 2 కిలోమీటర్ల ట్రాక్‌ను 60 కిలోమీటర్లకు పెంచి, గంటకు 1,000 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

అయితే, ఈ రికార్డులకు సంబంధించిన ప్రకటనలు చైనా ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థల ద్వారా వెలువడ్డాయని, స్వతంత్ర సంస్థల నుంచి ఇంకా ధృవీకరణ రావాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# ప్రభుత్వం మారినా ఇంకా సర్వేలే జరుగుతున్నాయి

- మొదటి పేజి తరువాయి

అందరికీ సమానంగా అందాలని ఆమె అభిప్రాయపడ్డారు. తాను సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టును పరుగులు పెట్టించారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు. కాగా, కవిత తన పర్యటనలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కేసీఆర్ మీడియా ముందుకు రాగానే కొన్ని జంతువులు మొరుగుతున్నాయి

- మొదటి పేజి తరువాయి

సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓటమి పాలైన వారికి, పార్టీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార పార్టీకి ఓటు వేస్తే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఓటర్లు భావిస్తారని, కానీ తెలంగాణలో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధించారని ఆయన కొనియాడారు.

# ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

- మొదటి పేజి తరువాయి

దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

# జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?

ఏపీ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కేసీఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నారని, జగన్ హైదరాబాద్‌లో కేసీఆర్ ఇంటికి వచ్చి కోడికూర తిన్నారని అన్నారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి ఇలా దిగజారి వ్యవహరించరని చెప్పారు. ఇరు రాష్ట్రాల సమస్యలపై గతంలో జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా? అని ప్రశ్నించారు. వారిని మీడియా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. రెండు రాష్ట్రాలు బాగుండాలనేదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఉన్నతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నీటి ప్రాజెక్టులు, కేటాయింపుల వంటి అంశాలపై సీఎంలు ప్రత్యక్షంగా కూర్చుని చర్చించాలన్నారు."విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. ప్రజల భాగస్వామ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయ్యింది. 1970లో ఇందిరాగాంధీ పార్లమెంటులో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. రూ.14,000 కోట్లు వ్యయం చేసి స్థాపించిన ఫ్యాక్టరీ వల్ల విశాఖపట్నం అభివృద్ధి చెందింది. వేలు, లక్షల కుటుంబాలు ఉక్కుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆనాటి ఉద్యమం కారణంగా ఎంతోమంది నాయకులుగా ఎదిగారు. వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా అవతరించారు" అని జగ్గారెడ్డి చెప్పారు."యూపీఏ ప్రభుత్వంలో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుతూ వచ్చారు. ఇప్పుడు మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నట్లు కనిపిస్తుంది. రెండు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కు కట్టపెట్టేలా కుట్రలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జగన్ ఎందుకు మాట్లాడటం లేదు?" అని ప్రశ్నించారు.

# జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం, లారీ ఢీకొని భార్యాభర్తలు మృతి

- మెట్‌పల్లి-కోరుట్ల జాతీయ రహదారిలో లారీ, కారు పరస్పరం ఢీ
- నిజామాబాద్ జిల్లాకు చెందిన భార్యాభర్తలు మృతి
- తీవ్రంగా గాయపడిన కుమార్తె ఆసుపత్రికి తరలింపు




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మెట్‌పల్లి-కోరుట్ల జాతీయ రహదారిపై పెద్దగుండు ప్రాంతంలో లారీ, కారు ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు దుర్మరణం చెందారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్ తన భార్య లావణ్య, కుమార్తె కీర్తితో కలిసి కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం తిరిగి వెళుతుండగా వీరి కారు, లారీ పరస్పరం ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన కీర్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**సంగారెడ్డిలో ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు**

సంగారెడ్డి జిల్లాలో ఆగి ఉన్న టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో 22 మంది ప్రయాణికులు గాయపడ్డారు. మెదక్ నుంచి పటాన్‌చెరుకు ఆర్టీసీ బస్సు వెళుతుండగా కంది వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
ఆదివారం | 28 డిసెంబర్ 2025 | పేజీలు 8



# మరో రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తేనే.. పాలమూరు-రంగారెడ్డి సాకారం

## ఎత్తిపోతల పథకం తాజా అంచనా వ్యయం రూ.56 వేల కోట్లు

## ఇప్పటి వరకు వెచ్చించింది రూ.32,067 కోట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరివ్వాలంటే ప్రభుత్వం భారీగానే ఖర్చు చేయాల్సి ఉంది. సుమారు మరో రూ.25 వేల కోట్లు వెచ్చించాలి. పనులు పూర్తయ్యేలోగా ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశం ఉంది. పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు ఓ కొలిక్కి వచ్చినా ప్రధాన పనుల్లో కూడా ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ప్రధాన కాలువలు పూర్తవడంతోపాటు డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ పనులు జరగాల్సి ఉంది. తాజా అంచనా ప్రకారం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల అంచనా వ్యయం రూ.56 వేల కోట్లు కాగా, ఈ నెల మొదటి వారానికి రూ.32,067 కోట్లు ఖర్చుచేశారు. ఇందులో 2023 వరకు చేసిన వ్యయం రూ.26,472 కోట్లు కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో రూ.5,595 కోట్లు చెల్లించింది. మిగిలిన పనులను పూర్తి చేయడానికి మరో రూ.25వేల కోట్లు అవసరమని అంచనా వేసిన నీటిపారుదల శాఖ, ఒప్పందం ప్రకారం పెరిగిన ధరలను నిర్మాణ సంస్థలకు చెల్లించాల్సి ఉన్నందున పూర్తయ్యేలోగా వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంది.

లక్ష్యం 12.3 లక్షల ఎకరాల ఆయకట్టు

-4 లో

# ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:** గత భారాస ప్రభుత్వం ప్రజల్ని తాకట్టుపెట్టి రూ.8 లక్షల కోట్లు అప్పు చేసి వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేస్తే.. నేటి ఇందిరమ్మ ప్రభుత్వం వనరుల్ని ప్రతి ఒక్కరికీ పంచుతూ, ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో మన వనరులను మనమే వాడుకోవచ్చని విన్నవిస్తే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కోనాయిగూడెంలో రూ.2.25 కోట్లతో టీజీఎస్పీడీసీఎల్ నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఖమ్మం గ్రామీణ మండలం కామంచికల్లులో నిర్మించనున్న నూతన విద్యుత్తు ఉపకేంద్ర నిర్మాణానికి అక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి లోవోల్టేజీ సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సబ్‌స్టేషన్ మంజూరు చేయించామన్నారు. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. వ్యవసాయం కోసం రూ.12,500 కోట్లతో 29 లక్షల పంపుసెట్లను రైతులకు అందించామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.8,600 కోట్లు చెల్లించామన్నారు. రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని గత ప్రభుత్వం మాటతప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఇన్ని పథకాలు అమలు చేస్తున్నందునే సర్పంచి ఎన్నికల్లో 65-70 శాతం కాంగ్రెస్ మద్దతుదారుల్ని ప్రజలు గెలిపించారన్నారు.

-4 లో

# పాఠ్యాంశంగా తెలంగాణ విమోచన పోరాట చరిత్ర

## త్వరలోనే తీసుకొస్తాం... కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం సాగిన పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సి ఉందని, త్వరలోనే దాన్ని పాఠ్యాంశంగా తీసుకొస్తామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. 'వందేమాతరం' 150 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అరుదైన చిత్రాలతోపాటు 'ఏక్ భారత్..శ్రేష్ఠ భారత్' సంకల్పాన్ని తెలియజేసేలా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్(సీబీసీ) ఆధ్వర్యంలో.. వివేకవర్ధిని ఎడ్యుకేషనల్ సొసైటీ(వీవీఈఎస్)కి చెందిన వివేకవర్ధిని కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శనను శనివారం కేంద్రమంత్రి ప్రారంభించారు. అనంతరం సీబీసీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్, వీవీఈఎస్ ప్రతినిధులతో కలిసి చిత్రాలను తిలకించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, వందేమాతరం నినాదం భారతీయుల దేశభక్తికి, ఆత్మగౌరవానికి ప్రతిరూపమని తెలిపారు. సూర్యచంద్రులు ఉన్నంతకాలం వందేమాతర గేయం ప్రతి భారతీయుడి గుండెలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కొన్ని శక్తులు ఆ గేయాన్ని ఒక మతానికి చెందినదిగా భావిస్తూ..వ్యతిరేకిస్తుండటం దుర్మార్గమన్నారు. అనంతరం నగరంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ నెల 31వతేదీ వరకు ప్రదర్శన ఉంటుందని శృతి పాటిల్ తెలిపారు. వీవీఈఎస్ సంయుక్త కార్యదర్శి నాగేశ్ వి.రావు, వీవీ కళాశాల ప్రిన్సిపల్ విద్యాధర్, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్ మ్యాచ్‌కి సింగరేణి నిధుల వాడకంపై విచారణ చేయిస్తాం

## మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం సింగరేణి నిధుల వినియోగంపై భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ చేయిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తప్పు చేసిన వారిని జైల్లో పెడతామన్నారు. హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సంస్థ డైరెక్టర్ గౌతమ్‌కు శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, టీబీజీకేఎస్ నేతలతో కలిపి హరీశ్‌రావు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. "సింగరేణి నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారు. మెస్సి పర్యటన కోసం రూ.110 కోట్లను ఎందుకు వాడారు? సంస్థను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోంది. డిపెండెంట్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదు. కార్మికులపై సీఎం కక్షగట్టారు. తక్షణమే మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి... కార్మికుల పిల్లలకు ఉద్యోగాలివ్వాలి. లేదంటే వారితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రిపోర్టింగ్, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా 26 వేల అక్రిడిటేషన్ కార్డులు అందించాం.

అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇళ్లు ఇస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి... అక్రిడిటేషన్ కార్డులను తగ్గించడం దుర్మార్గం" అని హరీశ్‌రావు విమర్శించారు.

# ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరవ్వాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజ్యాంగ నిబంధనలు పాటించి రేపటి నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవ్వాలని అడ్వకేట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో కేసీఆర్ అవసరం లేదని.. మేమేం సరిపోతామని కేటీఆర్ మాట్లాడుతున్నారని.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంతో తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ లీగల్ నోటీసులు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ హాజరై ప్రభుత్వానికి సూచనలు చేయాలని సూచించారు. అదే విధంగా రైతుల సమస్యలపై కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. కేసీఆర్ రైతుల సమస్యలపై మాట్లాకుండా ఉండటం అంటే రైతుల గొంతు నొక్కయడమన్నారు.

# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

**దాతల సహకారంతో 1710 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం**


**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే! జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీ చ పార్వతి**



**వేములవాడ:పెన్ పవర్:** ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1710 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ భీమేశ్వర రాజన్న ఆలయాలవద్ద పేదలకు,అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా చోటీ లక్ష్మణమూర్తి శర్మ శ్రీదేవి దంపతులు,చోటి సాంబశివ శర్మ వైష్ణవి దంపతులు,కూతురు పుట్టినరోజు సందర్భంగా అమెరికా వాస్తవ్యులు నరహరి ప్రమోద్ నాగహరీష దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు,పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రతాప నటరాజు,పొలాస రాజేందర్,గొండ ప్రసాద్,సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం




**కరీంనగర్:పెన్ పవర్:** ఈకార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, హుజూరాబాద్ ఇంచార్జి ఓడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యే లు కోడూరీ సత్యనారాయణ,ఆరేపల్లి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల నరేందర్ రెడ్డి, ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్,రింకు,ఇతర ముఖ్య నేతలు..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ లకు అభినందనలు ప్రభుత్వం,పార్టీ మీకు అండగా ఉంది.కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రతినిధులుగా మీకు బాధ్యతలు ఉంటాయి గ్రామానికి సంబంధించిన అన్ని విషయాల్లో ప్రజలు మిమ్మల్ని చూస్తారు.ప్రభుత్వ పథకాలు రావడంలో, ఇతర కష్టాల సమయంలో మీరు అండగా ఉండాలి.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ సహకార సంఘాల,ఎన్నికల్లో శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఉండాలిఎన్నికలు జరగకుండా ఆగిపోయిన నిధులు వస్తాయి..ముఖ్యమంత్రి గ్రామాలకు నిధులు ఇస్తామని చెప్పారు. శాసన సభ్యుల నిధులు ఇస్తారు.వేసవికాలంలో గ్రామాలకు తాగునీటి కి ఇబ్బందులు లేకుండా సమీక్ష చేసుకొని సమస్య పరిష్కారం చేసుకోవాలి.గ్రామాల్లో శానిటేషన్, స్ట్రీట్ లైట్స్, ప్లాంటేషన్, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు విద్యకు ప్రాధాన్యత కల్పిస్తుంది.స్కూల్ లో విద్యార్థులు, టీచర్లు వస్తున్నారా అని చూసుకోవాలిమీ గ్రామాలకు ప్రైవేట్ పాఠశాల బస్సులు రాకుండా చూసుకొని ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూడాలి. మంచి అనుభవమున్న టీచర్లు, మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం ది.మన జిల్లాకు సంబంధించిన కాళేశ్వరం కూలిపోతే ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందని పక్కదారి పట్టిస్తున్నారు.మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నారు. పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు..పేరు తీసేసి జీ రామ్ జీ అని పేరు పెడుతున్నారు.నెహ్రూ, ఇందిరా గాంధీ ల పేర్లు వారి చరిష్మా చెరిపేయాలని చూస్తున్నారు.వాళ్ళు వేసిన ప్రాజెక్టులు, కేంద్ర సంస్థలు, గరిభి హటావో లాంటి పథకాలు ఈ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాయి.జాతిపిత మహతా గాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాడితే ఆయనను చంపిన గాడ్సే ను ఆరాధిస్తున్నారు.నేడు ఉపాధి హామీ కార్యక్రమాల దగ్గర గాంధీ చౌరస్తా ల వద్ద గాంధీల ఫొటోలు పెట్టుకొని నేడు ప్రతి గ్రామంలో నిరసన తెలపాలి.జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పని చేద్దాం.మీకు అండగా ఉంటాం..మీ వెంట ఉంటాం కాంగ్రెస్ కుటుంబం ఉంది మరింత శ్రమించండి.ఓడిపోయిన వాళ్ళతో సమావేశం ఏర్పాటు చేస్తాం వారికి కూడా పార్టీ పరంగా అండగా ఉంటాం.గెలిచిన సర్పంచ్ లకు ముఖ్యమంత్రి, పీసీసీ పక్షాన అభినందనలు శుభాకాంక్షలు.

## వనపర్తి సాహితీ కళా వేదిక డాక్టర్ లివింగ్ స్టన్ కు నివాళి

**వనపర్తి, డిసెంబర్ 27 పెన్ పవర్:** వనపర్తి పట్టణం గాంధీ చౌక్ కు చెందిన డాక్టర్ లివింగ్ స్టన్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ గా వనపర్తి జిల్లా ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం

**కోదాడ, డిసెంబర్ 27పెన్ పవర్:** నూతనకల్ మండల కేంద్రంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలలో నట్టల నిర్మూలన కార్యక్రమాన్ని %ూూజూ% చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకం దారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను ఉపయోగించుకొని, నట్టల నివారణ మందును జీవాలకు అందించడం ద్వారా జీవాలు ఆరోగ్యంగా పెరుగుతాయని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో 1145 జీవాలకు నట్టల మందులు తాగించారు. మండల పశువైద్యాధికారి డా.యం. రవికుమార్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర పాల్గొన్నారు.

## విషాదం.. హిందీ పండిట్ మృతి

**సూర్యాపేట, డిసెంబర్ 27పెన్ పవర్:** రాయపర్తి మండలం కొత్తూరు జడ్పీ పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న మల్లెపాక రాము (37) అనారోగ్యంతో శనివారం తుంగతుర్తిలో కన్నుమూశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన రాము కొంతకాలంగా కొత్తూరు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. వరంగల్-కాశిబుగ్గలో నివాసం ఉంటున్న ఆయన అకాల మరణంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌనం పాటించి నివాళులర్పించారు. రాముకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## వేధింపులు వారి డ్రెస్సింగ్ వల్ల కాదు ..మగవాడి క్రూరత్వం వల్ల

**హైదరాబాద్ డిసెంబర్ 27పెన్ పవర్:**
గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన హీరో శివాజీ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. హీరోయిన్ల డ్రెస్సింగ్ సెన్స్‌పై శివాజీ చేసిన కామెంట్స్‌పై ఇప్పటికే ఆయన క్షమాపణలు చెప్పినా, ఈ వివాదం మాత్రం ఇంకా చల్లారలేదు. తాజాగా జనసేన నేత, నటుడు నాగబాబు ఈ అంశంపై ఘాటుగా స్పందిస్తూ శివాజీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. వీడియో ద్వారా స్పందించిన నాగబాబు, మహిళలు మోడ్రన్ డ్రెస్ ధరించడం వారి వ్యక్తిగత హక్కు అని స్పష్టం చేశారు. "నేను జనసేన కార్యకర్తగా , ఎమ్మెల్సీగా, నటుడిగా కూడా కాదుడ ఒక సాధారణ మనిషిగా మాట్లాడుతున్నా. ఆడపిల్లలు ఎలా ఉండాలి, ఏ డ్రెస్ వేసుకోవాలి అని చెప్పే హక్కు ఎవరికీ లేదు. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని ఆయన అన్నారు. సమాజం ఇప్పటికీ పురుషాధిక్య ఆలోచనలతోనే నడుస్తోందని వ్యాఖ్యానించారు.ఆడపిల్లలపై జరిగే వేధింపులు వారి డ్రెస్సింగ్ వల్ల కాదని, అది మగవాడి క్రూరత్వం, పశుబలమే కారణమని నాగబాబు స్పష్టంగా చెప్పారు. "ఆడపిల్ల ఏ డ్రెస్ వేసుకున్నా అది వారి ఇష్టం. తప్పు అక్కడ కాదు. చెడ్డ ఆలోచనలున్న మనుషుల దగ్గరే సమస్య ఉంది. మహిళలకు సరైన రక్షణ కల్పించలేని ప్రభుత్వ వైఫల్యమే ఇది" అని మండిపడ్డారు. ఇలాంటి విషయాల్లో మహిళల నుంచే కొందరు మద్దతు ఇవ్వడం తనకు బాధ కలిగిస్తోందని నాగబాబు చెప్పారు. "ప్రపంచం ఫ్యాషన్‌లో ముందుకు వెళ్తోంది. మనం ాూ× యుగంలోకి వచ్చాం. ఇంకా ఆడపిల్లలు ఇలా ఉండాలనే పాత ఆలోచనలను ఖండించాలి. ఆడదాన్ని అవమానించిన ఎవరూ బాగుపడలేదు" అని హెచ్చరించారు.మహిళలకు గౌరవం ఇవ్వాలి, భద్రత కల్పించాలి అనే విషయాలపై మాట్లాడాలి తప్ప డ్రెస్సింగ్ సెన్స్‌పై వ్యాఖ్యలు చేయడం సరికాదని నాగబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై తన గొంతు ఎత్తకుండా ఉంటే తానే తప్పు చేసినవాడినని భావిస్తానని తెలిపారు. మిగతా వారు కూడా దీని గురించి మాట్లాడాలని నాగబాబు అన్నారు. అయితే తాను శివాజీని టార్గెట్ చేసి మాట్లాడడం లేదు. ఒకవేళ మీరు అలా అనుకుంటే నేను ఏం చేయలేను. నా సపోర్ట్ ఎప్పుడు ఆడపిల్లలకి ఉంటుందని నాగబాబు స్పష్టం చేశారు

# బిసి రిజర్వేషన్స్ 42 శతం పెంచిన తర్వాతే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలి

**హైదరాబాద్ డిసెంబర్ 27:పెన్ పవర్:** రిజర్వేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినప్పటికీ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు 50 శాతానికి పైగా సర్పంచులు, వార్డు మెంబర్లు గెలిచి తమ సత్తా చాటారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు.కామా రెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చినట్లయితే ఇంకా 10 శాతం సీట్లు గెలుచుకునే వారని అన్నారు. శాతం రిజర్వేషన్ ప్రకటించకుండా హడావుడిగా సర్పంచ్ ఎన్నిక నిర్వహించి ఇందులో కేవలం పదిహేడు శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించారని దీంతో ప్రజలు తిరగబడి బీసీలకు అత్యధికంగా పట్టం కట్టాలి అన్నారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ జరిపిన బంద్ వల్ల ప్రజల్లో చైతన్యం పెరిగిందని దాంతోటే ఎన్ని ఎన్నికల్లో సర్పంచులు గెలిచారన్నారు. అగ్రకులాల వారు వివిధ పార్టీల వారు బిసి సర్పంచ్ లను బెదిరిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని ఖబర్దార్ బీసీ వ్యతిరేకుల్లారా ఖబర్దార్ అని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బిసి సర్పంచ్ లకు బిసి సంక్షేమ సంఘం అండగా ఉంటుందన్నారు. 40 సంవత్సరాల క్రితం ఒక్క బీసీ సర్పంచి లేరని ఈరోజు 50 శాతం మంది బీసీలు గెలిచారంటే అది బీసీల్లో వచ్చిన చైతన్యానికి నిదర్శనం అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని కృష్ణయ్య హెచ్చరించారు. జడ్పిటిసి, ఎంపిటిసి 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. కోర్టులో వీటికి సంబంధించి కోర్టులో కేసు బలంగా ఉందని బీసీల వైపే న్యాయం గెలుస్తుంది అన్నారు. జీవో నెంబర్ 9 రాజ్యాంగబద్ధంగా ఉందన్నారు అసెంబ్లీ లో చట్టం చేశారని జనాభా లెక్కలు చేసి బీసీల జనాభాను 50% గా చేశారన్నారు సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కోర్టులో వైఖరి కూడా మార్చుకుంటున్నాయని అన్నారు. కోర్టు తీర్పు వ్యతిరికంగా వస్తే రాష్ట్రం అగ్గి కుండంగా మారుతుందని కృష్ణయ్య హెచ్చరించారు. వచ్చే నెల జూన్ నుండి దేశ వ్యాప్తంగా బీసీల జనగణన జరగబోతున్నట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. దేశాన్ని బీసీలకు అప్పగించిన ఘనత మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాని దబ్బారు. మోడీ హయాంలోనే చట్టసభల్లో రిజర్వేషన్లు వస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కోర్ట్ తీర్పు వచ్చేవరకు జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్ళకూడదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత నెల నిర్వహించిన

బీసీ రిజర్వేషన్ల విషయంలో గత నెల నిర్వహించిన రాష్ట్ర బంద్ పీసుఫుల్ గా జరిగిందని, భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్ విషయంలో బంధువులు నిర్వహించే నిర్వహిస్తే అవి చాలా సీరియస్ గా ఉంటాయని కృష్ణయ్య హెచ్చరించారు. ప్రతి చోట..ప్రతి విషయంలో కూడా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీసీల వైఖరి విషయంలో తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు. రిజర్వేషన్ విషయంలో కోర్టులో మంచి అడ్వకేట్లను నిర్మించి వాదించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. సర్పంచులకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని 6500 నుంచి 20వేల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు బీసీలకు ఎక్కడ అన్యాయం జరగబోదని కోర్టులు ఎందుకు కొట్టివేస్తాయని కృష్ణయ్య ప్రశ్నించారు.

## మరో రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తేనే.. పాలమూరు-రంగారెడ్డి సాకారం

- 3 పేజి తరువాయి

శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 60 రోజుల్లో 90 టీఎంసీల నీటిని ఎత్తిపోసి ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. 2015 జూన్‌లో రూ.35,200 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. పంపుహౌస్‌లు, రిజర్వాయర్లు, ప్రధాన కాలువ పనులను 18 ప్యాకేజీలుగా విభజించి గుత్తేదారులకు అప్పగించింది. పనులు, రిజర్వాయర్లలో ముంపు ప్రాంతం కోసం 40వేల ఎకరాల భూమిని సేకరించడంతో పాటు 4,111 కుటుంబాలకు పునరావాసం చేపట్టింది.

2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే నాటికి ఈ ప్రాజెక్టుపై అయిన వ్యయం రూ.26,472 కోట్లు. ప్రధాన పనుల్లో కొన్ని ఓ దశకు రాగా, 2023 సెప్టెంబరులో అప్పటి భారాస ప్రభుత్వం ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం కూడా చేసింది. కానీ దిగువన పనులు పెండింగ్‌లో ఉండటంతో పథకం కార్యరూపం దాల్చలేదు.

శ్రీశైలం నుంచి నార్లాపూర్ రిజర్వాయర్‌కు నీటిని మళ్లించడానికి అప్రోచ్ ఛానల్‌తోపాటు పంపుహౌస్‌ల నిర్మాణం, రిజర్వాయర్ల నిర్మాణం ఓ కొలిక్కి వచ్చినా నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని మళ్లించే కాలువ పని ఇంకా పూర్తి కాలేదు. ఇది ప్రధాన అడ్డంకిగా ఉంది. ఇప్పటికే అనేకసార్లు గడువు పొడిగించారు. డిసెంబరు ఆఖరు నాటికి పూర్తి చేస్తామని చెప్పినా, ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది.

నార్లాపూర్ పంపుహౌస్‌లో తొమ్మిది పంపులు, మోటార్లు అమర్చాల్సి ఉండగా, నాలుగు సిద్ధమై ట్రయల్‌రన్ కూడా జరిగింది. మిగిలిన మూడు పంపుహౌస్‌లలో ఒక దాంట్లో ఐదు, మరో దాంట్లో మూడు పంపులు అమర్చారు. నాలుగో పంపుహౌస్‌లో రెండు అమర్చడం దాదాపు పూర్తయింది.

నార్లాపూర్-ఏదుల మధ్య కాలువ పని పూర్తయితే శ్రీశైలం నుంచి నీటిని మళ్లించడానికి అవకాశం ఉంటుందని, తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి.

అన్ని పంపుహౌస్‌లలో పూర్తిస్థాయిలో మోటార్లు, పంపులు అమర్చడానికి మరో రెండేళ్లు పట్టే అవకాశం ఉందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొన్నాయి. పంపులు, మోటార్లు ఆర్డర్ ఇవ్వడం, తయారై రావడం, అమర్చడానికి సమయం పడుతుందని చెబుతున్నాయి.

అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా డిస్ట్రిబ్యూటరీల పనుల కోసం పిలిచిన టెండర్లను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలిన పనులను అంచనా వేసి నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేసేలా గుత్తేదారులపై ఒత్తిడి తేవడం, ఇప్పటికే నాలుగైదుసార్లు గడువు పొడిగించినా పనులు చేయనివారిపై చర్యలు తీసుకోవడం, అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడం చేస్తేనే అనుకున్న ప్రకారం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రయోజనాలు రైతులకు అందుతాయని ఇంజినీరింగ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ప్రజావసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- 3 పేజి తరువాయి

**అన్ని హామీలు నెరవేరుస్తాం: మంత్రి పొంగులేటి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, ఎన్ని ఇబ్బందులొచ్చినా అన్ని హామీలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా భావిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు.ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

**సంగారెడ్డి, డిసెంబర్ 27 పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శనివారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చైర్మన్ గా సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలి



**నారాయణఖేడ్, డిసెంబర్ 27 పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లాలో, ప్రభుత్వ జి.ఓ. ఎం.ఎస్. నెంబర్ 9 ప్రకారం, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, బీసీ ఫెడరేషన్ కులాల సమస్యలపై సలహాలు, సూచనల కోసం నాలుగు నాన్-అఫీషియల్ సభ్యులను గుర్తించి, మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలని, తద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సామాజిక వర్గానికి అందేలా చూడాలని, సామాజిక వర్గం ప్రధాన సమస్యలను ప్రభుత్వానికి తెలియపరిచి న్యాయం చేయాలని బీసీ కార్యవర్గ సభ ఎమ్మెల్యేను కోరింది. అలాగే, రెండు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరాలని విజ్ఞప్తి చేసింది.

## పవన్ కళ్యాణ్ పై జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు

**జహీరాబాద్, డిసెంబర్ 27 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రిపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

## బీసీ సంక్షేమ కమిటీ ఏర్పాటు, ఫెడరేషన్ చైర్మన్ల నియామకం:

**పటాన్‌చెరు, డిసెంబర్ 27 పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ చైర్మన్‌గా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, అలాగే బీసీ ఫెడరేషన్ కులాల సమస్యలపై సలహాలు, సూచనల కోసం నాలుగు నాన్-అఫీషియల్ సభ్యులను గుర్తించి, మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు, బీసీ జేఏసీ నాయకులు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ జీఓ ఎంఎస్ నంబర్ 9 ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేయాలని, సామాజిక వర్గానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. అంతేకాకుండా, తెలంగాణ ప్రభుత్వం మార్చి 12, 2024న రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదించిన 11 ఫెడరేషన్లకు, 2 కార్పొరేషన్లకు వెంటనే చైర్మన్లను నియమించాలని కూడా ప్రభుత్వానికి కోరాలని విజ్ఞప్తి చేశారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

**సంగారెడ్డి, డిసెంబర్ 27 పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు శనివారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చైర్మన్ గా సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలి



**నారాయణఖేడ్, డిసెంబర్ 27 పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లాలో, ప్రభుత్వ జి.ఓ. ఎం.ఎస్. నెంబర్ 9 ప్రకారం, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, బీసీ ఫెడరేషన్ కులాల సమస్యలపై సలహాలు, సూచనల కోసం నాలుగు నాన్-అఫీషియల్ సభ్యులను గుర్తించి, మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలని, తద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సామాజిక వర్గానికి అందేలా చూడాలని, సామాజిక వర్గం ప్రధాన సమస్యలను ప్రభుత్వానికి తెలియపరిచి న్యాయం చేయాలని బీసీ కార్యవర్గ సభ ఎమ్మెల్యేను కోరింది. అలాగే, రెండు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరాలని విజ్ఞప్తి చేసింది.

## పవన్ కళ్యాణ్ పై జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు

**జహీరాబాద్, డిసెంబర్ 27 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రిపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

# బీసీ సంక్షేమ కమిటీ ఏర్పాటు, ఫెడరేషన్ చైర్మన్ల నియామకం:

**పటాన్‌చెరు, డిసెంబర్ 27 పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ చైర్మన్‌గా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, అలాగే బీసీ ఫెడరేషన్ కులాల సమస్యలపై సలహాలు, సూచనల కోసం నాలుగు నాన్-అఫీషియల్ సభ్యులను గుర్తించి, మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు, బీసీ జేఏసీ నాయకులు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ జీఓ ఎంఎస్ నంబర్ 9 ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేయాలని, సామాజిక వర్గానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. అంతేకాకుండా, తెలంగాణ ప్రభుత్వం మార్చి 12, 2024న రాష్ట్ర క్యాబినెట్‌లో ఆమోదించిన 11 ఫెడరేషన్లకు, 2 కార్పొరేషన్లకు వెంటనే చైర్మన్లను నియమించాలని కూడా ప్రభుత్వానికి కోరాలని విజ్ఞప్తి చేశారు.

## చెరువులో పడిన ఆటో.. వ్యక్తి మృతి

**ఆందోల్, డిసెంబర్ 27 పెన్ పవర్:** మెదక్ జిల్లా ఆందోలు మండలంలోని అన్నాసాగర్ చెరువులో ఆటో అదుపుతప్పి పడిపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందారు. జోగిపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండలం జంబికుంట గ్రామానికి చెందిన మహేష్, విజయరావు ఆటోలో శనివారం జోగిపేట వైపునకు వెళ్తున్నారు. ఆటో అన్నాసాగర్ చెరువు కట్టపై ఉన్న జాతీయ రహదారిపైకి రాగానే కోతులు అడ్డుగా వచ్చాయి. వాటిని తప్పించే ప్రయత్నంలో ఆటో అదుపుతప్పి చెరువులో పడిపోయింది. ఈ ఘటనలో విజయరావు (55) అక్కడికక్కడే మృతిచెందాడు.

# ప్రజాప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు



**నారాయణపేట, డిసెంబర్ 27 పెన్ పవర్::** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా, శనివారం కొత్తకోట మున్సిపాలిటీలో 35 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

# శారద అదృశ్యం.. భర్త ఫిర్యాదుతో పోలీసుల విచారణ

**మక్తల్, డిసెంబర్ 27పెన్ పవర్:** నారాయణపేట జిల్లా నర్వ మండలం ఉందెకోడ్ గ్రామానికి చెందిన శారద ఈ నెల 4వ తేదీ నుండి కనిపించకుండా పోయింది. ఆమె భర్త చెన్నప్ప బంధువుల ఇళ్లతో పాటు పలుచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో, చెన్నప్ప నర్వ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేయగా, పోలీసులు వివరాలు అడిగి తెలుసుకుని ఫిర్యాదు అందుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభమైంది.

# గురువును సంతృప్తికే పాలమూరు ప్రాజెక్టును పక్కకు పెట్టిన సీఎం

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 27 పెన్ పవర్:** నాగర్ కర్నూల్ జిల్లాలో జాగృతి జనం బాటలో కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని వట్టెం రిజర్వాయర్, పంప్ హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత 10 ఏళ్లలో 10 సర్వేలు నిర్వహించి, 10 కోట్లు కన్సల్టెన్సీకి చెల్లించారని విమర్శించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి, తన గురువును సంతృప్తి పరచడానికి పాలమూరు ప్రాజెక్టును పక్కన పెట్టి జిల్లా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

# రహస్య జీవోల సంగతేంటీ

**హైదరాబాద్, డిసెంబర్ 27, పెన్ పవర్:** తెలంగాణలో ప్రభుత్వ ఉత్తర్వుల గోప్యతపై హైకోర్టు మరోసారి సీరియస్ అయ్యింది. అన్ని జీవోలు, సర్క్యులర్లు, నోటిఫికేషన్లను అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలకు తెలియాల్సిన నిర్ణయాలను దాచిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వాలు మారుతున్నా జీవోలను పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా దాచిపెట్టే సంప్రదాయం మాత్రం మారడం లేదు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మొదలైన ఈ బ్లాంక్ నంబర్ల సంస్కృతి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనూ కొనసాగుతుండటం పారదర్శకతపై పెద్ద ప్రశ్నగా మిగిలింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవోల గోప్యత గరిష్ట స్థాయికి చేరిందని చెప్పవచ్చు. ముఖ్యంగా భూ కేటాయింపులు, నిధుల మళ్లింపు, వివాదాస్పద నిర్ణయాలకు సంబంధించిన వేలాది జీవోలను ఆన్‌లైన్ లో అందుబాటులో ఉంచకుండా 'కాన్ఫిడెన్షియల్' కేటగిరీలో దాచేశారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇది చీకటి పాలన అని, తాము అధికారంలోకి వస్తే ప్రతి జీవోను ప్రజల ముందు ఉంచుతామని హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరీ ఆశాజనకంగా ఏమీ లేదని గణాంకాలు చెబుతున్నాయి.తాజా గణాంకాల ప్రకారం, గత 13 నెలల్లో విడుదలైన 19,000 పైచిలుకు జీవోలలో కేవలం 17-18 శాతం మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అంటే దాదాపు 82 శాతం జీవోలు ఇంకా రహస్య ఫోల్డర్లలోనే మగ్గుతున్నాయి. గత ప్రభుత్వంలో 50-60 శాతం దాచిపెట్టేవారని అనుకుంటే, ప్రస్తుత గణాంకాలు అంతకంటే ఎక్కువగా ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. బదిలీలు, ఆర్థిక వ్యయం వంటి అంశాలను ప్రజల కంట పడకుండా ఉంచేందుకు రహస్య జీవోల అస్త్రాన్ని ప్రభుత్వాలు వాడుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 ప్రకారం, ప్రభుత్వాలు తమ నిర్ణయాలను స్వచ్ఛందంగా బహిర్గతం చేయాలి. కానీ తెలంగాణలో మాత్రం జీవో కాపీ కావాలంటే కోర్టులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక ప్రజా ధనం, ప్రజా ప్రయోజనం ముడిపడి ఉంటాయి. అటువంటప్పుడు ఆ నిర్ణయాలను దాచాల్సిన అవసరం ఏమిటి అనే ప్రశ్న సామాన్యుడిలో ఉదయిస్తోంది. పారదర్శకత అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోతుందా అని పౌర సమాజం నిలదీస్తోందిహైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనైనా ప్రస్తుత ప్రభుత్వం తన తీరు మార్చుకుంటుందా అనేది వేచి చూడాలి. గత ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతూ అధికారంలోకి వచ్చిన వారు, అవే తప్పులను కొనసాగించడం అంటే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడమే అవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. మరి ప్రభుత్వం అన్నింటినీ పబ్లిక్ కు అందుబాటులో ఉంచుతుందా?

# ఎకనామిక్ కారిడార్ రెడీ... ఏప్రిల్లో ప్రారంభానికి ముహూర్తం

**హైదరాబాద్, డిసెంబర్ 27, పెన్ పవర్:** హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంతో కలిపే హైదరాబాద్-ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు తుది దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఈ రహదారి అందుబాటులోకి రానుంది. దీనివల్ల ప్రస్తుతం పట్టే 18 గంటల ప్రయాణ సమయం కేవలం 11 గంటలకు తగ్గుతుంది. తెలంగాణలో 100 కిలోమీటర్ల మేర సాగే ఈ రహదారి.. సంగారెడ్డి నుండి బోధన్ మీదుగా మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుంది. పారిశ్రామిక నగరమైన ఇండోర్‌ను ఐటీ హబ్ హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించడం ద్వారా వాణిజ్య రంగానికి పెద్ద పీట వేయనున్నారు. నర్మదా నదిపై వంతెనలు, సొరంగాల నిర్మాణం పూర్తి కావస్తుండటంతో.. త్వరలోనే ఈ వేగవంతమైన ప్రయాణ సౌకర్యం ప్రజలకు అందుబాటులోకి రానుంది.హైదరాబాద్ నగరాన్ని మధ్య భారతదేశంలోని పారిశ్రామిక కేంద్రమైన ఇండోర్‌తో అనుసంధానించే హైదరాబాద్-ఇండోర్ ఆర్థిక కారిడార్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది మొదటి భాగంలో.. అంటే ఏప్రిల్ నాటికి ఈ రహదారి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి ఇండోర్ వెళ్లడానికి పట్టే సమయం 18 గంటల నుంచి కేవలం 11 గంటలకు తగ్గుతుంది. అంటే దాదాపు 7 గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ 695 కిలోమీటర్ల పొడవైన రహదారి మహారాష్ట్రలోని నాందేడ్, అకోలా వంటి నగరాల మీదుగా సాగుతుంది. తెలంగాణలో ఈ రహదారి సుమారు 100 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మన రాష్ట్రంలో బోధన్, ఎల్లారెడ్డి మీదుగా సంగారెడ్డికి చేరుకుని.. అక్కడి నుంచి జాతీయ రహదారి 65 ద్వారా హైదరాబాద్‌కు అనుసంధానమవుతుంది.హైదరాబాద్ నగరం ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. ఈ కొత్త ఆర్థిక కారిడార్ రాకతో నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇండోర్ నగరం ఉత్తర భారతదేశానికి ప్రధాన రవాణా కేంద్రంగా ఉంది. ఈ రహదారి ద్వారా హైదరాబాద్‌కు ఇండోర్‌తో నేరుగా సంబంధం ఏర్పడటం వల్ల వస్తువుల రవాణా సులభతరం అవుతుంది. ముఖ్యంగా ఫార్మా ఉత్పత్తులు, ఐటీ పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ సమయంలో ఉత్తరాది రాష్ట్రాలకు చేరవేయవచ్చు. దీనివల్ల హైదరాబాద్ పరిసరాల్లో మరిన్ని గిడ్డంగులు (గోడౌన్లు), రవాణా కేంద్రాలు ఏర్పడతాయి.తెలంగాణలో ఈ కారిడార్ సంగారెడ్డి వద్ద ముగుస్తుంది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాంతీయ రింగ్ రోడ్డు కూడా సంగారెడ్డి మీదుగానే వెళ్తుంది. దీనివల్ల ఈ ఆర్థిక కారిడార్ నుంచి వచ్చే వాహనాలు నగరం లోపలికి రాకుండానే ఇతర జిల్లాలకు వెళ్లే వెసులుబాటు కలుగుతుంది. ఇది నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే కాకుండా.. సంగారెడ్డి, బోధన్ వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి భారీ ఊతం ఇస్తుంది.ఈ రహదారి వెంబడి కొత్త పారిశ్రామిక మండలాలు ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన బోధన్, ఎల్లారెడ్డి వంటి చోట్ల చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడానికి పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారు. వేగవంతమైన రవాణా సౌకర్యం ఉండటం వల్ల తయారీ రంగానికి కొత్త ప్రాణం పోసినట్లవుతుంది.

హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ గురుద్వారాకు వెళ్లే భక్తులకు.. అలాగే మధ్యప్రదేశ్ వెళ్లే పర్యాటకులకు ఈ రహదారి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రయాణ సమయం తగ్గడం వల్ల పర్యాటకుల రాకపోకలు పెరిగి పర్యాటక రంగం ద్వారా ఆదాయం లభిస్తుంది. చివరిగా.. ఈ ప్రాజెక్టులో భాగంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో నిర్మిస్తున్న భారీ సొరంగాలు.. నర్మదా నదిపై వంతెనల నిర్మాణం వల్ల పనులు కొంత ఆలస్యమయ్యాయి. అయినప్పటికీ.. ఏప్రిల్ 2026 నాటికి ఈ రహదారిని ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# కడియంను తప్పించేశారు..



**వరంగల్, డిసెంబర్ 27, పెన్ పవర్:** :స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అనర్హత వేటు నుంచి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కడియం శ్రీహరి 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఆయన తర్వాత తన కుమార్తె కావ్యతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అప్పటి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారంటూ అప్పటి ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఫొటోలను కూడా వైరల్ చేస్తున్నారు.బీఆర్ఎస్ నుంచి గత ఎన్నికల్లో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్లను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ గడ్డం ప్రసాదరావు విచారణ ప్రారంభించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని క్లీన్ చిట్ ఇచ్చారు. అయితే తొలి నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనర్హత వేటు పడుతుందని భావించారు. దానం నాగేందర్ నేరుగా 2024 లో జరిగిన ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా, కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ ఎంపీ పదవికి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి తన కుమార్తె గెలుపు కోసం పనిచేశారంటున్నారు.అంటే ఈ ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టమైన ఆధారాలున్నాయన్నది బీఆర్ఎస్ నేతల వాదన. కానీ కాంగ్రెస నాయకత్వం మాత్రం కేవలం ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్ ఒక్కరి విషయంలోనే నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలుపుతో సిటీలో మరొక ఉప ఎన్నికలోనైనా సులువుగా గెలవాలని భావించి ఉండవచ్చు. అదే గ్రామీణ ప్రాంతమైన స్టేషన్ ఘన్ పూర్ లో ఉప ఎన్నికలు జరిపి చేయి కాల్చుకునే పరిస్థితుల్లో కాంగ్రెస నాయకత్వం లేదన్నది అర్థమవుతుంది. అందుకే తాను బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు కడియం శ్రీహరి స్పీకర్ కు ఇటీవల వివరణ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద ఉప ఎన్నికల బరి నుంచి కాంగ్రెస్ నాయకత్వం తెలివిగా తప్పించిందన్న విమర్శలను బీఆర్ఎస్ పార్టీ ఘాటుగా చేస్తుంది. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

# మద్దెల చెరువు గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కామారెడ్డి, డిసెంబర్ 27 పెన్ పవర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, గ్రామ సర్పంచ్ కళావతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల ఎంపిఓ నాగరాజు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

**జడ్చర్ల, డిసెంబర్ 27జ** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని కావేరమ్మపేటకు చెందిన ఇంటర్ విద్యార్థి ధనుష్ గుండెపోటుతో మృతి చెందడంపై ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి విద్యార్థి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా కల్పించి ఓదార్చారు.

## రామన్ టాలెంట్ టెస్ట్ ఫలితాలు విడుదల: విజేతలకు నగదు బహుమతులు

**కొల్లాపూర్, డిసెంబర్ 27 పెన్ పవర్:** శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించిన రామన్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ శనివారం విడుదల చేశారు. రేడియంట్ హై స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో 6 నుండి 10వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విజేతలను ప్రకటించారు. 10వ తరగతిలో జి.అక్షర, 9వ తరగతిలో పి.నిఖిల్ కుమార్, 8వ తరగతిలో ఆధ్యశ్రీ జన్ను, 7వ తరగతిలో పి.ప్రజ్వల సాయి రెడ్డి, 6వ తరగతిలో ఎం.వైశాలి ప్రథమ స్థానాల్లో నిలిచారు.

# వనపర్తి సాహితీ కళా వేదిక డాక్టర్ లివింగ్ స్టన్ కు నివాళి

**వనపర్తి, డిసెంబర్ 27 పెన్ పవర్:** వనపర్తి పట్టణం గాంధీ చౌక్ కు చెందిన డాక్టర్ లివింగ్ స్టన్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ గా వనపర్తి జిల్లా ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం

**కోదాడ, డిసెంబర్ 27 పెన్ పవర్:** నూతనకల్ మండల కేంద్రంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలలో నట్టల నిర్మూలన కార్యక్రమాన్ని PACS చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకం దారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను ఉపయోగించుకొని, నట్టల నివారణ మందును జీవాలకు అందించడం ద్వారా జీవాలు ఆరోగ్యంగా పెరుగుతాయని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో 1145 జీవాలకు నట్టల మందులు తాగించారు. మండల పశువైద్యాధికారి డా.యం. రవికుమార్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర పాల్గొన్నారు.

# ఫస్ట్ వీక్ లో కేబినెట్ విస్తరణ ?



**హైదరాబాద్, డిసెంబర్ 27 పెన్ పవర్:**
తెలంగాణ సీఎం రేవంత్ మరోసారి ఢిల్లీ బాటపట్టారు. శనివారం జరగబోయే జాజౌ సమావేశంలో పాల్గొన్నారు. ఆ తర్వాత పార్టీ పెద్దలతో రేవంత్ భేటీ అవుతారు. ఫుల్ కేబినెట్ కూర్పు కోసం అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. జనవరి 1 తర్వాత.. విస్తరణ ఉంటుందనే ప్రచారం కూడా ఉంది.రేవంత్ కేబినెట్‌లో ప్రస్తుతం ఇద్దరికి మాత్రమే ఖాళీ ఉంది. ఆ రెండు బెర్త్‌ల కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవి ఆశిస్తున్నారు మల్‌రెడ్డి రంగారెడ్డి. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షితో పాటు పీసీసీ చీఫ్ గతంలోనే హామీ ఇచ్చారని చెప్తున్నారాయన. గత విస్తరణ సమయంలోనే ఆయనకు పదవి రాకపోవడంపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కులమే అడ్డంకి అయితే.. బీసీకి మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే.. తానే స్వయంగా రాజీనామా చేసి బీసీని గెలిపించుకుంటానంటూ బాహాటంగానే చెప్పారాయన.ఇక.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కూడా గతంలో పార్టీ హామీ ఇచ్చింది. తనకు మంత్రి పదవి ఖాయమైందంటూ ఇప్పటికే ఆయన పలుమార్లు ప్రకటించుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలు కూడా కట్టారు. పంచాయతీ ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా తనకు మంత్రి పదవి వస్తుందంటూ బహిరంగంగానే చెప్పారు.మరోవైపు బీసీ కోటాలో ఆదిశ్రీనివాస్, ఎస్టీ కోటాలో బాలు నాయక్ పేర్లు కూడా మంత్రి పదవి రేసులో వినిపిస్తున్నాయి. ఒక బీసీ, ఒక ఓసీకి ఇస్తారా.. లేదంటే, రెండూ ఓసీలకే ఇస్తారా అనేదే ఇప్పుడు సస్పెన్స్. కేవలం విస్తరణకే పరిమితమా.. లేక, శాఖల మార్పులు కూడా ఉంటాయా అనే దానిపైనా పార్టీలో చర్చ జరుగుతోంది.చీఫ్ విప్‌తో పాటు అడ్లూరి స్థానంలో ఖాళీ అయిన విప్ భర్తీపైనా పార్టీ ఫోకస్ పెట్టింది. మంత్రి పదవి దక్కని వాళ్లతో పాటు సీనియర్లు.. విప్ పదవి రేసులో ఉన్నారు. అదే సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్‌ను నియమించేందుకూ రేవంత్ కసరత్తు చేస్తున్నారు. అన్ని పదవులు భర్తీ చేసి.. కొత్త ఏడాదిలో ఫుల్ కేబినెట్‌తో ముందుకెళ్లాలని రేవంత్ భావిస్తున్నారు. మరి.. ఎవరికి ఏ పదవి దక్కుతుందనేది వెయిట్.. అండ్ సీ.


43 లక్షల మందికి చేయూత పెన్షన్లు..

బోగస్ పెన్షన్లు. ఇది ఎప్పటి నుంచో ఉన్న చర్చ. కానీ ఎవరూ కొలిక్కి తేలేని సమస్యగా మిగిలిపోయింది. అయితే రేవంత్ సర్కార్ సామాజిక భద్రతా పెన్షన్లలో అక్రమాలను అరికట్టేందుకు ఫోరెన్సిక్ ఆడిట్‌ను చేపట్టింది. పైలట్ ప్రాజెక్టులో ఇప్పటికే 10 శాతం అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లు గుర్తించారట. ఈ ఆడిట్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి..అర్హులైన పేదలకే లబ్ధి చేకూర్చాలనేది ప్రభుత్వం టార్గెట్‌గా చెబుతున్నారునాలుగు జిల్లాలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టును చేపట్టింది సర్కార్. ఇందులో భాగంగా దాదాపు 20 వేల మంది పెన్షనర్ల వివరాలను పరిశీలించగా..షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయట. ఈ శాంపిల్స్‌లోనే దాదాపు 2 వేల మంది అంటే 10 శాతం అనర్హులుగా తేలారట. వీరిలో చనిపోయిన వారి పేరుతో పెన్షన్లు తీసుకుంటున్న వారు, 50 ఏళ్లు కూడా నిండకుండానే వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్న యువకులూ ఉన్నారట. అంతేకాకుండా, ఎలాంటి శారీరక వైకల్యం లేకపోయినా నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందుతున్నట్లు బయటపడింది అంటున్నారు. దీంతో నెలకు కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం మిస్ యూజ్ అవుతోందని ప్రభుత్వం భావిస్తోందట.పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన తనిఖీల్లోనే ఇన్ని బోగస్ పెన్షన్లు బయటపడితే.. రాష్ట్రవ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే ఇంకా ఎన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తయిన తర్వాత అనర్హులుగా తేలిన వారందరినీ లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించడమే కాకుండా, ఇప్పటివరకు వారు అక్రమంగా పొందిన సొమ్మును రికవరీ చేయాలనే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉందట. అనర్హులను ఏరివేయడం ద్వారా మిగిలే నిధులను, కొత్తగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, పెన్షన్లనూ పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణలో ప్రస్తుతం 43 లక్షల మందికి చేయూత పెన్షన్లు అందిస్తుంది రేవంత్ సర్కార్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..స్పెషల్ కేర్ తీసుకుని.. ఎయిడ్స్, దివ్యాంగులు, డయాలసిస్ పేషెంట్లకు కలుపుకుని కొత్తగా దాదాపు 20వేలకు పైగా పెన్షన్లు ఇస్తోంది. ఇలా వృద్ధులు, వితంతువులు, నేతన్నలు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు 2,016 చొప్పున పెన్షన్ అందిస్తుండగా..దివ్యాంగులకు నెలకు 4,016 చెల్లిస్తున్నారు. ఇక డయాలసిస్ రోగులు సహా ఇతర దీర్ఘకాలిక రోగులకు నెలకు 5 వేల నుంచి 10 వేల వరకు పెన్షన్లు అందిస్తున్నారు. అయితే కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రకారం సాధారణ పెన్షన్లను 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్ ను 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది కాంగ్రెస్. పెన్షన్లను పెంచే ముందు.. బోగస్ పెన్షన్ దారులకు షాక్ ఇవ్వాలని డిసైడ్ అయ్యిందట రేవంత్ సర్కార్.ఫోరెన్సిక్ ఆడిట్ అమలు చేస్తూ..ఫేషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజీని వాడనుంది సర్కార్. ప్రస్తుతం పంచాయతీ సెక్రటరీ లేదంటే..పోస్ట్ ఆఫీసుల ద్వారా పెన్షన్లను ఇస్తున్నారు. ఇక పట్టణ ప్రాంతాల్లో అయితే నేరుగా.. లబ్ధిదారుని ఖాతాలో జమ అవుతుంది. ఇలా డైరెక్ట్ గా అకౌంట్లో పెన్షన్ నగదు జమ కావాలంటే..ప్రతి ఏడాది లైవ్ సర్టిఫికేట్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అయితే..ఇక్కడ కింది అధికారుల కక్కుర్తితో.. చాలామంది నకిలీ లైవ్ సర్టిఫికేట్స్ అందించి..ఇప్పటికి పెన్షన్లు తీసుకుంటున్నట్లు సర్కార్ దృష్టికి వచ్చిందట. చనిపోయిన వారి పేరుపైనా ఇప్పటికీ కొందరు పెన్షన్లు తీసుకుంటున్నారట. దీంతో ఫేషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజ్ తో..నిజమైన బెనిఫిషరీ ఎవరో తేలిపోనుందిఅంతేకాదు.. లబ్ధిదారుల్లో వృద్ధులు, నడువ లేని వారు ఉంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని..ప్రతి ఇంటికి వెళ్లి ఫేషియల్ రికగ్నైజేషన్ రికార్డ్ చేయనున్నారట. ఫిబ్రవరిలోపు ఫోరెన్సిక్ ఆడిట్ పూర్తి చేయాలని భావిస్తున్నారట సీఎం రేవంత్. లెక్క తేలిన తర్వాత..ఇటీవల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన నేపథ్యంలో కొత్తగా అర్హత పొందిన వారి నుంచి పెన్షన్ దరఖాస్తులు స్వీకరించనుందట సర్కార్. వచ్చే బడ్జెట్ లో కొత్త పెన్షన్లకు ప్రత్యేక కేటాయింపులు చేయనున్నారట.ప్రస్తుతం ఉన్న బోగస్ పెన్షన్ దారుల లెక్క తేలిన తర్వాత.. అర్హులకు కొత్తగా పెన్షన్ మంజూరు చేయడంతో పాటు ఇప్పటికే పెన్షన్ అమౌంట్ ను పెంచాలనేది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. ఆ తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాన్నది రేవంత్ వ్యూహంగా కనిపిస్తోంది. మరి పెన్షన్ల ఏరివేతతో వచ్చే సవాళ్లను కాంగ్రెస్ సర్కార్ ఎలా ఫేస్ చేయబోతోందో చూడాలి.

# అంతా తానై... అన్నింటా తానై

**హైదరాబాద్, డిసెంబర్ 27, పెన్ పవర్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆయనకు పోటీగా కాంగ్రెస్ లో మరొక నేత కనిపించడం లేదు. ఆ ప్రయత్నంలోనూ ఎవరూ లేరు. అందుకే తరచూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదేళ్ల పాటు ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా వ్యవహరిస్తున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏ నియామకం జరిగినప్పటికీ అందుకు రేవంత్ రెడ్డి అంగీకరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ కు, ప్రభుత్వానికి అంతా తానే అయి వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో కనిపించేవి. కానీ తర్వాత రోశయ్య, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హయాంలోనూ గ్రూపులు బాహాటంగా బయటపడేవి. కానీ మళ్లీ 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో కనిపిస్తున్నాయన్నది వాస్తవం. కాంగ్రెస్ లో సీనియర్ నేతల నుంచి మంత్రుల వరకూ ఎవరూ రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ధిక్కరించే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డి కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని బలంగా నమ్ముతుంది. అదే సమయంలో నాయకత్వం మరొకరికి చేతుల్లోకి బదిలీ చేసే ఆలోచన కూడా వారిలో కనిపించకపోవడం విశేషం. ఎందుకంటే సాఫీగా సాగుతున్న ప్రభుత్వంలో వేలు పెట్టడం ఇష్టం లేక మౌనంగా ఉంటుందిమరొకవైపు పార్టీలోనూ రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. పీసీసీ కార్యవర్గంలోనూ, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపికలోనూ రేవంత్ చెప్పిన నేతల పేర్లే దాదాపుగా ఫైల్ అవుతున్నాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా రేవంత్ మాటకు జై కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యతను కూడా రేవంత్ రెడ్డి తానే స్వయంగా తీసుకుంటుండటం, ప్రత్యర్థి పార్టీలకు బలంగా సమాధానమిచ్చే మరొక నేత లేరు. అందుకే పార్టీలో వ్యతిరేక గళం విప్పే నేతలు సయితం నేడు సైలెంట్ అయిపోయారు. దీంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తిరుగులేని లీడర్ గా చెలామణి అవుతున్నారు.

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్




**హైదరాబాద్, డిసెంబర్ 27,పెన్ పవర్:**
హైదరాబాద్.. ఈ పేరు కేవలం ఒక నగరానికి మాత్రమే పరిమితం కాదు. ఇది చరిత్ర, సంస్కృతి, ఆధునికత కలగలిసిన ఒక మహా సామ్రాజ్యం. ఒకప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ గా ఉన్న ఈ నగరం, 2007లో 'గ్రేటర్' గా అవతరించింది. ఇప్పుడు ఆ గ్రేటర్ సరిహద్దులను కూడా చెరిపేస్తూ, ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించి, దేశంలోనే అతిపెద్ద మెగా సిటీలలో ఒకటిగా అవతరించేందుకు సిద్ధమైంది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన వార్డుల పునర్విభజన తుది గెజిట్ నోటిఫికేషన్, హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో ఒక చారిత్రక మైలురాయిగా నిలవనుంది.నిన్నటి వరకు 150 వార్డులకే పరిమితమైన జీహెచ్‌ఎంసీ పాలన, ఇప్పుడు రెండింతలై 300 వార్డులకు విస్తరించింది. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులతో నగర స్వరూపం పూర్తిగా మారిపోయింది. నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడంతో, ఈ విస్తరణ అనివార్యమైంది.అంకెల్లో ఈ మార్పును గమనిస్తే ఆశ్చర్యం కలగకమానదు. సుమారు 650 చదరపు కిలోమీటర్లు ఉన్న జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం, తాజా విలీనంతో ఏకంగా 2,050 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా పరంగా చూస్తే, 1.34 కోట్ల మంది ప్రజలు ఇప్పుడు ఒకే గొడుగు కిందకు, అంటే ఒకే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చారు. ఈ నిర్ణయంతో ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాల సరసన హైదరాబాద్ సగర్వంగా నిలబడనుంది.కేవలం భౌగోళిక విస్తరణ మాత్రమే ప్రభుత్వ లక్ష్యం కాదు. దీని వెనుక తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ అనే బృహత్తర ప్రణాళిక ఉంది. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రాంతమంతటినీ ఒకే యూనిట్‌గా మార్చడం ద్వారా ఏకీకృత పాలన, సమాన పన్నుల విధానం, మెరుగైన పౌర సేవలను అందించడమే దీని ఉద్దేశం. రాబోయే 2026-27 జాతీయ జనాభా గణనను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అంటే డిసెంబర్ 31 రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను మెరుపు వేగంతో పూర్తి చేసింది. దీనివల్ల భవిష్యత్తులో కేంద్రం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది.డిసెంబర్ 9న విడుదలైన ముసాయిదాపై ప్రజల నుంచి వెల్లువెత్తిన స్పందన, నగర పౌరుల చైతన్యానికి నిదర్శనం. రికార్డు స్థాయిలో 5,945 అభ్యంతరాలు రాగా, ప్రభుత్వం వాటిని సానుకూలంగా పరిశీలించింది. ఫలితంగా 30కి పైగా వార్డుల పేర్లు మారాయి. స్థానిక ప్రజల మనోభావాలకు అనుగుణంగా బాగ్ అంబర్‌పేట్, వనస్థలిపురం, మోండా మార్కెట్ తదితర చారిత్రక పేర్లను తిరిగి ఖరారు చేశారు. అలాగే నాలాలు, ప్రధాన రహదారులనే సరిహద్దులుగా మార్చుతూ, పాలనా సౌలభ్యం కోసం వార్డుల భౌగోళిక స్వరూపాన్ని సవరించారు.ఇంతటి భారీ ప్రక్రియలో రాజకీయ విమర్శలు సహజం. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలు ఈ విభజనను తమకు అనుకూలంగా ఓటర్లను విభజించుకోవడమేనని విమర్శించాయి. ఈ వ్యవహారం హైకోర్టు మెట్లెక్కినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 + ప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేయడంతో ప్రభుత్వానికి లైన్ క్లియర్ అయ్యింది. ఇది ప్రభుత్వానికి లభించిన నైతిక, న్యాయపరమైన విజయంగా భావించవచ్చు.నగరం విస్తరించినంత మాత్రాన సరిపోదు, పాలన ప్రజల ముంగిట ఉండాలి. 300 వార్డులను సమర్థవంతంగా నిర్వహించడం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాలు. దీనికోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కి, 30 సర్కిళ్లను 60కి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. అంటే ప్రతి 5 వార్డులకు ఒక సర్కిల్ ఆఫీస్ ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారు. ఇది అమలైతే, పౌర సమస్యల పరిష్కారంలో జాప్యం తగ్గి, జవాబుదారీతనం పెరుగుతుంది.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సిఐ

**పినపాక, డిసెంబర్ 27 పెన్ పవర్:** మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై లారీలను అడ్డదిడ్డంగా నిలిపివేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నాగబాబు హెచ్చరించారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి రోడ్డుపై తనిఖీలు నిర్వహించి, అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చలాన్లు విధించారు. పాదచారులు, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## బలరామావతారంలో ముస్తాబైన రామయ్య

**భద్రాచలం, డిసెంబర్ 27 పెన్ పవర్:** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ అధ్యయనోత్సవాలలో భాగంగా, శనివారం బలరామావతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. బలరామావతార రూపంలో ఉన్న రామయ్య ఆలయ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు భక్తులకు కన్నుల పండువగా సాగుతున్నాయి.

## గెలిచిన సర్పంచులను సన్మానించిన రేగ

**కొత్తగూడెం, డిసెంబర్ 27 పెన్ పవర్:** మణుగూరులో, పినపాక మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నుండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం సన్మానించారు. ప్రజాప్రతినిధులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే, తమ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, కార్యకర్తలు అధైర్యపడకూడదని ఆయన అన్నారు.

## ఝాన్సీ జాతీయ వేదికపై ప్రత్యేక గుర్తింపు

**అశ్వారావుపేట, డిసెంబర్ 27 పెన్ పవర్:** మొండికుంట గ్రామ పంచాయతీకి చెందిన యువ క్రీడాకారిణి ఝాన్సీ అండర్ 19 క్రికెట్ జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు క్యాంపు కార్యాలయంలో శనివారం ఝాన్సీని సన్మానించి అభినందించారు. క్రీడాకారిణి విజయం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రతిభకు జాతీయ వేదికపై గుర్తింపు లభించిందని తెలిపారు.

## చేప పిల్లలు పంపిణి



**ఇల్లందు, డిసెంబర్ 27 పెన్ పవర్:** మణుగూరు మండలం పరిధిలోని 50 చెరువులకు సంబంధించిన సొసైటీ సభ్యులకు ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించి, చేప పిల్లలను అందజేశారు. ప్రభుత్వ పథకాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారులు, సూపర్వైజర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిచిన ఫోటోగ్రాఫర్ కు ఘన సన్మానం



**జనగామ, డిసెంబర్ 27 పెన్ పవర్:** జనగామ జిల్లా కొడకండ్ల మండలం, గిర్నీ తండ (మొండ్రాయి) గ్రామంలో స్థానిక ఎన్నికలలో దారావత్ సుధీర్ సర్పంచ్ గా గెలుపొందారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల ఫోటోగ్రాఫర్లు ఆయనను శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఉపఅధ్యక్షుడు నల్ల సతీష్, జనగామ జిల్లా నాయకులు అమృతం అంజనేయులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు బండారి యాదగిరి, గుమ్మడవెల్లి సోమన్న, నల్ల నార్సింమ్మ, వెంకటేశ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**మహబూబాబాద్, డిసెంబర్ 27 పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన చింత సునీల్ (25) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. తల్లి వెంకటరమణ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడంతో మనస్తాపానికి గురైన సునీల్ ఈ ఘోరానికి పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ శనివారం అతను మృతి చెందాడు. ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ జీవో 252 రద్దు చేయాలి

**డోర్నకల్, డిసెంబర్ 27 పెన్ పవర్:** హనుమకొండ కలెక్టరేట్ ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు (TUWJ H 143) ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన జర్నలిస్టు అక్రిడిటేషన్ జీవో నంబర్ 252ను నిరసిస్తూ, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆర్. లెనిన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అన్యాయం చేసేందుకే ఇలాంటి జీవోలు విడుదల చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని పలువురు జర్నలిస్టులు, యూనియన్ నాయకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు

## మాజీ మంత్రి రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

**పాలకుర్తి, డిసెంబర్ 27 పెన్ పవర్:**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, దివంగత నూకల రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాతోత్ రామచంద్రు నాయక్ పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలలో జరిగింది.

## విశేషాలు బంధించండి... బహుమతులు గెలుపొందండి

**పరకాల, డిసెంబర్ 27 పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా ఆకట్టుకుంటున్న అరుదైన పర్యాటక ప్రాంతాల విశేషాలను ప్రకృతి ప్రేమికులకు చేరువ చేసేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇటీవల 'వీకెండ్ డెస్టినేషన్ వండర్స్'గా వంద ప్రదేశాలను గుర్తించిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో పర్యటించి, విస్తృత సమాచారం సేకరించి, సమగ్రంగా అందజేసేవారికి రాష్ట్ర పర్యాటక శాఖ బహుమతులు ప్రకటించింది. ఇందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. దీనికి సంబంధించిన గోడ పత్రికలను ఇటీవల హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహా శబరీష్, నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, పర్యాటక శాఖ అభివృద్ధి అధికారి శివాజీ ఆవిష్కరించారు.

## కలెక్టరేట్ ఎదుట పాత్రికేయుల నిరసన

**మంచిర్యాల, డిసెంబర్ 27 పెన్ పవర్:** మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట శనివారం పాత్రికేయులు జీవో నెంబర్ 252 కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులను వేరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, నూతన జీవోలోని నిబంధనల వల్ల అర్హులైన అనేక మంది జర్నలిస్టులు నష్టపోతారని వారు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## గత ఏడాదితో పోలిస్తే తగ్గిన నేరాలు



**బెల్లంపల్లి, డిసెంబర్ 27 పెన్ పవర్:** గత ఏడాదితో పోలిస్తే 2025లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రధాన నేరాలు తగ్గాయని రామగుండం సీపీ అంబర్ కిషోర్ వెల్లడించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దోపిడీలు, అత్యాచారాలు, హత్యలు, అల్లర్లు, గృహాల్లో చోరీలు, మోసం, హత్యాయత్నం వంటి నేరాలు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. అధిక నిఘా చర్యలు, నివారణాత్మక పోలిసింగ్, వివిధ శాఖల మధ్య సమన్వయం ద్వారా ఇది సాధ్యమైందని ఆయన వివరించారు.

## రెబ్బేన దుర్గాదేవి ఆలయం వద్ద బోరింగ్ రిపేర్ పనులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 27 పెన్ పవర్:** రెబ్బేన మండల కేంద్రంలోని దుర్గాదేవి ఆలయం సమీపంలో బోరింగ్ రిపేర్ పనులు చేపట్టారు. భక్తులు మరియు స్థానిక ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ పనులు నిర్వహించినట్లు సర్పంచ్ దుర్గం భరద్వాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం భరద్వాజ్, ఉప సర్పంచ్ పులకండం వరలక్ష్మి, వార్డు సభ్యులు గోడిసేల భార్గవ్, మద్దెల వరకృష్ణ పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ నేతల మద్దతు

**సిర్పూర్, డిసెంబర్ 27 పెన్ పవర్:** న్యాయమైన డిమాండ్ల కోసం గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు BRS పార్టీ సిర్పూర్ నియోజకవర్గ నాయకులు శనివారం మద్దతు ప్రకటించారు. ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, ఈఎస్ఐ, పిఎఫ్ కట్టింపులు సక్రమంగా జరగకపోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. BRS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ కన్వీనర్ ఎల్. శ్యామ్ రావు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని నేతలు డిమాండ్ చేశారు.

## ప్రతి గ్రామ పంచాయతీకి 20 కొత్త ఇందిరమ్మ ఇండ్లు

**చెన్నూరు, డిసెంబర్ 27 పెన్ పవర్:** పెంచికల్పేట్ మండలంలోని ఎల్కపల్లి రైతు వేదికలో శనివారం 26 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు పంపిణీ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి 20 కొత్త ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎన్నికలు ముగిసినందున గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం.. రెండు లారీలు ఢీ

**జగిత్యాల, డిసెంబర్ 27 పెన్ పవర్:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ మున్సిపల్ ఆఫీస్ వద్ద రాజీవ్ రహదారిపై రెండు లారీలు ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పింది. రాంగ్ రూట్లో వచ్చిన లారీ ఎదురుగా వస్తున్న గ్రానైట్ లారీని ఢీ కొట్టింది. దీంతో గ్రానైట్ లారీ క్యాబిన్లో డ్రైవర్ ఇరుక్కుపోయాడు. స్థానికులు, ఎల్ఎండీ పోలీసులు ఘటనా స్థలంలో శ్రమించి డ్రైవర్‌ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. రాంగ్ రూట్లో వచ్చిన లారీ డ్రైవర్ పరారయ్యాడు.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో డీసీపీ రామ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**పెద్దపల్లి, డిసెంబర్ 27 పెన్ పవర్:** పెద్దపల్లి పోలీస్ స్టేషన్లో డీసీపీ రామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్టేషన్లోని ఫైళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే సౌండ్తో ఇతరులకు ఇబ్బంది కలిగించినా, రోడ్లపైకి వచ్చి ప్రయాణికులకు ఆటంకం కలిగించినా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు, రూరల్ ఎస్సై మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైజింగ్ సన్ విద్యార్థి ఫైజాన్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

**మంథని, డిసెంబర్ 27 పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఫైజాన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఈనెల 27, 28, 29 తేదీలలో మెదక్ జిల్లా మనోహరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు. పాఠశాల కరెస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్ విద్యార్థిని అభినందించారు.

## కళ్లల్లో కారం చల్లి.. వ్యక్తి దారుణ హత్య

**కోరుట్ల, డిసెంబర్ 27 పెన్ పవర్:** జగిత్యాల: కళ్లల్లో కారం చల్లి కర్రలతో కొట్టి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు కొందరు దుండగులు. పెద్దపల్లి జిల్లా తురకల మద్దికుంట గ్రామానికి చెందిన మహేందర్ లక్ష్మీపూర్‌లో ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆమె తన కుటుంబసభ్యులతో కలిసి మహేందర్‌ను హతమార్చినట్లు తెలుస్తోంది. నిందితులంతా పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతుల ఆదాయం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ధర్మపురి, డిసెంబర్ 27 పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ. 4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

# అసెంబ్లీకి కేసీఆర్...

**హైదరాబాద్, డిసెంబర్ 27, పెన్ పవర్:**



తెలంగాణ రాజకీయాలు రంజుగా మారబోతున్నాయి. ఇప్పట్లో ఎన్నికలు లేవు.. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు. ఇన్నిరోజులపాటు లోకల్ బాడీ ఎలక్షన్లో జనాలు ఎంటర్టైన్మెంట్ పొందారు. ఇంకా ఆ హ్యాంగ్ ఓవర్ నుంచి తెలంగాణ ప్రజలకు కోలుకోలేదు. అయితే అంతకుమించిన డబుల్ ఎంటర్టైన్మెంట్ ఇవ్వడానికి తెలంగాణ పొలిటికల్ లీడర్లు సిద్ధంగా ఉన్నారు..ఈనెల 29 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రారంభమవుతుంది. ఈ సమావేశాలకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం ఎర్రవల్లి క్షేత్రంలో మాజీ మంత్రులతో కెసిఆర్ మాట్లాడారు. ఈ నేపథ్యంలో తాను అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నట్టు వారితో చెప్పారు.. ఆ మాజీ మంత్రులు మీడియాకు లీకులు ఇవ్వడంతో ఈ వార్త తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. అసెంబ్లీకి వచ్చి, తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని కెసిఆర్ ప్రణాళిక రూపొందించారని తెలుస్తోంది.కాళేశ్వరం దగ్గర నుంచి మొదలుపెడితే ఫోన్ ట్యాపింగ్ వరకు ప్రతి వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ను ఇరుకున పెట్టడానికి ప్రణాళికలు రూపొందించారు రేవంత్ రెడ్డి. అయితే ప్రతి కేసులోనూ ఆరంభ శూరత్వం మాత్రమే కనిపిస్తోంది. అయితే ఈసారి ఫోట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్ ను గట్టిగా ఫిక్స్ చేయాలని రేవంత్ రెడ్డి భావించారు. అందువల్లే ఈ కేసును సజ్జనార్ కు అప్పగించారు. దీంతో ఆయన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ప్రభాకర్ రావు నుంచి మొదలు పెడితే తిరుపతన్న వరకు అందరిని విచారించింది. కెసిఆర్ కు నోటీసులు కూడా పంపింది.ఇటీవల కేసీఆర్ చాలా రోజుల తర్వాత మీడియా ముందుకు వచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అంతేకాదు, ముఖ్యమంత్రి సొంత జిల్లాలో నిర్మించే పాలమూరు, రంగారెడ్డి పథకంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం తోలు తీస్తానని హెచ్చరించారు. అవసరమైతే ఉద్యమం కూడా చేపడతానని స్పష్టం చేశారు. అటు రేవంత్ రెడ్డి కూడా ఈ విమర్శలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ముందు నీకు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. దీంతో కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. వాస్తవానికి 2023లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత కెసిఆర్ రెండు పర్యాయాలు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. సుదీర్ఘకాలం ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు అసెంబ్లీకి కేసీఆర్ రావడం చర్చకు దారితీస్తోంది. ఒకవేళ కెసిఆర్ గనక సభలో పూర్తిస్థాయిలో ఉంటే.. చర్చ అర్థవంతంగా సాగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


# జగన్, కేసీఆర్ మధ్య స్నేహసంకటం

**హైదరాబాద, డిసెంబర్ 27, పెన్ పవర్:**



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మిత్రత్వం, శతృత్వం అనేవి కేవలం వ్యక్తుల మధ్యే కాకుండా, రాష్ట్ర ప్రయోజనాల చుట్టూ తిరుగుతుంటాయి. ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిస్థితి సరిగ్గా అలాగే ఉంది. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం, ప్రస్తుత నీటి యుద్ధాల నేపథ్యంలో జగన్‌ను తీవ్ర ఆత్మరక్షణలో పడేస్తోంది. కేసీఆర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు అటు చంద్రబాబుకు మేలు చేకూరుస్తూ, ఇటు జగన్‌ను ఇరకాటంలోకి నెట్టేలా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఆరాధ్య దైవం కావొచ్చు, కానీ సగటు ఆంధ్రుడి దృష్టిలో ఆయన రాష్ట్ర విభజనకు ప్రధాన కారకుడు. విభజన వల్ల కలిగిన ఆర్థిక లోటు, రాజధాని లేకపోవడం వంటి సమస్యలన్నీ కేసీఆర్ ఉద్యమ ఫలితమేనని ఏపీ ప్రజలు బలంగా నమ్ముతారు. అటువంటి వ్యక్తితో జగన్ బహిరంగంగా స్నేహం చేయడం మొదటి నుంచీ విమర్శలకు దారితీస్తూనే ఉంది. తాజాగా జగన్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిలో వెలిసిన కేసీఆర్-జగన్ ఉమ్మడి ఫ్లెక్సీలు ఈ బంధాన్ని మరోసారి చర్చనీయాంశం చేశాయి. రాష్ట్ర ప్రయోజనాల కంటే జగన్‌కు వ్యక్తిగత స్నేహాలే ముఖ్యమా? అనే ప్రశ్నను సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఇది ఒక అస్త్రంగా మారింది.కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా పోరాడుతున్నారు. ఈ తరుణంలో కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి.. “చంద్రబాబు తెలంగాణకు రావలసిన నీటిని అడ్డుకుంటున్నారు” అని ఆరోపించడం విశేషం. నిజానికి ఇది కేసీఆర్ చంద్రబాబుపై చేసిన విమర్శ అయినప్పటికీ, ఏపీ కోణంలో చూస్తే ఇది చంద్రబాబుకు లభించిన ఒక ప్రశంస. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం చంద్రబాబు గట్టిగా నిలబడుతున్నారని, అందుకే పక్క రాష్ట్ర నేత ఆయనను తప్పుబడుతున్నారని ఏపీ ప్రజల్లో ఒక సానుకూల సంకేతం వెళ్లింది. ఒక రకంగా చెప్పాలంటే, ఏపీ ప్రయోజనాల పరిరక్షకుడిగా చంద్రబాబును కేసీఆర్ తన వ్యాఖ్యల ద్వారా ధ్రువీకరించారు.కేసీఆర్ ఏపీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేస్తున్నా, నీటి వాటాల విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య గొడవ జరుగుతున్నా జగన్ మౌనంగా ఉండడం లేదా కేసీఆర్‌తో దోస్తీ కొనసాగించడం వైసీపీకి మైనస్‌గా మారుతోంది. ఒకవైపు చంద్రబాబు రాష్ట్రం కోసం పోరాడి కేసీఆర్ చేత విమర్శలు చేయించుకుంటుంటే, జగన్ మాత్రం అదే కేసీఆర్‌తో ఫ్లెక్సీలు కట్టించుకుంటున్నారా? అనే చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ముఖ్యంగా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు కూడా కేసీఆర్-జగన్ స్నేహాన్ని గొప్పగా ప్రచారం చేయడం వ్యూహాత్మక తప్పిదంగా కనిపిస్తోంది. ఇది క్షేత్రస్థాయిలో ఉన్న తటస్థ ఓటర్లలో ప్రతికూల భావనను కలిగిస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రులను విమర్శించిన వ్యక్తితో చేతులు కలపడం జగన్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే ప్రమాదం ఉంది.రాజకీయాల్లో వ్యూహాలు వేర్వేరుగా ఉండవచ్చు, కానీ అవి రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు కాకూడదు. జగన్ తన రాజకీయ ఉనికి కోసం కేసీఆర్ అండను కోరుకుంటున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ఈ ఫ్లెక్సీలు, ప్రస్తుత పరిణామాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. జగన్ తన వైఖరిని స్పష్టం చేయకపోతే, జగన్ హయాంలో కేసీఆర్ మాట కోసమే ఏపీ ప్రయోజనాలను పణంగా పెట్టారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లే అవకాశం ఉంది.కేసీఆర్ తన ప్రసంగంలో జగన్ పేరు ఎత్తకపోయినా, చంద్రబాబుకు క్రెడిట్ ఇవ్వడం ద్వారా పరోక్షంగా జగన్‌ను కార్నర్ చేశారు. రాజకీయంగా ఇది జగన్‌కు పెద్ద సవాలే. రాష్ట్ర సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న నీటి సమస్యల విషయంలో మౌనం వహించడం లేదా విభజన కారకులతో స్నేహం చేయడం వల్ల రాజకీయంగా మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది. ఏపీలో మళ్లీ పట్టు సాధించాలంటే, జగన్ తన స్నేహం కంటే రాష్ట్ర ప్రయోజనాలే మిన్న అనే సంకేతాన్ని ప్రజల్లోకి బలంగా పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# టార్గెట్ కేసీఆర్, కేటీఆర్..



**హైదరాబాద్, డిసెంబర్ 27, పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయ యవనికపై పెను ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సిట్ అధికారుల విచారణ ముగిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రెండు వారాల పాటు ఆయన్ను తమ కస్టడీలో ఉంచుకుని విచారించిన సిట్, గడువు ముగియడంతో ఇవాళ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయన్ను విడుదల చేసింది. అయితే, ప్రభాకర్ రావు విడుదలతో ఈ కేసు ముగిసిపోలేదని, అసలు కథ ఇప్పుడే మొదలైందన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా సాగుతోంది. ప్రభాకర్ రావు నుంచి రాబట్టిన సమాచారం ఆధారంగా దర్యాప్తు సంస్థ తదుపరి అడుగులు వేయబోతోంది. గులాబీ బాస్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ట్రబుల్ షూటర్ హరీశ్ రావుల మెడకు ఈ కేసు ఉచ్చు బిగుస్తోందనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ నెల 12న సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్ రావును అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా ఆయన ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ నిఘా, ఫోన్ల ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసం వంటి అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణలో ఆయన తొలుత అధికారులకు సహకరించలేదని, సమాధానాలు దాటవేసే ప్రయత్నం చేశారని సమాచారం. దీంతో సిట్ అధికారులు తమ వ్యూహాన్ని మార్చి, ఇప్పటికే కస్టడీలో ఉన్న మరో నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుతో కలిపి ప్రభాకర్ రావును విచారించారు. ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినప్పుడు, కొన్ని కీలక విషయాలపై ఆయన మౌనం వహించారని, మరికొన్నింటికి పొంతన లేని సమాధానాలు చెప్పారని తెలుస్తోంది.సిట్ ప్రధానంగా ఫోకస్ చేసిన అంశం.. ప్రభాకర్ రావు రీ-అపాయింట్మెంట్. ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత కూడా, నిబంధనలకు విరుద్ధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయన్ను ఎస్ఐబీ చీఫ్‌గా ఎందుకు నియమించింది? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. కేవలం రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడానికే ఈ నియామకం జరిగిందా అనే కోణంలో సిట్ ఆరా తీసింది. దీనికి తోడు, అప్పటి మంత్రి హరీశ్ రావుతో ప్రభాకర్ రావు తరచూ ఎందుకు భేటీ అయ్యారన్న ప్రశ్నపై ఆసక్తికర చర్చ నడిచింది. “మావోయిస్టుల ముప్పు, నక్సల్స్ కార్యకలాపాల గురించి వివరించడానికే హరీశ్ రావును కలిసేవాడిని” అని ప్రభాకర్ రావు సమర్థించుకున్నట్లు తెలిసింది. అయితే, మావోయిస్టుల అంశం హోంమంత్రి లేదా సీఎం పరిధిలోకి వస్తుంది తప్ప, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్ రావుకు ఇందులో సంబంధం ఏముంటుందన్నది సిట్ అనుమానం. దీని వెనుక రాజకీయ దురుద్దేశాలు ఉన్నాయన్నది అధికారుల ప్రాథమిక అంచనా.ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో నడుస్తున్న హాట్ టాపిక్ ఇదే. ప్రభాకర్ రావు వంటి సీనియర్ అధికారి, ప్రభుత్వంలోని పెద్దల ఆదేశాలు లేకుండా ఇంతటి భారీ ఆపరేషన్ నిర్వహించే సాహసం చేస్తారా? అనేది సామాన్యుడికి కూడా వచ్చే సందేహం. ఈ కేసులో ‘కింగ్ పిన్’లు తెరవెనుక ఉన్నారని, అధికారులు కేవలం పావులేనని కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సిట్ తదుపరి చర్యలు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుల వైపు మళ్లినట్లు స్పష్టమవుతోంది.విశ్వసనీయ సమాచారం ప్రకారం, ప్రభాకర్ రావు విచారణలో వెల్లడైన అంశాలు బీఆర్ఎస్ అగ్రనేతలకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని రెబల్స్, జర్నలిస్టులు, వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసి, ఆ సమాచారాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారన్న ఆరోపణలకు బలం చేకూర్చే సాక్ష్యాలను సిట్ సేకరించినట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే, అతి త్వరలోనే కేటీఆర్, హరీశ్ రావులకు, ఆ తర్వాత కేసీఆర్‌కు కూడా విచారణ నోటీసులు జారీ చేసే అవకాశాలను కొట్టిపారేయలేం.

# ఆదోని పీపీపీ మిస్టరీ...

**కర్నూలు, డిసెంబర్ 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అప్పగించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయం ఇప్పుడు అనూహ్య మలుపు తిరిగింది. ఒకవైపు ప్రతిపక్ష వైసీపీ హెచ్చరికలు, మరోవైపు ఇన్వెస్టర్ల నిరాసక్తి నడుమ మెడికల్ కాలేజీలపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ వ్యవహారంలో తాజాగా కిమ్స్ పేరిట జరిగిన ప్రచారం, ఆపై వచ్చిన ఖండన గందరగోళానికి దారితీసింది. ఆదోని మెడికల్ కాలేజీకి దాఖలైన ఏకైక టెండరు చుట్టూ ఇప్పుడు అంతుచిక్కని ప్రశ్నలు ముసురుకున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా పీపీపీ విధానంలో నిర్వహణకు ప్రభుత్వం ఆహ్వానించిన టెండర్లలో, కర్నూలు జిల్లా ఆదోని మెడికల్ కాలేజీకి మాత్రమే స్పందన లభించింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్య సంస్థ కిమ్స్ ఈ బిడ్‌ను దాఖలు చేసిందని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మిగిలిన మూడు కాలేజీలైన మార్కాపురం, మదనపల్లె, పాడేరులకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, కనీసం ఒక్క కాలేజీకైనా ప్రముఖ సంస్థ ఆసక్తి చూపించిందని ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది.కానీ, ఈ వ్యవహారంలో ఒక షాకింగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన, డాక్టర్ భాస్కరరావు నేతృత్వంలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల చెన్ కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఈ వార్తలను ఖండించింది. ఆదోని మెడికల్ కాలేజీ టెండరుతో తమకు ఎలాంటి సంబంధం లేదని, తాము బిడ్ దాఖలు చేయలేదని సంస్థ స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది. తమది లిస్టెడ్ కంపెనీ అని, ఏదైనా నిర్ణయం తీసుకుంటే స్టాక్ ఎక్స్ఛేంజీలకు అధికారికంగా తెలియజేస్తామని వెల్లడించింది. హైదరాబాద్ కిమ్స్ సంస్థ ప్రకటనతో ఇప్పుడు కొత్త సందేహాలు మొదలయ్యాయి. ఆదోని కాలేజీకి టెండర్ వేసింది ఎవరు? ఒకవేళ పేరులో సారూప్యత ఉన్న వేరే ఏదైనా చిన్న సంస్థ టెండర్ వేసిందా? లేక ప్రభుత్వ వర్గాలే కిమ్స్ పేరును తెరపైకి తెచ్చాయా? అనే చర్చ ఇప్పుడు వైద్య వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకవేళ చిన్న సంస్థ టెండర్ వేసి ఉంటే, దానికి మెడికల్ కాలేజీని నిర్వహించే ఆర్థిక, సాంకేతిక సామర్థ్యం ఉందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.ఈ మొత్తం ఎపిసోడ్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ విజయంగా అభివర్ణిస్తోంది. నాలుగు కాలేజీలకు గాను మూడింటికి అసలు టెండర్లే రాకపోవడం, వచ్చిన ఒక్కటి కూడా వివాదాస్పదం కావడానికి తమ అధినేత వైఎస్ జగన్ చేసిన హెచ్చరికలే కారణమని ఆ పార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు. "ప్రభుత్వం మారితే పీపీపీ ఒప్పందాలను రద్దు చేస్తాం, ఆస్తులను స్వాధీనం చేసుకుంటాం" అని జగన్ గతంలో ఇన్వెస్టర్లను గట్టిగా హెచ్చరించారు.ఈ హెచ్చరికల నేపథ్యంలోనే బడా కార్పొరేట్ సంస్థలు వెనకడుగు వేశాయని, వేల కోట్ల పెట్టుబడి పెట్టి రేపు ప్రభుత్వం మారితే ఇబ్బందులు ఎదుర్కోవడం ఎందుకన్న ఉద్దేశంతోనే టెండర్లకు దూరంగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం నిర్వహణ బాధ్యతలను మాత్రమే ఇస్తామని చెబుతున్నా, భవిష్యత్తులో వచ్చే చిక్కులను దృష్టిలో ఉంచుకుని ఇన్వెస్టర్లు వెయిట్ అండ్ సీ ధోరణిని అవలంబిస్తున్నారు.మరోవైపు, టెండర్ల ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోయినా, పీపీపీ విధానంపై వెనక్కు తగ్గేది లేదని ఏపీ ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేసిన అనంతరం, మెడికల్ కాలేజీల నిర్వహణ భారం ప్రభుత్వంపై పడకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది. దీనికి తోడు, కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ ప్రాజెక్టులకు అండగా నిలుస్తోంది. ఇటీవల కేంద్రం పీపీపీ ప్రాజెక్టులకు దీర్ఘకాలిక రుణ సహాయం అందించేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో, ఏపీ సర్కార్ మరింత ఉత్సాహంగా ఉంది. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక వెసులుబాటుతో మరిన్ని ప్రాజెక్టులను ఇదే బాటలో నడిపించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే, ప్రస్తుత టెండర్ల వైఫల్యం ప్రభుత్వానికి ఒక హెచ్చరికలా మారింది.మొత్తానికి ఏపీ మెడికల్ కాలేజీల పీపీపీ వ్యవహారం ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఆదోని టెండర్ వేసిన అసలు సంస్థ ఎవరనేది బయటకు వస్తే గానీ ఈ మిస్టరీ వీడదు. మరోవైపు, మిగిలిన కాలేజీల కోసం ప్రభుత్వం నిబంధనలు సడలించి మళ్లీ టెండర్లు పిలుస్తుందా? లేక ప్రతిపక్షాల డిమాండ్ మేరకు ప్రభుత్వమే సొంతంగా నిర్వహిస్తుందా? అనేది వేచి చూడాలి. ఏది ఏమైనా, పేదలకు అందాల్సిన వైద్యం, విద్యార్థులకు అందాల్సిన విద్య ఈ రాజకీయ, వాణిజ్య చదరంగంలో నలిగిపోకూడదన్నదే సామాన్యుడి ఆకాంక్ష.

# జగన్ ఎఫెక్ట్.. ఆసక్తి చూపని ఇన్వెస్టర్లు



**విజయవాడ, డిసెంబర్ 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల నిర్వహణను పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కాలేజీలను ఎవరైనా తీసుకుంటే ఊరుకునేది లేదంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఇదే ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మెడికల్ కాలేజీల టెండర్లకు స్పందన కరువవ్వడం వెనుక ఈ కారణాలు పనిచేసినట్లు కనిపిస్తోంది. ఆదోని, మార్కాపురం, పులివెందుల, మదనపల్లె మెడికల్ కాలేజీల నిర్వహణ కోసం ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆహ్వానించిన టెండర్లకు పారిశ్రామిక వర్గాల నుంచి స్పందన కరువైంది.ప్రభుత్వం రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ, కేవలం ఆదోని మెడికల్ కాలేజీకి మాత్రమే 'కిమ్స్' సంస్థ నుంచి బిడ్ దాఖలైంది. మిగిలిన మూడు కీలకమైన కాలేజీలను చేపట్టేందుకు ఒక్క సంస్థ కూడా ముందుకు రాలేదు. మార్కాపురం, పులివెందుల, మదనపల్లె కాలేజీలను తీసుకునేందుకు ఒక్క సంస్థ కూడా ముందుకు రాకపోవడం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తి కావచ్చిన ఈ కాలేజీలను ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి.ఈ వ్యవహారంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. "ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే చూస్తూ ఊరుకోం. వచ్చే ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే, ఈ ఒప్పందాలను రద్దు చేయడమే కాకుండా, ఇందులో భాగస్వాములైన వారిని జైలుకు పంపిస్తాం" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ వార్నింగ్ పెట్టుబడిదారుల నిర్ణయాలపై ప్రభావం చూపిందని విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా భారీ ప్రాజెక్టులు చేపట్టే సంస్థలు రాజకీయ స్థిరత్వం కోరుకుంటాయి. ప్రభుత్వం మారిన ప్రతిసారీ ఒప్పందాలు రద్దవుతుంటే, తమ పెట్టుబడులు రిస్క్‌లో పడతాయని కార్పొరేట్ సంస్థలు భయపడటం సహజం.వచ్చే ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారితే ఈ కాలేజీల భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్న ఇన్వెస్టర్లను వేధిస్తోంది. జగన్ నేరుగా జైలుకు పంపుతామని హెచ్చరించడం సంస్థల ప్రతిష్టకు సంబంధించిన విషయం కావడంతో వారు వెనకడుగు వేసి ఉండవచ్చు. లాభాపేక్షతో నడిచే ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ నిబంధనల మధ్య సమన్వయం కుదరకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. నిర్వహణ వ్యయం కంటే వచ్చే ఆదాయం తక్కువగా ఉంటుందని వారు భావించి ఉండవచ్చు. పులివెందుల, మార్కాపురం వంటి ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ సేవలకు ఎంతవరకు గిరాకీ ఉంటుందనే కోణంలో కూడా సంస్థలు సర్వే చేసుకుని ఉండవచ్చు. ప్రభుత్వ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడంపై కోర్టుల్లో కేసులు పడే అవకాశం ఉందన్న భయం కూడా బిడ్డర్లను నిరుత్సాహపరిచి ఉండవచ్చు.టెండర్లకు స్పందన లేకపోవడం ప్రస్తుత ప్రభుత్వానికి ఒక రకమైన ఎదురుదెబ్బగానే భావించాలి. ఒకవేళ కేవలం ఒక్క బిడ్ మాత్రమే వస్తే, దాన్ని ఖరారు చేయాలా లేక మళ్లీ టెండర్లు పిలవాలా అనే సందిగ్ధంలో ప్రభుత్వం ఉంది. మరోవైపు, ప్రతిపక్షం దీన్ని తమ విజయంగా అభివర్ణిస్తోంది. ప్రజల ఆస్తులను కాపాడటానికే తాము పోరాడుతున్నామని వైసీపీ చెబుతోంది.ఆంధ్రప్రదేశ్ వైద్య వైద్యరంగంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాలు వ్యాపార నిర్ణయాలను ఏ స్థాయిలో ప్రభావితం చేస్తాయో నిరూపిస్తున్నాయి. జగన్ హెచ్చరికలు కేవలం రాజకీయ ప్రసంగాలు మాత్రమే కాదని, అవి క్షేత్రస్థాయిలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాన్ని మార్చగలిగాయని ఈ టెండర్ల ఫలితాలు సూచిస్తున్నాయి. రానున్న రోజుల్లో ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకుంటుందా లేదా మరింత పట్టుదలతో ముందుకు వెళ్తుందా అనేది చూడాలి.

# పరుగుల పెడుతున్న రాఫ్ట్ ఫౌండేషన్ పనులు

**విజయవాడ, డిసెంబర్ 27, పెన్ పవర్:** నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర హైకోర్టు శాశ్వత భవన నిర్మాణానికి సంబంధించి అత్యంత కీలకమైన రాఫ్ట్ ఫౌండేషన్ పనులను పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆయన ఈ పనులకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు నిలిచిపోయాయని, ఇప్పుడు మళ్లీ రెట్టింపు వేగంతో రాజధానిని నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ రూపొందించిన అద్భుతమైన డిజైన్‌తో ఈ హైకోర్టు భవనం రూపుదిద్దుకుంటోంది. మొత్తం బేస్‌మెంట్, గ్రౌండ్ , 7 అంతస్తుల విధానంలో ఐకానిక్ భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. సుమారు 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో , 52 కోర్టు హాల్స్‌తో ఈ భవనం నిర్మితమవుతోంది. 2, 4, 6 అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉండగా, 8వ అంతస్తులో ప్రధాన న్యాయమూర్తి కోర్టును ఏర్పాటు చేయనున్నారు. ఈ భారీ భవనం కోసం దాదాపు ₹45,000 టన్నుల స్టీల్‌ను వినియోగిస్తుండటం విశేషం.ఈ భవన నిర్మాణంలో రాఫ్ట్ ఫౌండేషన్ అనేది అత్యంత కీలకం. సాధారణంగా చిన్న భవనాలకు విడివిడిగా పిల్లర్లు వేస్తారు. కానీ, హైకోర్టు వంటి భారీ భవనాలు, ఐకానిక్ స్ట్రక్చర్స్ నిర్మించేటప్పుడు భవనం మొత్తం బరువును నేల అంతటా సమానంగా పంపిణీ చేయడానికి ఒక పెద్ద కాంక్రీట్ స్లాబ్‌ను పునాదిగా వేస్తారు. దీనినే 'రాఫ్ట్' లేదా 'మ్యాట్' ఫౌండేషన్ అంటారు. నేల స్వభావం మెత్తగా ఉన్నప్పుడు లేదా భవనం బరువు విపరీతంగా ఉన్నప్పుడు, భవనం కుంగిపోకుండా ఉండటానికి ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఇది భవనానికి అపారమైన స్థిరత్వాన్ని , పటుత్వాన్ని ఇస్తుంది.రాజధానిలో నిర్మిస్తున్న 7 ఐకానిక్ భవనాల్లో హైకోర్టు ఒకటి. దీనిని 2027 చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోవడంతో వ్యయం పెరిగిందని, అయినప్పటికీ వెనకడుగు వేయకుండా ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు. రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభం కావడంతో, ఇకపై భవనం పనులు వేగంగా జరుగుతాయని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.

# అనాధగా మారిన నాయుడు ఫ్యామిలీ

**చిత్తూరు, డిసెంబర్ 27 పెన్ పవర్:** మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు నాయుడు కుటుంబం రాజకీయంగా అనాధగా మారింది. చిత్తూరు మాజీ ఎంపీగా, టీటీడీ ఛైర్మన్ గా ఆదికేశవులు నాయుడు ఒకప్పుడు రాజకీయాలను శాసించారు. కానీ ఆయన మృతి తర్వాత ఆ కుటుంబం రాజకీయంగా ఇబ్బందులు పడుతుంది. ఒక హత్య కేసులో డీకే ఆదికేశవులు నాయుడు కుమార్తె, కుమారుడిని ఇప్పుడు సీబీఐ అరెస్ట్ చేయడం రాజకీయంగా సంచలనంగా మారింది. సీబీఐ అధికారులు డీకే ఆదికేశవులు నాయుడు కుమార్తె కల్పజ, కుమారుడు డీఏ శ్రీనివాస్ లను బెంగళూరులో అరెస్ట్ చేశారు. బెంగళూరులోని వారి నివాసంలో అరెసట్ చేసిన సీబీఐ అధికారులు తర్వాత వారిని విచారించి జైలుకు తరలించారు.ఈ ఇద్దరిపై నేరపూరిత కుట్ర, మోసం, ఫోర్జరీ, సాక్షాలను చెరిపేయడం వంటి ఆరోపణలను వీరిద్దరూ ఎదుర్కొంటున్నారు. వీరిద్దరితో పాటు కర్ణాటక మానవహక్కుల కమిషన్ డీఎస్పీ మోహన్ కూడా అరెస్టయిన వారిలో ఉండటం విశేషం. 2019 నాటి కేసు వీరి మెడకు చుట్టుకుంది. డీకే ఆదికేశవులు నాయుడు రఘునాథ్ మృతిచెందిన తర్వాత వీరిపై అనేక ఆరోపణలు వచ్చాయి. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఎంట్రీ ఇచ్చింది. రఘునాథ్ ఆదికేశవులు నాయుడు ఆస్తులకు బినామీగా ఉన్నారని భావించి ఆస్తులను తమ పేరిట బదిలీ చేయాలని వీరు వత్తిడి తేవడంతో ఆయన కొన్ని ఆస్తులను బదలాయించారు. మిగిలిన విషయంలో అవి తనవేనని చెప్పినా నమ్మలేదని, ఈ సమయంలోనే రఘునాథ్ అనుమానాస్పద మృతితో బాధితుల ఫిర్యాదు మేరకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగి వీరిని అరెస్ట్ చేసింది.

## కోనసీమలో ఓఎన్టీసీ డ్రిల్లింగ్

**కాకినాడ, డిసెంబర్ 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్‌షోర్ చమురు గ్యాస్ డ్రిల్లింగ్‌కు షరతులతో కూడిన ఎన్‌వోసీ జారీ చేసింది. కృష్ణా జిల్లాలో 20 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ మంజూరు చేశారు. డిస్కవర్డ్ స్మాల్‌ఫీల్డ్ పాలసీ 2018 కింద ఇప్పటికే వేదాంతకు అనుమతులు ఇచ్చారు. ఈ క్రమంలో మొత్తం 35 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ కోసం వేదాంత ధరఖాస్తు చేసుకోగా.. 20 చోట్ల మాత్రమే ఎన్‌వోసీ మంజూరు చేశారు. వేదాంత లిమిటెడ్ (కెయిర్న్ ఆయిల్ & గ్యాస్ డివిజన్) సంస్థకు 'డిస్కవర్డ్ స్మాల్ ఫీల్డ్ పాలసీ 2018' కింద అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రతిపాదిత బ్లాక్ మధ్యలో బందరు కాలువ వెళ్తున్నందున.. ఆన్షోర్ ఆయిల్, గ్యాస్ అభివృద్ధి, ఉత్పత్తి కోసం వివిధ గ్రామాల్లోని 35 ప్రదేశాలలో బావులు తవ్వడానికి ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ నుంచి 'అభ్యంతరం లేదని' మంజూరు చేయాలని వేదాంత కోరింది. ఏపీ ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించిన తర్వాత వేదాంతకు 20 బావులు తవ్వడానికి ఎన్‌వోసీ జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని విజయవాడలోని ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్), నీటిపారుదల శాఖ, విజయవాడలోని చీఫ్ ఇంజనీర్, కృష్ణా డెల్టా సిస్టమ్, కృష్ణా జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. ఈ ఎన్‌వోసి కేవలం నీటిపారుదలశాఖకు సంబంధించి మాత్రమే జారీ చేశారు. వేదాంత తమ కార్యకలాపాలు ప్రారంభించే ముందు.. అన్ని సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులను నిబంధనల ప్రకారం పొందాల్సి ఉంటుంది. బందరు కాలువ, కేడీఎస్ కాలువ నెట్‌వర్క్, డ్రైనేజీ నెట్‌వర్క్, చెరువులు, రిజర్వాయర్ల నుంచి నీటిని ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. నీటి వనరులను కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అందుకే ఈ చీూజలో కొన్ని షరతులు విధించారు. బావులు తవ్వేటప్పుడు నీటిపారుదలకు సంబంధించి ఎలాంటి ఆటంకం కలిగించకూడదు. బందరు కాలువ వంటి నేరుగా నీటిని వాడకూడదు. ఈ నిబంధనలు పాటించకపోతే, అనుమతులు రద్దు అయ్యే అవకాశం ఉందివేదాంత సంస్థ తమ కార్యకలాపాలు ప్రారంభించే ముందు, పర్యావరణ, అటవీ, ఇతర సంబంధిత శాఖల నుంచి కూడా కచ్చితంగాఅవసరమైన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాతే, బావుల డ్రిల్లింగ్ మొదలవుతుంది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. దేశీయ చమురు ఉత్పత్తి పెరగడానికి దోహదపడుతుంది అంటున్నారు. అయితే స్థానిక ప్రజల ప్రయోజనాలను, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పనులు జరగాలని అందరూ కోరుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను నీటిపారుదల శాఖతో పాటుగా కృష్ణా జిల్లా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షిస్తారు.

## భువనేశ్వరి పొలిటికల్ ఎంట్రీ ఊహాగానాలు

**తిరుపతి, డిసెంబర్ 27, పెన్ పవర్:** నారా భువనేశ్వరి. పరిచయం అక్కర్లేని పేరు ఇది. నందమూరి తారక రామారావు కుమార్తెగా, చంద్రబాబు నాయుడు సతీమణిగా సుపరిచితులు ఆమె. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఆమె రాజకీయ పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా తన భర్త ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పర్యటనలు చేస్తుంటారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బిజీగా మారిన నేపథ్యంలో తరచు అక్కడ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్నారు భువనేశ్వరి. చాలా ఏళ్లుగా కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే అక్కడ సొంత నివాసం కూడా లేదని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు చేసేవారు. దానికి చెక్ చెబుతూ కుప్పంలో సొంత ఇంటిని ఏర్పాటు చేసుకున్నారు చంద్రబాబు. భువనేశ్వరి తరచు అక్కడకు వెళ్తూ పార్టీ పరిస్థితిని తెలుసుకుంటూ ఉంటారు. మొన్ననే ఆమె కుప్పం వెళ్లి వచ్చారు. తాజాగా తన తండ్రి సొంత గ్రామం నిమ్మకూరులో పర్యటిస్తున్నారు భువనేశ్వరి. దీంతో ఆమె వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే మరోవైపు మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి విషయంలో సైతం ఇటువంటి ప్రచారం వచ్చింది. దానిపై ఆమె క్లారిటీ ఇచ్చారు కూడా.స్వర్గీయ నందమూరి తారక రామారావుసొంత గ్రామం నిమ్మకూరు. కృష్ణాజిల్లాలోని పామర్రు మండలంలో ఉంటుంది ఈ గ్రామం. అయితే తరచూ నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులు ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. గతంలో నందమూరి బాలకృష్ణ సైతం ఈ గ్రామాన్ని సందర్శించారు. తాజాగా నారా భువనేశ్వరి ఆ గ్రామాన్ని సందర్శించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంతో తమకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామస్తులతో మమేకమయ్యారు. వారితో ముచ్చటించారు. నారా భువనేశ్వరి రాకతో గ్రామంలో సందడి నెలకొంది. అయితే తరచూ ఇలా భువనేశ్వరి పర్యటనలు చేస్తుండడంతో పొలిటికల్ ఎంట్రీ పై రకరకాల చర్చ నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చంద్రబాబు అరెస్టయ్యారు. ఆ సమయంలో నారా భువనేశ్వరి ధైర్యంతో ముందుకు సాగారు. చంద్రబాబును 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచారు. ఆ సమయంలో భువనేశ్వరి రాజమండ్రిలోనే ఉండిపోయారు. తన భర్తను అకారణంగా అరెస్టు చేశారంటూ నాడు భువనేశ్వరి న్యాయం గెలవాలి అంటూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశారు. అయితే అంతవరకు ఆమె రాజకీయ వేదికలను పంచుకోవడం లేదు. కానీ భర్త ఇబ్బందుల్లో ఉండడంతో ఆమె బయటకు రావడం తప్పలేదు. వాస్తవానికి భువనేశ్వరి మంచి వ్యాపారవేత్త. చంద్రబాబు హెరిటేజ్ సంస్థలను ఏర్పాటు చేసి రాజకీయాల్లోకి వచ్చేసారు. ఆ కంపెనీల బాధ్యతను సుదీర్ఘకాలం చూశారు భువనేశ్వరి. బ్రాహ్మణి రావడంతో పూర్తి బాధ్యతలు ఆమెకు అప్పగించి కేవలం మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో మాత్రమే కొనసాగుతున్నారు. అయితే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఆయన స్వగ్రామం నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు భువనేశ్వరి. దీంతో ఆమె కృష్ణా జిల్లా నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె రాజకీయాల్లోకి రారు కానీ.. భర్త ప్రాతినిధ్య వహించే కుప్పం నియోజకవర్గ ప్రజలకు మాత్రం నిత్యం అందుబాటులో ఉంటున్నారు.

## రంగా వారసులు.. వేర్వేరు దారులు...



**విజయవాడ, డిసెంబర్ 27, పెన్ పవర్:** ప్రముఖుల కుటుంబాలు ఐక్యతగా ఉంటేనే చూడాలని అనిపిస్తుంది. ఎవరికి వారు గా ఉంటే ఆ కుటుంబం ఇతరుల వద్ద చులకన కావడం ఖాయం. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వారి పిల్లలు వేరువేరుగా ఉంటున్నారు. రాజకీయ శత్రువులుగా మారారు. తెలంగాణ రాజకీయాల్లో కూడా అటువంటి పరిస్థితి. సోదరుడు కేటీఆర్ ను విభేదించి బయటకు వచ్చేసారు కవిత. రాజకీయాల్లో ఎన్ని రకాల పరిణామాలు నడుస్తున్న ఈ తరుణంలో.. వంగవీటి వారసులు కూడా అదే రకమైన తప్పటడుగులు వేస్తున్నారు. ఈరోజు వంగవీటి మోహన్ రంగా వర్ధంతి. కానీ పిల్లలిద్దరూ వేర్వేరు మార్గాల్లో వెళ్తున్నారు. రంగా రాధా మిత్రమండలి ద్వారా ముందుకు సాగుతున్నారు కుమార్తె ఆశా కిరణ్. తెలుగుదేశం పార్టీలో ఉన్న కుమారుడు రాధాకృష్ణ రూట్ మరోలా ఉంది.రంగా రాధా మిత్రమండలి ప్రారంభంలో చాలా యాక్టివ్ గా ఉండేది. మోహన్ రంగా మరణం సమయంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరిగేవి. క్రమేపి ఆ యాక్టివిటీస్ తగ్గాయి. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రంగా పేరు ప్రముఖంగా వినిపించేది. అయితే ఇప్పుడు అదే రంగా రాధా మిత్రమండలిని క్రియాశీలకం చేస్తున్నారు ఆశా కిరణ్. మరోవైపు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు రాధాకృష్ణ. అయితే ఆశాకిరణ్ సైతం త్వరలో పొలిటికల్ ఎంట్రీ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే వీరిద్దరూ తమ రాజకీయ గమ్యాలపై స్పష్టత ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే ఇద్దరి విషయంలో జరుగుతున్న ప్రచారం వేరేలా ఉంది. కొంత కన్ఫ్యూజన్ కూడా కనిపిస్తోంది.వంగవీటి మోహన్ రంగా వారసులుగా.. తమ నిర్ణయాలను అభిమానులతో పంచుకోవడం ఇప్పుడు ముఖ్యం. ఎందుకంటే వేరువేరు రాజకీయ మార్గాల్లో వెళితే ఆ కుటుంబానికే ఇబ్బంది కరం. అనుకున్నది సాధించలేరు కూడా. పైగా కుటుంబంలోనే ఐక్యత లేదు. ఇంకేం చేస్తారులే అని అభిమానులు కూడా విభజనకు గురయ్యే అవకాశముంది. అందుకే వారి రాజకీయ ఆజెండా, వెళ్లే మార్గాల గురించి క్లారిటీ ఇస్తే బాగుంటుంది. పైగా ఇద్దరూ వేరువేరుగా తమ తండ్రి కార్యక్రమాలను నిర్వహించడం అనేది తప్పుడు సంకేతం. ఆదిలోనే అది ఇబ్బందికర పరిస్థితులకు దారి తీసే అవకాశం ఉంది. ఈరోజు రంగా రాధా మిత్రమండలి ఆధ్వర్యంలో విశాఖ రంగా సేన భారీ బహిరంగ సభ జరగనుంది. ఆశా కిరణ్ లీడ్ తీసుకున్నారు. అయితే వంగవీటి రాధాకృష్ణ వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం విశేషం. ఇలా ముందుకు సాగితే మాత్రం రంగా వారసులకు లాభం కంటే నష్టమే అధికం.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## అమెరికన్ రక్షణ సంస్థలపై చైనా ఆంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాకు చెందిన 20 రక్షణ సంస్థలపై చైనా ఆంక్షలు విధించింది. తైవాన్‌కు 11.1 బిలియన్ల డాలర్ల విలువైన ఆయుధాల అమ్మకాల ప్యాకేజీకి ట్రంప్ ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినందుకు ప్రతిగా చైనా ఈ చర్య తీసుకుంది. తైవాన్ అంశంపై చైనాను రెచ్చగొట్టే ఏ ప్రయత్నానికైనా తీవ్ర ప్రతిస్పందన వుంటుందని చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. అమెరికా తీసుకున్న చర్యను ఖండిస్తూ అమెరికా మిలటరీకి చెందిన 20 సంస్థలపై, 10మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లపై చర్యలు తీసుకోవాలని బీజింగ్ నిర్ణయించింది. ఇటీవల కాలంలో తైవాన్‌కు ఆయుధాలు అందచేసే ప్రక్రియలో వీరందరి పాత్ర వుందని చైనా భావిస్తోంది. తైవాన్‌కు సంబంధించిన చైనా కీలక ప్రయోజనాలను అమెరికా ఎన్నడూ ఉల్లంఘించరాదని, ఇది చైనా-అమెరికా సంబంధాల్లో మొదటి లక్ష్మణరేఖ అని ఆ ప్రకటన పేర్కొంది. ఎవరైనా ఈ రేఖను ఉల్లంఘించాలని భావించినా, లేదా తైవాన్‌పై రెచ్చగొట్టే చర్యలకు దిగినా చైనా కచ్చితంగా దీటుగా స్పందిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. ఒకే చైనా అన్న సూత్రానికి అమెరికా కట్టుబడాలని కోరింది. తైవాన్‌కు ఆయుధాలు అందచేసే ప్రమాదకరమైన చర్యలను నిలిపివేయాలని పేర్కొంది. తైవాన్ జలసంధిలో శాంతి సుస్థిరతలకు భంగం కలిగించరాదని స్పష్టం చేసింది. తైవాన్ వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాలు పంపరాదని పేర్కొంది. దేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతను, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## నైజీరియాపై అమెరికా భీకరదాడులు


**హైదరాబాద్ పెన్ పవర్:** నైజీరియాలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు(ఐఎస్) లక్ష్యంగా అమెరికా భారీగా దాడులు ప్రారంభించింది ఆ దేశంలోని క్రైస్తవులపై జరుగుతున్న హింసను అరికట్టడంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. "నైజీరియాలో ఐఎస్ ఉగ్రవాదులపై యుఎస్ శక్తిమంతమైన దాడులు ప్రారంభించింది. ప్రధానంగా అమాయకులైన క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని దారుణంగా చంపుతున్నవారిపై ఇవి జరిగాయి. ఈ ఊచకోతలు ఆపకపోతే నరకం చూపిస్తానని గతంలోనే హెచ్చరించా. నా హెచ్చరికలను వారు పట్టించుకోలేదు. ఇప్పుడు అనుభవిస్తున్నారు. రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని సహించను" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చనిపోయిన ఉగ్రవాదులతో సహా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు చెబుతున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ హత్యాకాండ కొనసాగితే.. తమ దాడులు కూడా జరుగుతూనే ఉంటాయని హెచ్చరించారు. నైజీరియా అధికారుల అభ్యర్థన మేరకు దాడులు చేసి.. పలువురు ఉగ్రవాదులను అంతం చేశామని అమెరికాకు చెందిన సైన్యాధికారి పేర్కొన్నారు. నైజీరియాలోని ఐఎస్ అనుబంధ వర్గాలు, బోకో హరామ్ అనే తీవ్రవాద సమూహం నుంచి చాలా కాలంగా అభద్రతను ఎదుర్కొంటోంది. 2020లో అమెరికా తొలిసారిగా నైజీరియాను ప్రత్యేక ఆందోళనకర దేశాల జాబితాలో పేర్కొంది. క్రైస్తవులపై జరుగుతున్న హింసను అరికట్టడానికి నైజీరియాలో సైనిక చర్యలకు ప్రణాళిక రూపొందించాలని పెంటగాన్‌ను ఆదేశించినట్లు నవంబరులో ట్రంప్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌పై అమెరికాతో చర్చలు కొనసాగింపు




**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యా, అమెరికా అధికారులు ఫోన్‌లో మాట్లాడుకున్నారని, ఉక్రెయిన్‌పై తమ చర్చలను కొనసాగించేందుకు ఉభయ పక్షాలు అంగీకరించాయని క్రెమ్లిన్ ధృవీకరించింది. అమెరికా నుండి రష్యా ఆర్థిక దూత కిరిల్ దిమిత్రివ్ తీసుకువచ్చిన పత్రాలను మాస్కో విశ్లేషించిన అనంతరం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశాల మేరకు ఈ ఫోన్ సంభాషణ జరిగిందని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ విలేకరులకు తెలిపారు. ఈ ఫోన్ సంభాషణల్లో రష్యా అధ్యక్ష భవన సహాయకుడు యూరి యుష్ కోవ్, పలువురు వైట్‌హౌస్ అధికారులు పాల్గొన్నారని పెస్కోవ్ తెలిపారు. అంత కుమించి వివరాలు వెల్లడించలేదు. గత ఆదివారం ఫ్లోరిడాలోని మియామిలో అమెరికా అధికారులతో సమావేశం జరిపిన అనంతరం దిమిత్రివ్ ఈ శాంతి ప్రణాళికను అందచేశారు. అనంతరం దిమిత్రివ్ అందచేసిన ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను మాస్కో విశ్లేషించిందని క్రెమ్లిన్ తొలుత వెల్లడించింది. ఈ నెల 28న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవుతానని, ఉక్రెయిన్‌కు ఇచ్చే భద్రతా హామీలపై ఇరువురం చర్చలు జరుపుతామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. చర్చించాల్సిన 20 సూత్రాల ప్రణాళిక దాదాపు 90శాతం సిద్ధమైందన్నారు. యుద్ధాన్ని ముగించే ప్రణాళికలో భాగంగా ఉక్రెయిన్ తూర్పు పారిశ్రామిక ప్రాంతం నుండి బలగాలను ఉపసంహరించుకోవడానికి తాను సుముఖంగా వున్నట్లు జెలెన్స్కీ తెలిపారు. రష్యా కూడా ఆ ప్రాంతం నుండి వెనక్కి మళ్ళాలని, దాన్ని నిస్సైనికీకరణ మండలంగా ప్రకటించాలని సూచించారు. శాంతి చర్చల్లో పురోగతి నెమ్మదిగా, నిలకడగా వుందని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జకరోవా గురువారం చెప్పారు.

## టొరంటోలో వర్సిటీ సమీపంలో
## భారత విద్యార్థి హత్య



**హైదరాబాద్ పెన్ పవర్:** టొరంటో యూనివర్సిటీ క్యాంపస్‌కు సమీపంలో భారతీయ విద్యార్థిని మంగళవారం కాల్చి చంపారు. కాగా బాధితుడిని శివాంక్ అవస్తి (20)గా పోలీసులు బుధవారం గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మంగళవారం రాత్రి 3.30గంటల ప్రాంతంలో నేలపై గాయపడిన వ్యక్తి ఒకరు పడి వున్నట్లు పోలీసులకు సమాచారం అందింది, వెంటనే అక్కడకు వెళ్ళి చూడగా తపాకీ కాల్పులతో ఒక వ్యక్తి పడిపోయాడని, ఆ వ్యక్తి అక్కడికే మరణించాడని ధృవీకరించినట్లు డ్యూటీ ఇన్‌స్పెక్టర్ జెఫ్ అలింగ్టన్ విలేకర్లకు తెలిపారు. అసలు ఏం జరిగిందో తెలుసు కోవడం, వారి కుటుంబానికి సమాచారం తెలియచేయడం పై తాము తక్షణం దృష్టి కేంద్రీకరించామని చెప్పారు. అక్కడ అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని, పైగా నిందితుడు కూడా పారిపోయాడని పోలీసులు తెలిపారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సాయమందించడానికి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకోవడానికి సిద్ధంగా వున్నట్లు భారత కాన్సులేట్ కార్యాలయం ఎక్స్ పోస్టులో తెలిపింది.

## పాక్ అణ్వాయుధాలు కలవరపెడుతున్నాయి



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ అణ్వాయుధాల విస్తరణపై రెండు దశాబ్దాల క్రితం అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌తో జరిగిన సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆందోళన వ్యక్తం చేసిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ 2001–2008 నాటి వివరాలను బహిర్గతం చేసింది. దీని ప్రకారం..2001లో స్లోవేనియాలో జరిగిన ఓ సమావేశానికి పుతిన్, నాటి అమెరికా అధ్యక్షుడు బుష్ హాజరయ్యారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా.. పాక్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని నాడు బుష్‌ను పుతిన్ ప్రశ్నించారు. "అది అణ్వాయుధాలు కలిగిన సైనిక ప్రభుత్వం. అక్కడ ప్రజాస్వామ్యం లేదు. పశ్చిమ దేశాలు దానిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉంది" అని రష్యా అధ్యక్షుడు పేర్కొన్నారు. పాక్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు లేవనెత్తారు. ఇరాన్ అణు కార్యక్రమంలో పాక్ యురేనియాన్ని గుర్తించామని 2005లో జరిగిన మరో భేటీలో బుష్ వద్ద పుతిన్ ప్రస్తావించారు. పాక్ అణుపితామహుడు అబ్దుల్ ఖాదిర్ ఖాన్ కార్యకలాపాలు బయటపడిన తర్వాత ఆ దేశంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చామని, ఖాన్‌తో పాటు అతడి అనుచరులను నిర్బంధించేలా చేశామని నాడు బుష్ వెల్లడించారు.

# భారత శిక్షాస్మృతి సృష్టికర్త

**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్ మెకాలే.. ఈ పేరు వినగానే వెంటనే స్ఫురణకు వచ్చేది భారత దేశంలో ఆంగ్ల విద్యకు పునాది వేసిన వ్యక్తి. కానీ చాలా మందికి తెలియని విషయం...మెకాలే భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ 1860) సృష్టికర్త అని. ఆయన లా కమిషన్ ఛైర్మన్‌గా నేటికీ చెక్కుచెదరని మూల రూపం గల ఐపిసి చిత్తు ప్రతి తయారు చేయబడిందని. 19వ శతాబ్దపు కవి, చరిత్రకారుడు, రాజనీతివేత్త, లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (1800 అక్టోబరు 25..1859 డిసెంబర్ 28) వర్ధంతి సందర్భంగా, ఇండియన్ పీనల్ కోడ్ పూర్వాపరాలను తెలుసుకుందాం.1830కి ముందు, భారతదేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్లు.. బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అమలు జరిగేది. లార్డ్ మెకాలే, నాటి "ఫ్రెంచి పీనల్ కోడ్", "లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా" అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తుప్రతి'ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతిని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆనాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్–కౌన్సిల్‌కి నివేదించినా,1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. లార్డ్ మెకాలే తయారుచేసిన 'చిత్తు ప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీ లించి, పరీక్షించాడు. అయన సుదీర్ఘ పరిశీలన తర్వాత ఇండి యన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన 45వ చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలులోకి వచ్చింది. మొట్ట మొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమా యిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే). మొదటి ఇండియన్ పీనల్‌కోడ్ 1862 సంవత్సరంలో, అమలులోకి వచ్చింది. నాటినుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాలలోను,విద్యాపరంగా, వైజ్ఞానికంగా, అనేక రంగాలలో,అనేక రకాలుగా జరిగిన సమస్తమైన మార్పుల ప్రాతిపదికగా భారతీయ శిక్షాస్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది.అందుకు గృహ హింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. మన భారతీయ శిక్షాస్మృతి లో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం చట్టాలు మరో ఉదా హరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షాస్మృతిలో లేవు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా పాకిస్తాన్

తన దేశంలో అమలు చేసింది. దాని పేరు "పాకిస్తాన్ పీనల్ కోడ్" (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా "బంగ్లాదేస్ పీనల్ కోడ్" పేరుతో అమలు చేసింది. బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక(నాటి సిలోన్), మలేసియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా అమలు చేస్తున్నాయి. ఇండియన్ పీనల్‌కోడ్ జమ్ముకాశ్మీర్లో కూడా అమలులో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. "రన్‌బీర్ పీనల్ కోడ్" (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే, 1859 డిసెంబరు 28న, తన 59వ ఏట, మరణించిన క్రమంలో తన కృషి సాకారమై , చట్టమై, అమలు జరగటం చూడనే లేదు.నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయశాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. 161 ఏళ్లల్లో మార్పులు ఎన్ని వచ్చినా, శిక్షాస్మృతి చెక్కు చెదరకుండా ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి అమోఘం. మేధస్సు అద్భుతం. ఆయన కృషి అనితర సాధ్యం.

# వందేమాతరం... స్వాతంత్ర్య ఉద్యమం రణన్నినాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** వందేమాతరం...అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదం. ఒకనాడు ఏ ఇరువురు భారతీయులు కలిసినా వందేమాతరం అంటూ అభివాదం చేసుకోవడం, వందేమాతరం బ్యాడ్జీలు ధరించడం, లాంటి చర్యల వలన 1905–11 మధ్య జరిగిన ఈ ఉద్యమానికి వందేమాతరం ఉద్యమం అనే పేరు సార్థకం అయింది.1896 డిసెంబర్ 28న రహీంతుల్లా ఎం. సయానీ అధ్యక్షతన నిర్వహించిన కలకత్తా కాంగ్రెసు సభల్లో వందేమాతరం గీతాన్ని తొలిసారి పాడారు. ఆనంద మఠం నవలని భారతదేశ చారిత్రక నవలలల్లో అత్యంత ప్రధానమైనదని భావిస్తారు. రామకృష్ణ పరమహంస సమకాలీనులు, ఆయన సన్నిహిత మిత్రులు అయిన బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ ఆనంద్‌మఠ్ రచించారు. వందేమాతరంను ఎన్నో ఏళ్ల ముందే ఆయన ఒక కవిత రూపంలో రాశారు. అయితే తర్వాత ప్రచురితమైన ఆనంద్‌మఠ్ నవలలో దానిని భాగం చేశారు. అది అలా దేశవ్యాప్తంగా జాతీయ వాదానికి ప్రతీకగా మారిపోయింది. గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి బాణీని సిద్ధం చేశారు. వందేమాతరం జనాదరణ చాలా వేగంగా పెరుగుతూ వచ్చింది. బంకించంద్ర ఈ నవలని బెంగాలీలో రాయగా, తరువాత ఇతర భాషలలోనికి అనువదించ బడింది. ఈ నవలలో ఉపయోగించిన వందేమాతరం గీతాన్ని 1896 కాంగ్రెస్ మహాసభల సందర్భంగా రవీంద్రనాథ్ టాగోర్ ఆలపించారట. తరువాత వందేమాతరం ఎంతో ప్రఖ్యాతి చెందింది. స్వాతంత్ర్య సంగ్రామంలో జాతీయవాద నినాదంగా వాడబడింది. స్వాతంత్ర్యానంతరం భారత జాతీయగేయంగా ప్రభుత్వం వందేమాతరాన్ని స్వీకరించింది. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన మొదటి ప్రజా ఉద్యమం వందేమాతర ఉద్యమం. బంకిం చంద్రచటర్జీ రచించిన వందేమాతర గీతం ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చింది. అందువల్ల దీన్ని వందేమాతర ఉద్యమం అన్నారు. లండన్ టైమ్స్, మాన్‌చెస్టర్ గార్డియన్ లాంటి విదేశీ పత్రికలు కూడా బెంగాల్ విభజనను నిరసిస్తూ వార్తలు ప్రచురించాయి.అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ కర్జన్ 1905 జూలై 7న, 'పరిపాలనా సౌలభ్యం' పేరిట బెంగాల్ ను రెండు రాష్ట్రాలుగా విభజించాడు. భారతీయులు వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఉద్యమించారు. దీన్నే 'వందేమాతరం ఉద్యమం' అని వ్యవహరించారు. ఉద్యమం లో పాల్గొన్నవాళ్ళు సామూహికంగా బంకిం చంద్ర చటర్జీ వ్రాసిన వందేమాతరం గీతాన్ని గానం చేసేవారు. వందేమాతర ఉద్యమం బెంగాల్‌కు పరిమితం కాకుండా దేశ వ్యాప్తమైంది. మొదట్లో ఈ ఉద్యమం సురేంద్రనాథ్ బెనర్జీ వంటి మితవాదుల నేతృత్వంలో జరిగినా క్రమంగా అతివాద, తీవ్రవాద నాయకత్వానికి మరలింది. ఈ ఉద్యమాన్ని బెంగాల్ నుంచి దేశవాప్తంగా ప్రచారం చేయడంలో బిపిన్ చంద్రపాల్ ప్రముఖ పాత్ర పోషించాడు. ఈయన మద్రాస్, ఆంధ్ర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించాడు. ఈ ఉద్యమ కాలంలోనే ట్యుటికోరిన్ (మద్రాస్)లో స్వదేశీ స్టీమ్ నేవిగేషన్ కంపెనీని స్థాపించారు. అక్కడ ఈ ఉద్యమాన్ని సుబ్రమణ్య అయ్యర్, చిదంబర పిళ్లె విస్తృతం చేశారు. ఆంధ్ర ప్రాంతంలో కొండా వెంకటప్పయ్య, పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు నేతృత్వం వహించారు. పంజాబ్‌లో భగత్‌సింగ్ మేనమామ అజిత్ సింగ్ అంజుమాన్ మెహబత్ వాటన్ అనే సంస్థను, భారతమాత అనే పత్రికను నడిపి ఉద్యమాన్ని విస్తరించారు. ఉద్యమంలో భాగంగా విదేశీ వస్తువులను, బ్రిటిష్ యాజమాన్యంలో ఉన్న విద్యాలయాలను బహిష్కరించారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఉద్యమంలో హిందువులు, ముస్లింలు ఐక్యతతో పాల్గొన్నారు. బహిష్కరణోద్యమం జరుగుతున్న సమయంలోనే నాయకులు నిర్మాణాత్మక ఆలోచనలతో స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించారు. బంకిమ్ కేవలం రచయిత మాత్రమే కాదు, ఆయన ఒక ప్రభుత్వ అధికారి కూడా. ఎన్నో ఉన్నత ప్రభుత్వ పదవుల్లో ఆయన ఉన్నారు. 1881లో ప్రభుత్వ సేవల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన తండ్రి కూడా ప్రభుత్వ అధికారిగా పని చేశారు. 1894 ఏప్రిల్లో బంకిమ్ చంద్ర మరణించారు. తర్వాత 12 ఏళ్లకు విప్లవకారుడు బిపిన్ చంద్రపాల్ ఒక రాజకీయ పత్రిక ప్రచురించడం ప్రారంభించారు. దానికి ఆయన "వందేమాతరం" అనే పేరు పెట్టారు. లాలా లాజ్‌పత్ రాయ్ కూడా అదే పేరుతో ఒక జాతీయవాద పత్రికను ప్రచురించారు. స్వతంత్ర భారతదేశం కోసం కొత్త రాజ్యాంగం రాస్తున్నప్పుడు వందేమాతరంను జాతీయ గేయంగా స్వీకరించలేదు, దానికి జాతీయగీతం హోదా కూడా దక్కలేదు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ వందేమాతరం గీతాన్ని స్వతంత్ర భారత దేశం జాతీయ గేయంగా స్వీకరించడానికి వెనకాడారు. స్వయంగా వెళ్లి రవీంద్రనాథ్ ఠాగూర్‌ను కలిసిన నెహ్రూ వందేమాతరం గీతాన్ని స్వాతంత్రోద్యమం మంత్రంగా చేయడానికి ఆయన అభిప్రాయం కోరారు. బంకిమ్ చంద్ర కవితలను, ఆయన దేశభక్తిని రవీంద్రనాథ్ ఠాగూర్ అభిమానించేవారు.వందేమాతరంలోని మొదటి రెండు శ్లోకాలను బహిరంగంగా పాడవచ్చని నెహ్రూకు ఆయన చెప్పారు. రాజ్యాంగబద్ధంగా సభ అధ్యక్షుడు, భారత తొలి రాష్ట్రపతి అయిన రాజేంద్ర ప్రసాద్ 1950, జనవరి 24న వందేమాతరం గీతానికి జాతీయ గేయం హోదా ఇస్తున్నట్టు ప్రకటించారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు..! స్పందించిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న వరుస దాడులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. అల్లరి మూకలు హిందువులను లక్ష్యంగా చేసుకుని హింసాత్మక దాడులకు పాల్పడుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో భారత్ ఈ ఘటనలను తీవ్రంగా ఖండించింది. ఈ దాడులు అత్యంత ఆందోళనకరమని పేర్కొన్న కేంద్ర విదేశాంగ శాఖ, బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత అక్కడి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. అలాగే బంగ్లాదేశ్‌లో పారదర్శకంగా, న్యాయంగా ఎన్నికలు జరగాలని భారత్ కోరుకుంటోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు సహా మైనారిటీలపై కొనసాగుతున్న శత్రుత్వం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై 2,900 కి పైగా హింస సంఘటనలు నమోదు అయినట్లు తెలిపారు. అదేవిధంగా హెచ్–1బీ వీసాల అంశాన్నీ ప్రస్తావించిన జైస్వాల్, ఈ విషయంపై అమెరికాతో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకూ అదుపు తప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల దీపూ చంద్రదాస్ అనే హిందూ యువకుడిని దారుణంగా కొట్టి హత్య చేసి, అనంతరం చెట్టుకు వేలాడదీసి దహనం చేసిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన మరువకముందే మరో హిందూ యువకుడిపై దాడి జరిగి మృతి చెందిన సంఘటన తాజాగా వెలుగుచూసింది. రాజ్‌బరి జిల్లాలో బుధవారం రాత్రి అమృత్ అనే హిందూ యువకుడిని విచక్షణారహితంగా కొట్టి చంపినట్లు స్థానిక మీడియా 'డెయిలీ స్టార్' వెల్లడించింది. డబ్బు వసూళ్లకు పాల్పడ్డాడనే ఆరోపణలతో గ్రామస్తులు అతనిపై దాడి చేశారని పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలతో అమృత్ తుదిశ్వాస విడిచినట్లు సమాచారం.

## ఎర్రకోట ఘటనలో 40కిలోల పేలుడు పదార్థాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** గత నెలలో ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అది ఉగ్రదాడిగా నిర్ధారణ కావడం, దాడి వెనుక డాక్టర్లహస్తం ఉందని తేలడంతో దేశమంతా ఉలిక్కిపడింది. తాజాగా ఎర్రకోట పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ పేలుడు ఘటనలో సుమారు 40 కిలోల పేలుడు పదార్థాలను వాడినట్లుగా తెలిపారు. ఢిల్లీలో యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్ 2025ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్ పోలీసులు ఈ కేసు దర్యాప్తును అద్భుతంగా చేశారని, పేలుడుకు ముందే మూడు టన్నుల పదార్థాలను స్వాధీనం చేసుకుని, నిందితుల్ని ఢిల్లీ పేలుడుకు ముందే అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. కేంద్రం.. వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం మోపేందుకు కొత్త ప్రణాళికను తీసుకువస్తుందని, అత్యంత ముఖ్యమైన ఏటీఎస్ విధానాన్ని వీలైనంత త్వరగా దేశమంతా అమలు చేయాలని అన్ని రాష్ట్రాల డీజీపీలకు సూచించారు. కేంద్ర సంస్థలు, రాష్ట్ర పోలీసులు ఈ సాంకేతికతను వివిధ స్థాయిల్లో సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు.

## మరో కీలక ఘట్టం.. సబ్‌మెరైన్‌లో ప్రయాణించనున్న రాష్ట్రపతి



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో సముద్ర ప్రయాణం చేయనున్నారు. కర్ణాటకలోని కర్వార్ హార్బర్ నుంచి డిసెంబర్ 28న (ఆదివారం) ఈ ప్రయాణం ఉంటుందని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు గోవా, ఝూర?ండ్, కర్ణాటక రాష్ట్రాల్లో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగానే నౌకాదళానికి చెందిన సబ్‌మెరైన్‌లో ఆమె ప్రయాణం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. త్రివిధ దళాల సుప్రీం కమాండర్ హోదాలో సాయుధ దళాల సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించే క్రమంలో ఈ సముద్ర ప్రయాణం జరగనుంది. ఇటీవలే రాష్ట్రపతి ముర్ము సాహసోపేత ప్రయాణాలతో దేశవ్యాప్తంగా ఆకర్షణగా నిలిచారు. రెండు నెలల క్రితం హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్ యుద్ధ విమానంలో గగనవిహారం చేశారు. అంతకు ముందు 2023 మే 8న అస్సాంలోని తేజ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానంలో ప్రయాణించి, ఈ ఘనత సాధించిన రెండో మహిళా రాష్ట్రపతిగా గుర్తింపు పొందారు. 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్, 2006లో మాజీ రాష్ట్రపతి డా. ఏపీ జె. అబ్దుల్ కలాం కూడా సుఖోయ్–30 యుద్ధ విమానాల్లో ప్రయాణించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ముర్ము తాజా సబ్‌మెరైన్ ప్రయాణం నౌకాదళ శక్తిని చాటిచెప్పే మరో కీలక ఘట్టంగా నిలవనుంది.

## ఢిల్లీలో మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరిన గాలి కాలుష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుంది. ఇదివరకు నమోదైన కాలుష్యంతో పోలిస్తే రెండు మూడు రోజుల నుండి తక్కువ కాలుష్య స్థాయిలు నమోదవ్వగా తాజాగా మళ్లీ కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నేడు రాజధాని నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400కిపైగా నమోదైంది. దీంతో ఢిల్లీని పొగమంచు కప్పేసింది. పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. పలు రైళ్లు, విమానాల రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడింది. దీంతో ఆలస్యంగా నడవనున్నాయి. ఇక కాలుష్యం కోరల్లో నుండి బయటపడేందుకు ఢిల్లీ ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది మార్చి నాటికి వాహనాలను పరీక్షించేందుకు రెండు కొత్త ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు, నవంబర్ నాటికి ఐదు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ప్రారంభించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఢిల్లీలోని ఝుల్ఝులిలో ఉంది. ఇది ఏడాదికి 70వేల వాహనాలను పరీక్షించే సమార్థ్యం కలిగి ఉంది. ఈ ఏడాది సీఎం రేఖ గుప్త రెండు టెస్టింగ్ కేంద్రాలను ప్రారంభించారు.

## అగర్‌బత్తీల తయారీకి  కొత్త బీఐఎస్ ప్రమాణాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలోనే అతిపెద్ద 'అగరబత్తి' ఉత్పత్తిదారు, ఎగుమతిదారుగా దేశీయ తయారీలో కొన్ని క్రిమిసంహారక రసాయనాలను నిషేధించడం కోసం కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొత్త నాణ్యతా ప్రమాణాలను విడుదల చేసింది. అగరబత్తీల తయారీలో హానికరమైన రసాయనాలను వాడకుండా నిషేధించింది. వినియోగదారుల భద్రతతో పాటు పర్యావరణంపై పడే ప్రభావం, గాలి నాణ్యత, సువాసన, కెమికల్స్‌పై అంతర్జాతీయ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) ఐఎస్19412:2025 ప్రమాణాలను తెచ్చింది. కొత్త ప్రమాణాలకు అనుగుణంగా అగరబత్తీలు ఉండటంతో పాటు బీఐఎస్ హాల్‌మార్క్ ద్వారా వినియోగదారులు అగరబత్తీలను కొనే సమయంలో నమ్మకమైన సమాచారం చూసి కొంటారని కేంద్ర వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇదే సమయంలో బీఐఎస్ ప్రమాణాలకు సంబంధించి అగరబత్తీలు, ధూప సామగ్రి తయారీలో ఉపయోగించడానికి నిషేధించబడిన పదార్థాల జాబితాను పేర్కొంది. అలెత్రిన్, పెర్మెత్రిన్, సైపర్‌మెత్రిన్, డెల్టామెత్రిన్, ఫిప్రొనిల్ లాంటి రసాయనాలను వాడొద్దని వాడొచ్చని స్పష్టం చేసింది. డైఫినైలమైన్, బెంజైల్ సైనైడ్, ఇథైల్ అక్రిలెట్ వంటి సింథటిక్ సుగంధాలను కూడా ఉపయోగించవచ్చని తెలిపింది. ఈ నిషేధం వల్ల మనదేశంలో తయారయ్యే అగరబత్తీలకు గ్లోబల్ మార్కెట్లో గిరాకీ పెరుగుతునని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం మనదేశంలో అగరబత్తీల పరిశ్రమ రూ. 8 వేల కోట్ల వ్యాపారం జరుగుతోంది.

## సౌదీ అరేబియాలో విమానాశ్రయ ప్రాజెక్టు బిడ్డింగుకు అర్హత సాధించిన జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌదీ అరేబియాలో ప్రతిపాదించిన తైయిఫ్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టు కోసం జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ పోటీ పడనుంది. దాదాపు 800 మిలియన్ డాలర్ల (రూ. 7,200 కోట్ల) విలువైన ఈ ప్రాజెక్టుకు పోటీపడేందుకు జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ అర్హత సాధించినట్లు తెలుస్తోంది. కొన్ని ఇతర సంస్థలతో కలిసి బృందం (కన్సార్షియమ్) గా ఏర్పడి, ఆ విమానాశ్రయ ప్రాజెక్టు చేపట్టడానికి జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ సన్నద్ధం అవుతోంది. ఈ ప్రాజెక్టు లభిస్తే, గల్ఫ్ దేశాల్లో తన కార్యకలాపాలను ఇంకా విస్తరించే అవకాశం కలుగుతుందని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ యాజమాన్యం భావిస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ మనదేశంలోని దిల్లీ, హైదరాబాద్, గోవా విమానాశ్రయాలను నిర్మించి, నిర్వహిస్తోంది. విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణాన్ని చేపట్టింది. ఫిలిప్పీన్స్, ఇండొనేషియాల్లోనూ ఈ సంస్థ విమానాశ్రయాల ప్రాజెక్టులు చేపట్టింది.

## ప్రయోగశాలలో అభివృద్ధి చేసే వజ్రాల వ్యాపారంలోకి టైటన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రయోగశాలలో అభివృద్ధి చేసే వజ్రాల వ్యాపార విభాగంలోకి టైటన్ కంపెనీ అడుగుపెట్టింది. 'బియోన్' బ్రాండుతో ఈ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. 'సహజ వజ్రాలతో పోలిస్తే, ధర తక్కువగా ఉండే ఈ తరహా వజ్రాలతో తయారైన ఆభరణాలకు గిరాకీ పెరుగుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 29న ముంబయిలో బియోన్ బ్రాండుపై ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు' స్టాక్ ఎక్స్ఛేంజీలకు టైటన్ తెలిపింది. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాలతో తయారైన పలు డిజైన్ల ఆభరణాలు ఈ విక్రయ కేంద్రంలో లభ్యమవుతాయని పేర్కొంది. మున్ముందు ముంబయి, దిల్లీల్లో మరిన్ని ఈ తరహా విక్రయ కేంద్రాలను ప్రారంభిస్తామని టైటన్ వివరించింది. 2025లో దేశీయ వజ్రాభరణాల విపణి పరిమాణం 6.2 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 55,674.54 కోట్లు)గా ఉంది. 2028 నాటికి ఇది 12% వార్షిక వృద్ధితో 8.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 77,225.97 కోట్ల)కు చేరొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాభరణాల విభాగం వాటా ఇప్పటివరకు తక్కువగానే ఉన్నప్పటికీ.. రాబోయే రెండేళ్లలో 14% వృద్ధితో 600 మిలియన్ డాలర్ల (రూ. 5,387 కోట్ల)కు చేరే అవకాశం ఉందని వాజిర్ అడ్వయిజర్స్ చెబుతోంది.

## ప్రభుత్వ రంగ సంస్థల్లో భారీగా కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వ రంగ కంపెనీల నియామకాల్లో కాంట్రాక్టు విధానాన్ని మోడీ సర్కార్ భారీగా ప్రోత్సహిస్తోంది. శాశ్వత ఉద్యోగ నియామకాలకు కోత పెడుతూ.. భద్రత లేని కాంట్రాక్టు వ్యవస్థను పెంచుతోంది. దినసరి వేతన కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరగడమే ఇందుకు నిదర్శనం. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ రూపొందించిన రిపోర్ట్ ప్రకారం.. గడిచిన ఐదేళ్లలో ఒక్క ఏడాదిలో మినహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సిపిఎస్‌ఇ)ల్లో రెగ్యూలర్ నియామకాలు భారీగా తగ్గాయి. ఇదే సమయంలో క్యాజువల్, కాంట్రాక్టు ఉద్యోగాల్లో పెరుగుదల చోటు చేసుకుంది. ఒక్క కరోనా ఏడాదిలో మాత్రం కాంట్రాక్టు నియమకాలు తక్కువగా నమోదయ్యాయి. 2025 మార్చి 31 నాటికి మొత్తం 475 సిపిఎస్‌ఇలు ఉండగా అందులో ప్రస్తుతం 291 సంస్థలు కార్యకలాపాలను సాగిస్తున్నాయి. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే ప్రకారం.. 2024-25 అన్ని రంగాల్లోని సిపిఎస్‌ఇలు కలిసి మొత్తం 15.42 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాయి. 2023-24లో ఈ సంఖ్య 15.18 లక్షలుగా ఉంది. దీంతో పోల్చితే నియామకాల్లో కేవలం 1.61 శాతం పెరుగుదల మాత్రమే చోటు చేసుకుంది. ఈ స్వల్ప పెరుగుదలకు కూడా 54,000 మందికి పైగా దినసరి కూలిలు, కాంట్రాక్ట్ కార్మికులను అధికంగా తీసుకోవడమే కారణం. ఇదే సమయంలో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య దాదాపు 30,000 తగ్గడం ఆందోళకరం. ఆర్థిక సంవత్సరం 2022-23 మినహా గత ఐదేళ్లుగా ఇదే వరవడి కొనసాగింది. వేతన ఖర్చులను తగ్గించుకునే పనిలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులకు పెద్దపీట వేస్తోన్నాయి. దీనివల్ల ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్), గ్రాట్యుటీ వంటి చట్టబద్ధమైన చెల్లింపుల భారం ప్రభుత్వ సంస్థలకు తగ్గుతుంది.

# దేశంలో ఎక్కువగా అమ్ముడైన కారు




**హైదరాబాద్ పెన్ పవర్:** కార్ల ధరలు ఇటీవలి కాలంలో భారీగా తగ్గాయని చెప్పొచ్చు. సెప్టెంబరులో చిన్న కార్లపై జీఎస్టీ రేటును కేంద్రం 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. ఇంకా సెస్ కూడా పూర్తిగా తొలగించేసింది. వెంటనే ఈ ప్రయోజనాల్ని కస్టమర్లకు బదిలీ చేస్తూ అన్ని తయారీ కంపెనీలు కూడా ప్రకటించేశాయి. ఇంకా ఇటీవలి పండగ సీజన్ నేపథ్యంలో అదనంగా ఇతర ఆఫర్లను కూడా ప్రకటించాయి. దీంతో అందుబాటు ధరల్లో కొత్త కార్లు లభిస్తున్నాయి. ఇప్పుడు ఇయర్ ఎండ్ నేపథ్యంలో కూడా ఇన్వెంటరీ ఖాళీ చేసుకునేందుకు స్పెషల్ డిస్కౌంట్స్ ప్రకటిస్తున్నాయి. ఇంకా కొంత కాలంగా కార్లు కొనుగోలు చేసే వారు కూడా పెరిగిపోయారు. ధరలు తగ్గడం.. సంపాదన పెరగడం.. సౌకర్యవంతంగా ఉండటం ఇలా పలు కారణాలతో మధ్యతరగతి, సామాన్యులు కూడా కార్లను కొంటున్నారు. అయితే కార్లు కొనుగోలు చేసే ముందు చాలా మందికి తలెత్తే ప్రశ్న ఏ మోడల్ కొనుగోలు చేయాలని. అవును.. జనం ఏది ఎక్కువగా కొంటున్నారు.. ఏ కారులో ప్రత్యేకతలు ఎక్కువగా ఉన్నాయి.. మంచి ఫీచర్లు ఎందులో ఉన్నాయి.. మైలేజి ఏది ఎక్కువ ఇస్తుంది ఇలా అన్నీ గమనించాల్సి ఉంటుంది. మరి 2025లో ఇప్పటివరకు అంటే జనవరి- నవంబర్ మధ్య కాలంలో దేశంలో ఎక్కువగా అమ్ముడైన కారు ఏంటో తెలుసా.? ఇటీవల రికార్డు సేల్స్ జరిగిన.. టాటా నెక్సానో, హ్యుందాయ్ క్రెటానో అనుకుంటో పొరపాటే. ఆసక్తికరంగా మారుతీ సుజుకీ డిజైర్ సెడాన్.. ఈ ఏడాది ఎక్కువగా అమ్ముడుపోయిన కారుగా నిలిచింది. అయితే మొత్తం ప్యాసింజర్ వెహికిల్ సెగ్మెంట్లో చూస్తే ాఖుఎల ఆధిపత్యం కనిపిస్తుంది. వీటి వాటానే 55 శాతంగా ఉంది. అయితే టాప్-10 బెస్ట్ సెల్లింగ్ ప్యాసింజర్ వెహికిల్స్-2025 లిస్టులో ఉన్న ఏకైక సెడాన్ మోడల్ మారుతీ డిజైర్ మాత్రమే. ఇందులో 6 ాఖుఎ లు, రెండు హ్యాచ్‌బ్యాక్స్, ఒక ఎంపీవీ మోడల్ కారు ఉంది. టాప్-10 బెస్ట్ సెల్లింగ్ కార్లలో అతిపెద్ద కార్ మేకర్ మారుతీ సుజుకీ నుంచే 6 ఉన్నాయి. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ నుంచి 2 మోడల్స్ ఉన్నాయి. ఇక మహీంద్రా అండ్ మహీంద్రా నుంచి ఒకటి, హ్యుందాయ్ మోటార్ ఇండియా నుంచి ఒకటి చొప్పున ఉన్నాయి. 2025లో మారుతీ డిజైర్ కార్లు ఏకంగా 1,95,416 యూనిట్లు అమ్ముడుబోయి టాప్ ప్లేస్‌లో నిలిచింది. సెడాన్ టాప్ ప్లేస్‌లో నిలవడం గత 41 ఏళ్లలో ఇది రెండోసారి మాత్రమే. చివరిసారి 2018లో కూడా సెడాన్ టాప్ ప్లేసులో నిలిచింది. హ్యుందాయ్ క్రెటా 1,87,968 యూనిట్ల విక్రయంతో రెండో స్థానంలో ఉండగా.. టాటా నెక్సాన్ 1,81,186 యూనిట్ల విక్రయంతో మూడో స్థానంలో ఉంది.

తర్వాత వరుసగా మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ (179663), మారుతీ సుజుకీ ఎర్టిగా (175404), మారుతీ సుజుకీ స్విఫ్ట్ (170494) ఉన్నాయి. మహీంద్రా స్కార్పియో 1,61,103 యూనిట్లతో ఏడో స్థానంలో ఉండగా.. మారుతీ సుజుకీ ఫ్రాంక్స్ (159188), మారుతీ సుజుకీ బ్రెజ్జా (157606) వరుసగా 8,9 స్థానాల్లో ఉన్నాయి. పదో స్థానంలో టాటా పంచ్ 1,57,522 యూనిట్ల అమ్మకాలతో ఉంది.

# రికార్డ్‌స్థాయిలో ఎఫ్‌ఐఐల ఉపసంహరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టాక్ మార్కెట్లపై విదేశీ సంస్థాగత మదుపర్లు మొఖం చాటేస్తోన్నారు. ఈ ఏడాది 2025లో కేవలం ఆరు కీలక రంగాల నుంచే విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) దాదాపు రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఇది భారత మార్కెట్ చరిత్రలో అత్యంత దారుణ స్థితుల్లో ఒక్కటి. 2025 ముగిసే సమయానికి ఈ అమ్మకాల నష్టం మరింత పెరగొచ్చని ట్రేడర్లలో ఆందోళన నెలకొంది. ఎన్ఎస్‌డిఎల్ సమాచారం మేరకు.. ప్రధానంగా ఆరు రంగాలపై ఎఫ్ఐఐల ప్రభావం తీవ్రంగా చూపింది. ఐటి, ఎఫ్ఎంసిజి రంగాల నుంచి అత్యధికంగా విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. మొత్తంగా 2025లో ఇప్పటివరకు భారత ఈక్విటీల నుండి రూ. 1.6 లక్షల కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. "2025 క్యాలెండర్ ఇయర్‌లో ఎఫ్ఐఐలు 17.8 బిలియన్ డాలర్ల (రూ. 1.6 లక్షల కోట్లు) విలువైన భారతీయ షేర్లను విక్రయించారు. ఈ నిధులు చైనా, జపాన్, యూరప్, అమెరికా వంటి ఇతర గ్లోబల్ మార్కెట్లకు తరలిపోయాయి" అని ఐసిఐసిఐ సెక్యూరిటీస్ తెలిపింది. భారత మార్కెట్లు స్వల్ప లాభాలను మాత్రమే ఇవ్వగా.. ఇదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్లు 12-61 శాతం మధ్య లాభాలను అందించాయి. రియల్టీ (రూ. 12,364 కోట్లు), ఫైనాన్షియల్ సర్వీసెస్ (రూ. 10,894 కోట్లు), ఆటో (రూ. 9,242 కోట్లు) రంగాల్లో కూడా అమ్మకాలు కొనసాగాయి. మరోవైపు టెలికాం (రూ. 47,109 కోట్లు), ఆయిల్ అండ్ గ్యాస్ (రూ. 9,076 కోట్లు), సర్వీసెస్ (రూ. 8,112 కోట్లు) రంగాల్లో నికర పెట్టుబడులు నమోదయ్యాయి. " వచ్చే ఏడాది 2026లో్టబడుల ఉపసంహరణ ఆగిపోయే అవకాశం ఉంది. నిఫ్టీ నుండి 12 శాతం రిటర్న్స్ వచ్చే అవకాశం ఉండటం, అమెరికా

ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు తిరిగి పెట్టుబడులు రావడానికి దోహదపడవచ్చు" అని బ్యాంక్ ఆఫ్ అమెరికా ఇండియా రీసెర్చ్ హెడ్ అమిష్ షా పేర్కొన్నారు.

# ధ్వన్యనుకరణ చక్రవర్తి వేణుమాధవ్

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్‌లో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు, ఎంతో మంది ప్రముఖుల వందలాదిగా గొంతులను సునాయాసంగా, యథాతథంగా అనుకరించేవాడు. భారత్‌లో అనుకరించి నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐరాస ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుండి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు గుర్తు పట్టారనుకుంటా. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవుడు. ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొందిన తెలంగాణ గర్వించదగ్గ  ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ ( డిసెంబరు 28, 1932 – జూన్ 19, 2018 ) చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నాడు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లిష్ ఉచ్చారణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచుకుంటూ అత్యున్నత స్థాయిని అందుకున్న ప్రతిభాశాలి. చిన్నతనంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపాడు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాడు. తెలుగులోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. 1953 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాడు. కేంద్రప్రభుత్వం ఈయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది. విశ్వనాథ సత్యనారాయణ, సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఈయనకు అంకితమిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె. ఎన్. టి. యు, కాకతీయ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నాడు. తిరుపతిలో ఈయనకు గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించాడు. హనుమకొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణం నిర్మించారు. నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణంలోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండగా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వడ్డాది సుబ్బారాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలంటే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన  పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించాడు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవాడు. అలా మొదలయ్యింది  అయన మిమిక్రీ ప్రస్థానం. 1950 లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర  లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్ కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ ( బర్సరీ ) మంజూరు చేశారు. ఆ డబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేషాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్‌తో సహా వినిపిస్తే, రామనర్సు పరమానందభరితులై "యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్" అని,  అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే వీరిని 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్' గా ఎదిగేలా చేసాయి. 1953 లో ప్రభుత్వ పాఠశాల (జి సి ఎస్ స్కూలు హనుమకొండ) లో ఉపాధ్యాయుడుగా ప్రవేశించి, ధర్మ సాగరం, హనుమకొండలోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నత పాఠశాల, జనగామ, శంభునిపేట పాఠశాలల్లో పనిచేశారు. అనంతరకాలంలో ప్రైవేటుగా బీ.ఏ. బీ. కాం పాసయ్యారు. తొలి ప్రదర్శన 1947 లో ఇచ్చారు.  మలి ప్రదర్శన 1953 లో రాజమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్ లో బలరాజ సహానీ గారి అధ్యక్షతన, గరికపాటి రాజారావు, దాడి గోవిందరాజులు, స్థానం నరసింహారావు, చాగంటి సన్యాసిరాజు గారల సమక్షంలో ఇచ్చారు. ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు. ఆస్ట్రేలియా,ఫిజీ దీవులు -1965, సింగపూర్,మలేషియా – 1968, పశ్చిమ జర్మనీ, ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా, కెనెడా, లెబనాన్ – 1971 ఐక్యరాజ్య సమితిలో ప్రదర్శన – 1971, సింగపూర్,మలేషియా – 1975, అమెరికా, కెనెడా – 1976 దక్షిణాఫ్రికా,మారిషస్,సీషెల్స్ – 1976, సింగపూర్, మలేషియా -1977, అమెరికా, కెనెడా – 1982 యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ – 1987, మారిషస్ – 1990 తదితర దేశాలలో పర్యటించి ప్రదర్శనలు ఇచ్చాడు. వేణుమాధవ్ గారు నిర్వహించిన పదవుల్లో ఎం.ఎల్.సీ (1972-78) ఎఫ్.డీ.సీ డైరెక్టర్ (1976-77) సంగీత నాటక అకాడమీ సభ్యుడు (1974-78), సౌత్ జోన్ కల్చరల్ కమిటీ, తంజావూరు సభ్యుడు, దూరదర్శన్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993-94), టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993-96), రైల్వే జోనల్ యూజర్స్ కమిటీ సభ్యుడు (1993-96), ఎ.పి.లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ సభ్యుడు (1972-75), రవీంద్ర భారతి కమిటీ సభ్యుడు (1974-78), ప్రభుత్వ అకాడమిక్ రివ్యూ కమిటీ సభ్యుడు (1975-76) తదితర పదవులు నిర్వహించాడు. ధ్వన్యనుకరణ సామ్రాట్, మిమిక్రీ సామ్రాట్, చుపే రుస్తుం ధ్వన్యనుకరణ చక్రవర్తి, కళాసరస్వతి, స్వర్ కే రాజా, ధ్వన్యనుకరణ ప్రవీణ, ధ్వన్యనుకరణ కళానిధి, మిమిక్రీ రత్న, విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరించాయి. 1977  ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి కళాప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం, 1992 కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు...1997 కనకాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మ గౌరవ పురస్కారం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు – 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజేయబడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యేట కన్నుమూశారు. హనుమకొండ పట్టణంలో నిర్మింపబడ్డ 'డా.నేరెళ్ళ వేణుమాధవ్ గారి కళాప్రాంగణం ' సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చక్కని వేదికగా ఉపయోగ పడుతున్నది. నేరెళ్ళ వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్' ను స్థాపించి ప్రతియేటా తన పుట్టినరోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులను పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు.

# బిపి కంట్రోల్ అవ్వట్లేదా? వీటిని తినాల్సిందే!



ఉపవాస సమయాల్లో మనకు మొదట గుర్తుకు వచ్చే ఆహారం 'సగ్గుబియ్యం'. కేవలం సంప్రదాయ వంటకం మాత్రమే కాదు, సగ్గుబియ్యం అద్భుతమైన పోషక విలువల గని. మీకు తరచుగా అలసటగా అనిపిస్తోందా? జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే మీ డైట్‌లో సగ్గుబియ్యాన్ని చేర్చుకోవాల్సిందే! కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉండే ఈ 'టపియోకా ముత్యాలు' తక్షణ శక్తిని ఇవ్వడమే కాకుండా, రక్తపోటును నియంత్రించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే 5 అద్భుత ప్రయోజనాలు మీకోసం. సగ్గుబియ్యం కేవలం ఉపవాస ఆహారం మాత్రమే కాదు, ఇది ఒక పోషకాల బాండాగారం. ఖిచ్డీ, వడలు, పాయసం వంటి వివిధ రూపాల్లో తీసుకునే సగ్గుబియ్యం శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది. 1. తక్షణ శక్తికి మూలం: సగ్గుబియ్యంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. మీరు నీరసంగా లేదా అలసటగా ఉన్నప్పుడు, పాలతో కలిపి సగ్గుబియ్యం తీసుకుంటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అందుకే ఉపవాసం ఉన్నవారు దీనిని ఎక్కువగా ఇష్టపడతారు. 2. బరువు పెరగాలనుకునే వారికి వరం: ఎంత తిన్నా బరువు పెరగని వారు సగ్గుబియ్యాన్ని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో ఉండే కేలరీలు మరియు కార్బ్స్ ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి సహకరిస్తాయి. 3. మెరుగైన జీర్ణక్రియ: సగ్గుబియ్యం చాలా తేలికగా జీర్ణమవుతుంది. ఇది ప్రేగుల కదలికను సులభతరం చేస్తుంది. మలబద్ధకం మరియు గ్యాస్ సమస్యలతో బాధపడేవారు సగ్గుబియ్యం తీసుకోవడం వల్ల మంచి ఉపశమనం పొందుతారు.

ఇది ప్రేగుల ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. 4. బలమైన ఎముకలు: సగ్గుబియ్యంలో కాల్షియం మరియు మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. క్రమం తప్పకుండా దీనిని తీసుకోవడం వల్ల ఆస్టియోపోరోసిస్ మరియు కీళ్ల నొప్పుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. 5. రక్తపోటు నియంత్రణ: నేటి కాలంలో హై బీపీ సర్వసాధారణం అయిపోయింది. సగ్గుబియ్యంలో ఉండే పొటాషియం రక్త ప్రసరణను మెరుగుపరిచి, రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది.




# ఖర్జూరాలు.. వంధ్యత్వానికి చెక్!

చలికాలంలో ఖర్జూరాలు రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తాయి. నెయ్యిలో వేయించిన లేదా కాల్చిన ఖర్జూరాలతో అద్భుతమైన ఆరోగ్య లాభాలు ఉన్నాయి. రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలతో తీసుకోవడం ఉత్తమం. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల పురుషులు, మహిళలకు కలిగే ప్రయోజనాలు. చలికాలం వచ్చిందంటే చాలు.. వాతావరణంలో మార్పుల వల్ల మన రోగనిరోధక శక్తి తగ్గుతుంటుంది. అందుకే ఈ సీజన్‌లో ఆహారం విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చలికాలంలో శరీరానికి వెచ్చదనాన్ని, శక్తిని ఇచ్చే డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఎంతో మేలు. వీటిలో ఖర్జూరాలు అత్యంత కీలకమైనవి. అయితే ఖర్జూరాలను సాధారణంగా తినడం కంటే నెయ్యిలో లేదా నేరుగా వేయించి తినడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ చంచల్ శర్మ అభిప్రాయం ప్రకారం.. కాల్చిన ఖర్జూరాలు శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఖర్జూరాల్లో ఉండే ఐరన్, ఖనిజాలు మహిళల్లో హార్మోన్ల స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి మహిళల్లో అండోత్సర్గము ప్రక్రియ సజావుగా సాగడానికి తోడ్పడతాయి, తద్వారా గర్భధారణ అవకాశాలు మెరుగుపడతాయి. పురుషుల్లో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో కాల్చిన ఖర్జూరాలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి స్పెర్మ్ నాణ్యతను పెంచి వంధ్యత్వ సమస్యలను దూరం చేస్తాయి. శరీరం రాత్రిపూట తనను తాను మరమ్మతు చేసుకుంటుంది. కాబట్టి రాత్రి పడుకునే ముందు కాల్చిన ఖర్జూరాలను తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ఖర్జూరాలను దోరగా వేయించి, గోరువెచ్చని పాలతో కలిపి తీసుకుంటే పూర్తిస్థాయి పోషకాలు అందుతాయి. ఖర్జూరాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, అందరికీ సెట్ కాకపోవచ్చు. డాక్టర్ చంచల్ శర్మ హెచ్చరిక ప్రకారం.. ఈ క్రింది సమస్యలు ఉన్నవారు వీటిని తినకపోవడమే మంచిది..

షుగర్ లెవల్స్ అదుపులో లేని వారు ఖర్జూరాలకు దూరంగా ఉండాలి. లివర్ వ్యాధులు ఉన్నవారు వైద్యుని సలహా మేరకే తీసుకోవాలి.

# చలికాలంలో జుట్టు సమస్యలా?



శీతాకాలంలో వాతావరణం చల్లగా ఉండటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ కాలంలో ఎంత జాగ్రత్తగా ఉన్నా చర్మం, జుట్టు సమస్యలు చుట్టుముడతాయి. ముఖ్యంగా ఈ కాలంలో జుట్టు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. శీతాకాలంలో వాతావరణం చల్లగా ఉండటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ కాలంలో ఎంత జాగ్రత్తగా ఉన్నా చర్మం, జుట్టు సమస్యలు చుట్టుముడతాయి. ముఖ్యంగా ఈ కాలంలో జుట్టు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. లేదంటే చుండ్రు, జుట్టు చిట్లడం, జుట్టు రాలడం ప్రారంభమవుతుంది. ఫలితంగా జుట్టు రాలిపోతుంది. జుట్టు సంరక్షణకు ఖరీదైన రసాయనాలతో కూడిన ఉత్పత్తులను పూయడానికి బదులుగా ఇంటి నివారణలను ప్రయత్నించడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. ఇది జుట్టు బాగా, అందంగా పెరగడానికి సహాయపడుతుంది. జుట్టుకు మేలు చేసే పదార్థాల్లో ఉసిరి ముందు వరుసలో ఉంటుంది. ఇది జుట్టుకు చాలా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ సి, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది జుట్టు సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. ఉసిరి జుట్టు మూలాలను బలపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. తలలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అందువల్ల జుట్టుకు ఉసిరితో తయారు చేసిన హెయిర్ మాస్క్‌లు వినియోగించవచ్చు. ఉసిరిని జుట్టుకు పూయడం కంటే ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# మొలకెత్తిన ఉల్లిపాయలు తినొచ్చా?

దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో ఉల్లిపాయలు కనిపిస్తాయి. శాఖాహారుల నుంచి మాంసాహారుల వరకు అందరూ ఉల్లిపాయలు తింటారు. ఎందుకంటే ఉల్లిపాయలు లేకుండా ఏ వంట పూర్తికాదు. అంతేకాదు ఇవి లేనితే వంటలకు రుచి కూడా రాదు. దాదాపు ప్రతి ఇంటి వంటగదిలో ఉల్లిపాయలు కనిపిస్తాయి. శాఖాహారుల నుంచి మాంసాహారుల వరకు అందరూ ఉల్లిపాయలు తింటారు. ఎందుకంటే ఉల్లిపాయలు లేకుండా ఏ వంట పూర్తికాదు. అంతేకాదు ఇవి లేనితే వంటలకు రుచి కూడా రాదు. అందుకే చాలా మంది వీటిని అధిక మొత్తంలో మార్కెట్లో కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసుకుంటూ ఉంటారు. కానీ ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం వల్ల ఉల్లి మొలకెత్తడం చూస్తూనే ఉంటాం. ఇలా మొలకెత్తిన ఉల్లిని తినడం సురక్షితమేనా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. ఈ విధంగా మొలకెత్తిన ఉల్లిపాయలను తినకూడదని కొందరు భావిస్తుంటారు. కానీ మరికొందరు మాత్రం మొలకెత్తిన ఉల్లి ఆరోగ్యానికి చాలా మంచిదని, దీనిని తినడంలో ఎటువంటి సమస్య లేదని చెబుతున్నారు. నిల్వ ఉల్లిపాయలకు వచ్చే పచ్చి మొలకలు విషపూరితమైనవి కావు. నిజానికి ఉల్లిపాయ పాతబడి కొంత తేమను పొందినప్పుడు అది మళ్ళీ మొలకెత్తడం ప్రారంభమవుతుంది. రోజులు గడిచేకొద్దీ దాని నుంచి పచ్చని ఆకు ఉద్భవిస్తాయి. ఈ ఆకులు తినడం ఆరోగ్యానికి మంచిది. భయపడాల్సిన అవసరం లేదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ ఉల్లిపాయలు తినడానికి సురక్షితమే అయినప్పటికీ వాటి లక్షణాలలో కొన్ని మార్పులు సంభవిస్తాయి. ఉల్లిపాయలు మొలకెత్తినప్పుడు, లోపలి భాగం కొద్దిగా మృదువుగా, లేతగా మారుతుంది. ఈ ఉల్లిపాయలు సాధారణ ఉల్లిపాయల మాదిరిగా రుచిగా ఉండకపోవచ్చు. వాటికి కొంచెం చేదు రుచి ఉంటుంది. మీరు వంట చేసేటప్పుడు మొలకలను కోసి సలాడ్లు వంటి ఇతర ఆహారాలలో వాడవచ్చు. వాటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. వాటిని తినడం ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ మొలకెత్తిన ఉల్లిపాయ నొక్కినప్పుడు చాలా మృదువుగా లేదా పొడిగా ఉంటే, అలాగే వాటిపై నల్ల మచ్చలు ఉంటే అలాంటి వాటిని ఉపయోగించవద్దు. ఇటువంటి ఉల్లిపాయలు ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



# గుండెను కాపాడే ఈ సూపర్ ఫుడ్





ఈ దుంప మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరస్తుంది.. అలాగే.. సామర్థ్యాన్ని పెంచుతుంది.. అందుకే డైటీషియన్లు వారానికి ఒకసారైనా బీట్‌రూట్ తినమని సిఫార్సు చేస్తారు. బీట్‌రూట్.. పోషకాలు అధికంగా ఉండే ఒక దుంప కూరగాయ.. బీట్రూట్‌లో ఐరన్, పొటాషియం, ఫోలేట్, విటమిన్ సి, ఫైబర్.. ఇలా చాలా పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. అందుకే.. దీనిని సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు ఆరోగ్య నిపుణులు.. మొత్తంగా బీట్‌రూట్ పోషకాల గనిగా పరిగణిస్తారు. ఇది మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరస్తుంది.. అలాగే.. సామర్థ్యాన్ని పెంచుతుంది.. అందుకే డైటీషియన్లు వారానికి ఒకసారైనా బీట్‌రూట్ తినమని సిఫార్సు చేస్తారు. మీ గుండె ఆరోగ్యానికి బీట్‌రూట్ ఒక వరం లాంటిది. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. బీట్‌రూట్‌ను మీ ఆహారంలో సరైన పరిమాణంలో, సరైన మార్గంలో చేర్చుకోవడం వల్ల తీవ్రమైన, ప్రాణాంతకమైన గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. రక్తహీనతను ఎదుర్కోవడానికి బీట్‌రూట్ ను కూడా సిఫార్సు చేస్తారు. మెదడులో రక్త ప్రసరణను మెరుగుపరచడానికి బీట్‌రూట్ తినవచ్చు. మెదడు పనితీరు, కనెక్టివిటీని మెరుగుపరచడానికి మీరు మీ ఆహార ప్రణాళికలో బీట్‌రూట్‌ను చేర్చుకోవచ్చు. బీట్‌రూట్ కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది. మీరు కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) ప్రమాదాన్ని తగ్గించుకోవాలనుకుంటే, బీట్‌రూట్ తీసుకోవడం ప్రారంభించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, బీట్‌రూట్ పేగు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. మీరు తరచుగా అలసటగా, బలహీనంగా అనిపిస్తే.. బీట్‌రూట్ ను తీసుకుంటే.. ఇక తిరుగుండదు.. మీ శక్తిని పెంచడానికి పోషకాలు అధికంగా ఉండే బీట్‌రూట్ తీసుకోవడం ప్రారంభించవచ్చు. బీట్‌రూట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీరు అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బీట్‌రూట్‌ను జ్యూస్, సలాడ్ గా తినవచ్చు.. అలాగే.. కూర, హల్వా కూడా చేసుకుని తినవచ్చు..

# న్యూఇయర్ అంతా హ్యాపీగా ఉండాలంటే!



కొత్త ఏడాది వస్తోందంటే చాలా మంది తాము చేయాల్సిన పనులను నిర్దేశించుకుంటారు. పెండింగ్ పనులను పూర్తి చేయడం, కొత్త పనులను ప్రారంభించడం లాంటి అంశాలను తీర్మానించుకుంటారు. అయితే, ఏడాదంతా ఆనందంగా సానుకూల శక్తితో ఉండాలంటే నూతన సంవత్సరం తొలి రోజున కొన్ని ప్రత్యేకమైన పనులు చేయాల్సి ఉంటుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. మరో నాలుగు రోజుల్లో మనమందరం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. దీంతో చాలా మంది కొత్త సంవత్సరం తమకు అనుకూలంగా ఉండాలని కోరుకుంటారు. అంతేగాక, తాము చేయాల్సిన పనులను షెడ్యూల్ చేసుకుంటూ ఉంటారు. ఈ సంవత్సరం పెండింగ్‌లో ఉన్న పనులను కొత్త ఏడాదిలో పూర్తి చేయాలని నిర్ణయించుకుంటారు. కొత్త సంవత్సరం తొలి రోజు సంతోషంగా గడిపితే ఏడాదంతా ఆనందంగా ఉంటారని చాలా మంది నమ్ముతుంటారు. ఈ క్రమంలో నూతన సంవత్సరం ప్రారంభరోజు అందరికీ కీలకంగా మారనుంది. కొత్త ఏడాది పొడవునా మీకు సానుకూలంగా ఉండాలంటే మొదటి రోజు అంటే జనవరి 1, 2026 ఈ పని చేయాలి. మీ ఇంటిపై చెడు కళ్ల పడకుండా ఉండేందుకు, శాంతి, ఆనందం నెలకొనేందుకు ఆరోజు ఇలా చేయాలి. కొత్త సంవత్సరం తొలి రోజున ఇంటిని పూర్తిగా శుభ్రం చేయండి. ఉదయమే స్నానం చేసి పూజ పూర్తి చేసుకోండి. ఆ తర్వాత ఇంటి అంతటా గంగాజలం(నీరు) చల్లుకోండి. ముఖ్యంగా ఒక పాత్రను నీటితో నింపి మీ ఇంటి ప్రధాన ద్వారం దగ్గర ఉంచండి. ఈ పాత్రను ఏదైనా లోహంతో తయారుచేసినదై ఉండేలా చూసుకోండి. ఇత్తడి లేదా రాగిదేతే ఇంకా మంచిది. ఉదయం నుంచి రాత్రి వరకు దీన్ని ఒకే చోట ఉంచండి. వాస్తు శాస్త్రం ప్రకారం నూతన సంవత్సరం రోజున ఒక పాత్రలో నీటితో నింపి ఇంటి ప్రధాన ద్వారా దగ్గర ఉంచడం వల్ల ఇల్లు సానుకూల శక్తితో నిండిపోతుంది. కొత్త సంవత్సరం మొదటి రోజున ఇంటి లోపలి భాగం మాత్రమే కాకుండా ఇంటి ప్రధాన ద్వారా, ఇంటి ప్రాంగణం అంతా కూడా శుభ్రం చేసుకోవాలి. ఇంటి తలుపు వద్ద మురికి చెప్పులు, షూలు ఉంచరాదు. మీ ఇంట్లో ఏవైనా విరిగిన లేదా దెబ్బతిన్న వస్తువులు ఉంటే.. కొత్త ఏడాదికి 3-4 రోజుల ముందే వాటిని పారవేయండి. పగిలిన గాజును కూడా ఇంట్లో ఉంచకూడదు. మీ దగ్గర ఉన్న గడియారం పనిచేయకపోతే.. దాన్ని కూడా సరిచేయండి. పూర్తిగా దెబ్బతింటే పారవేయండి. ఇక, నూతన సంవత్సరం రోజున మొక్కలు నాటడం మంచిది. అయితే, ముళ్ల మొక్కలను నాటవద్దు. తులసీ లేదా మనీ ప్లాంట్ నాటవచ్చు. వాస్తు ప్రకారం ఈ పనులు చేయడం వల్ల మీ ఇల్లు సానుకూల శక్తితో నిండిపోతుంది.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. 14 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై ఇంగ్లండ్ గెలుపు !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకటి కాదు రెండు కాదు.. వాళ్లది 14 ఏళ్ల కల. ఒక్క మ్యాచ్ అయినా ఆసీస్ ను వాళ్ల సొంత గడ్డపై ఓడించాలి.. అదే తమకు సిరీస్ గెలిచినంత గొప్ప.. అనుకుంటూ కసితో ఎదురు చూస్తున్న టీమ్ కు.. ఎట్టకేలకు సుదీర్ఘ కాలం వేచిన విజయం ఇంగ్లండ్ ఖాతాలో పడింది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో కేవలం రెండు రోజుల్లోనే టెస్టును పూర్తి చేసి గెలుపును ఖాతాలో వేసుకుంది ఇంగ్లండ్ టీమ్. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా ను కేవలం 132 రన్స్ కే ఆలౌట్ చేసిన ఇంగ్లండ్.. ముందున్న 175 రన్స్ లక్ష్యాన్ని రెండో రోజు సాయంత్రం వరకే ఛేదించింది. 3-1 తేడాతో సిరీస్ ఆస్ట్రేలియా సొంతం చేసుకున్నప్పటికీ.. 14 ఏళ్ల తర్వాత దక్కిన గెలుపు కిక్కును ఎంజాయ్ చేస్తున్నారు ఇంగ్లండ్ ప్లేయర్లు. ఈ సందర్భంగా ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్ మాట్లాడుతూ.. ఇది చాలా చాలా స్పెషల్ మ్యాచ్ అని చెప్పుకొచ్చాడు. మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో గెలవటం చాలా ప్రత్యేకం అని ఆనందాన్ని పంచుకున్నాడు. 2011 నుంచి ఆస్ట్రేలియాలో ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఇంగ్లండ్ గెలవక పోవడం గమనార్హం.

**మెల్ బోర్న్ టెస్ట్ స్కోర్స్:**

ఆస్ట్రేలియా: ఫస్ట్ ఇన్నింగ్స్: 152: నేసర్ 35బీ టంగ్ 5-45 & సెకండ్ ఇన్నింగ్స్ 132: హెడ్ 46బీ కార్స్ 4-34

ఇంగ్లాండ్: ఫస్ట్ ఇన్నింగ్స్ 110: బ్రూక్ 41బీ నేసర్ 4-45 & సెకండ్ ఇన్నింగ్స్ 178-6: బెథెల్ 40, క్రాలీ 37

# విజయ్ హజారే ట్రోఫీ: ఒక్కో మ్యాచ్‌కు కోహ్లీ, రోహిత్ ఎంత శాలరీ తీసుకుంటారో తెలుసా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా రోజుల తర్వాత కోహ్లీ, రోహిత్ లాంటి స్టార్ ప్లేయర్స్ విజయ్ హజారే ట్రోఫీ ఆడటం ఆసక్తికరంగా మారింది. ఎన్నో ఇంటర్నేషనల్ మ్యాచ్ లు ఆడినా, ఎన్నో రికార్డులు సాధించినప్పటికీ లోకల్ వైట్ బాల్ క్రికెట్ కూడా ఆడాల్సిందేనన్న బీసీసీఐ ఆదేశాలతో వీరిద్దరూ రంగంలోకి దిగి దుమ్ములేపుతున్నారు. సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. విజయ్ హజారే ట్రోఫీ ఐపీఎల్ లాంటి కిక్కు ఇవ్వకపోయినా.. రోకో ఎంట్రీతో ఫుల్ ఫోకస్ లోకి వచ్చింది. అయితే ఐపీఎల్ లో కోట్లు తీసుకునే ఈ స్టార్ ప్లేయర్లు ఈ వైట్ బాల్ క్రికెట్ లో మ్యాచ్ కు ఎంత తీసుకుంటారు అనే చర్చ నడుస్తోంది. ఇద్దరూ బీసీసీఐ కాంట్రాక్ట్ ప్లేయర్స్ అయిన ప్పటికీ.. ఐపీఎల్ లో సంపాదించినంత ఈ ట్రోఫీలో ఇవ్వరు. 2025-26 సీజన్ చెల్లింపుల వివరాలు ఇలా ఉన్నాయి.

**విజయ్ హజారే ట్రోఫీ శాలరీ విధానం:**

ఐపీఎల్ లాంటి సిరీస్ లలో ప్లేయర్లకు వేలం ద్వారా చెల్లిస్తుండగా.. విజయ్ హజారే ట్రోఫీలో శాలరీలు ఫిక్సుడుగా ఉంటాయి. ఒక ప్లేయర్ ఎన్ని లిస్ట్-A మ్యాచ్ లు ఆడాడు అనేదే ఇక్కడ ప్రాతిపదిక.

**ఒక్కో గేమ్ కు మ్యాచ్ ఫీ:**

**సీనియర్ కేటగిరి: (40 కి పైగా మ్యాచ్ లు ఆడినవారు)**

ప్లేయింగ్ లెవెన్ లో ఉంటే మ్యాచ్ కు రూ.60 వేలు

రిజర్వ్ లో ఉంటే మ్యాచ్ కు రూ.30 వేల శాలరీ

మిడ్ లెవెల్ కేటగిరీ: (21 నుంచి 40 మ్యాచ్ లు)

ప్లేయింగ్ XI: మ్యాచ్ కు రూ. 50 వేలు

రిజర్వ్ : మ్యాచ్ కు రూ 25 వేలు

జూనియర్ కేటగిరీ: (0 నుంచి 20 మ్యాచ్ లు)

ప్లేయింగ్ XI: మ్యాచ్ కు రూ. 40 వేలు

రిజర్వ్ : మ్యాచ్ కు రూ 20 వేలు

**కోహ్లీ, రోహిత్ ఎంత సంపాదిస్తారంటే..**

ప్రస్తుత సీజన్ లో కోహ్లీ ఢిల్లీకి, రోహిత్ ముంబైకి ఆడుతున్నారు. ఇద్దరూ 40 కి పైగా మ్యాచ్ లు ఆడారు కాబట్టి.. ఒక్కో గేమ్ కు వాళ్లు 60 వేల రూపాయలు శాలరీ పొందుతారు. బీసీసీఐ వన్డే మ్యాచ్ తో పోల్చినప్పుడు.. ఒక్క వన్డే మ్యాచ్ కు 6 లక్షల రూపాయలు ఇస్తుంటుంది బీసీసీఐ. కానీ ఇక్కడ కేవలం 60 వేలతో సరిపెట్టుకోవాలి. దీనితో పాటు ట్రావెల్, ఫుడ్, అకామొడేషన్ అలొవెన్స్ లు ఉంటాయి.

ఇక ఈ ట్రోఫీలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు పర్ఫామెన్స్ బోనస్ కింద.. రూ.10 వేల క్యాష్ ప్రైజ్ ఉంటుంది. అయితే మ్యాచ్ కు 60 వేల రూపాయలు తీసుకుంటున్న కోహ్లీ, రోహిత్.. పర్ఫామెన్స్ ప్రైజ్ ప్రకారం మరింత సంపాదించే అవకాశం ఉంది.

# బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో విషాదం... మ్యాచ్ కు ముందు అసిస్టెంట్ కోచ్ హఠాన్మరణం

**మ్యాచ్‌కు ముందు గ్రౌండ్‌లో కుప్పకూలిన ధాకా క్యాపిటల్స్ అసిస్టెంట్ కోచ్**

**ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారణ**

**మహబూబ్ అలీ జకీ మృతిపై బంగ్లాదేశ్ బోర్డు సంతాపం**



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (BPL)లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ధాకా క్యాపిటల్స్ జట్టు అసిస్టెంట్ కోచ్ మహబూబ్ అలీ జకీ (59) హఠాన్మరణం చెందాడు. ఇవాళ సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజ్‌షాహీ వారియర్స్‌తో మ్యాచ్ ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు ఈ దురదృష్టకర ఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే, మ్యాచ్‌కు ముందు జట్టు ప్రాక్టీస్ చేస్తుండగా, జకీ మైదానంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. వెంటనే అప్రమత్తమైన జట్టు సిబ్బంది, వైద్యులు అతడికి సీపీఆర్ (CPR) చేసి, అంబులెన్స్‌లో సమీపంలోని అల్ హరమైన్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే మహబూబ్ అలీ జకీ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో మైదానంలో ఉన్నవారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. జకీకి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని, అతడడి ఆకస్మిక మరణం తమను తీవ్రంగా కలచివేసిందని జట్టు అధికారులు తెలిపారు.జకీ మృతికి సంతాపంగా మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు, అధికారులు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం మ్యాచ్ యథావిధిగా కొనసాగింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. దేశ క్రికెట్‌కు, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ల అభివృద్ధికి జకీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడింది. ఒకప్పుడు ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన జకీ, కొమిల్లా జిల్లాకు, దేశంలో ప్రముఖ క్లబ్ అయిన అబాహనీ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.



**మస్టర్డ్ లెహంగాలో స్టన్స్ చేసిన శ్రీలీల: పాన్-ఇండియన్ స్టార్ గ్లామరస్ ఫోటోషూట్**

# సౌత్ లో నటి కెరీర్ ఊహించని విధంగా!

మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ సినీ ప్రయాణం గురించి చెప్పాల్సిన పనిలేదు. సీరియల్స్ తో మొదలైన అమ్మడి జర్నీ హీరోయిన్ గా దిగ్విజయంగా కొనసాగుతోంది. మరాఠీ నుంచి బాలీవుడ్ ని దాటుకుని టాలీవుడ్ వరకూ తిరుగులేని ప్రయాణం ఆమె సొంతం. మారాఠీలో - హలో నందన్ - , బాలీవుడ్ లో - లవ్ సోనియా - తో కెరీర్ ప్రారంభించి బాలీవుడ్ లో అనతి కాలంలో బిజీ హీరోయిన్ గా మారింది. - సూపర్ 30 - బట్లా హౌస్ ఘోస్ట్ స్టోరీస్ - లాంటి చిత్రాలు అమ్మడికి హిందీలో సరైన పౌండేషన్ వేయడంతో సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది. టాలీవుడ్ లో - జెర్సీ- సీతారామం- లాంటి విజయాలు అమ్మడికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చాయి. ఆ చిత్రాల సక్సెస్ తోనే తాను బిజీ కాలేదు. అంతకు మించి గొప్ప పెర్ఫార్మర్ కావడంతోనే అన్నది కాదనలేని నిజం. పాత్రల విషయంలో ఎంతో సెలక్టివ్ గా ఉంటుంది. తాను ఎంపిక చేసుకునే పాత్రల్లోనే గ్లామర్ అప్పిరియన్స్ ఉండేలా చూసుకుంది. ఈ విషయంలో మృణాల్ ఎంతో తెలివైన నిర్ణయాలతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం బాలీవు డ్..టాలీవుడ్ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుంది. పారితోషికం పరంగా భారీగానే అందుకుంటుంది.

దర్శక, రచయితలు మృణాల్ ని దృష్టిలో పెట్టుకునే పాత్రలు రాస్తున్నారంటే? నటనలో తానేస్థాయికి చేరిందన్నది అంచనా వేయొచ్చు. అయితే తెలుగులో అమ్మడి జర్నీ మాత్రం ఇంత గొప్పగా సాగుతుందని తాను కూడా ఊహించలేదంది. నటిగా తన ప్రయాణమంతా హిందీ చిత్ర పరిశ్రమలో అనుకునే జర్నీ మొదలు పెట్టినట్లు తెలిపింది. సీరియల్స్ లో నటించడం ప్రారంభించినా తర్వాత నటిగా ఏ హైట్స్ కు చేరుకోవాలన్నా? బాలీవుడ్ తప్ప మరో పరిశ్రమ ఆలోచన లేకుండానే చాలా కాలం కొనసాగినట్లు గుర్తు చేసుకుంది.తెలుగు లో సక్సస్ అనంతరం ఇక్కడి అభిమానులు చూపించిన ప్రేమకు తానెంతో ఫిదా అయ్యానంది. వాళ్లకెప్పుడు తాను రుణపడే ఉంటానంది. ఇక్కడింత గొప్ప ప్రయాణం ఉంటుందని ఏనాడు భావించ లేదని..సినిమాలు చేయడం ప్రారంభిం చిన తర్వాత ఇక్కడ నటులకు ఎంత ప్రాధాన్యత ఉంటుంది? గౌరవ, మర్యాద లుంటాయన్నది అర్దమైంది అంది. ఈ బ్యూటీ ఇంకా కోలీవుడ్ లో అడుగు పెట్ట లేదు. కేవలం టాలీవుడ్ అభిమానంతోనే ఇంతగా మురిసిపోతుందంటే? అరవ అభిమానులు ప్రేమ కురిపిస్తే ఎలా ఉంటుందో? అక్కడా సక్సెస్ అయిన తర్వాత అర్దమవుతుంది. అలాగే పాన్ ఇండియాలో వెలిగిపోతున్న కన్నడ, మలయాళ పరిశ్రమ లోనూ అంతే గౌరవం, గుర్తింపు దక్కుతాయి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965